"కోత విస్తారమే గాని పనివారు కొద్దిగా ఉన్నారు" - మత్తయి 9:37

# నాయకత్వము యొక్క క్షేత్ర స్థాయి గ్రంథము

*FIELD BOOK OF LEADERSHIP*

బాలకుల నుండి
పాలకులయ్యే
వరకు

*Lads to Leaders*

# FIELD BOOK OF LEADERSHIP

## విషయ సూచిక

ముందుమాట :

ఉపోద్ఘాతము :

**నాయకులగుటకు విద్యార్థులను నడిపించుట**

పాఠం 1 : సేవకుని హృదయం

పాఠం 2 : తువాలు (The Towel) శిష్యరికము యొక్క ఆభరణం (badge).

**ఆరాధన నడుపుటలో అవుసరమైన మూల సిద్ధాంతాలు**

పాఠం 3 : ఆరాధనను రూపొందించడం – నడిపించడం

పాఠం 4 : పాఠం సిద్ధపరచు విధానం

పాఠం 5 : బహిరంగముగా మాట్లాడుటకు సూత్రాలు

పాఠం 6 : బహిరంగ ప్రార్థన నడిపించుట

పాఠం 7 : నాయకులు – బైబిలు పాఠకులు

పాఠం 8 : పాటలు నడిపింపు నేర్చుకొనుట

పాఠం 9 : ఒక ఆరాధనను రూపొందించుట

**తర్ఫీదులోని ఇతర అంశాలు**

పాఠం 10 : చర్చ (Debate)

పాఠం 11 : తోలుబొమ్మలు (Puppets)

పాఠం 12 : గమ్యం ఏర్పరచుకొనుటను నేర్చుకొనుట

పాఠం 13 : బైబిలు చరిత్ర

పాఠం 14 : సంఘ చరిత్ర – క్లుప్తంగా

పాఠం 15 : క్రొత్త నిబంధనలో క్రీస్తు ప్రభువు – ఆయన సంఘం

పాఠం 16 : క్రొత్త నిబంధన ఆరాధన

పాఠం 17 : సహవాస గుంపులు – కుటుంబ నేపథ్యం

పాఠం 18 : స్థానిక సంఘం నడిపించుట

పాఠం 19 : బైబిలులో నాయకత్వచర్య

**ఎదిగే క్రైస్తవునికి అవుసరమగు ఇతర పాఠాలు**

ప్రసంగాలు / పాఠాలు

నాయకుని ప్రమాణాలు

నాయకుని బహుమానాలు

125+ చేయవలసిన పనులు



# ముందుమాట

లేడ్స్ & లీడర్స్ సంస్థలో వాలంటీర్ల పాత్ర పెద్దది. మొదటి నుండి వాలంటీర్లు ఈ విషయాలను ఇతర సంస్థలతో పంచుకుంటునే ఉన్నారు. సభలలో, ఇతర స్థలాలలో దీని కోసం పనిచేసారు. మన వాలంటీర్లు లేకుండా ఈ లేడ్స్ & లీడర్స్ కొనసాగేది కాదు.

కొద్ది మంది వాలంటీర్ల కృషి వల్ల ఈ పుస్తకం రూపుదాల్చింది. ముఖ్యంగా టెర్రి బ్రూమ్. ఈయన సువార్త సేవకుడు. గతంలో కన్వెన్షన్ డైరెక్టర్. అనేక సం॥లు సంఘాన్ని, లేడ్స్ & లీడర్స్‌ని బలపరిచిన వ్యక్తి. చాల సం॥ల క్రితం టెర్రి, బ్రెండాకు విద్యార్థి మాన్యుల్‌ని రివైజ్ చేయమని, దానిలో ప్రసంగంలో, పాటల నడిపింపులో, బహిరంగంగా బైబిల్ చదవడంలో, ప్రార్థన చేయడంలో ఇంకా ఇతర విషయాలలో ఎలా ఉండాలి అనే విషయాలు సలహాల రూపంలో ఇస్తే బాగుంటుంది అని ఒక ఆలోచన ఇచ్చారు. ఈ అంశాలను బోధించుటకు చాల సంఘాలకు ఒక వ్రాతపూర్వకమైన విధి విధానం ఉండడం అవుసరం అని ఆయన తలంచారు.

చాల సం॥ల క్రితం టెర్రీ ఒక పుస్తకాన్ని ఉన్నత పాఠశాల విద్యార్థుల కొరకు తయారుచేసి ఆయన ఎక్కడ బోధిస్తున్నా ఆయన సంఘాల పరిధిలో దానిని ఉపయోగించారు. ఈ క్రొత్త, తర్ఫీదు పుస్తకం కోసం ఆయన స్వచ్ఛందంగా తన మెటిరీయల్‌ను ఇచ్చారు. టెర్రి ఇతర పుస్తకాలను కూడా ఈ సం॥లో చదివి వాటిని ఏవైన ఈ పుస్తకానికి కలపాలా? అని కొన్ని అనుసరించారు. ఈ పుస్తకంలో బ్రెండా, టెర్రి కరికులమ్‌ను ఆధారంగా చేసికొని ఎన్నో పాఠాలు సిద్ధపరిచారు.

ఈ ప్రయాసలో ఇంకా కొందరు సహకరించారు. నియా జాన్‌సన్ తన చదువు, సామర్థ్యం ఉపయోగించి ఈ సంగతులన్నిటిని ఒక ఆకర్షణీయమైన డిజైనులో తయారుచేసారు. గేరి హోజిలాండ్ దీనికి మొదటి ఎడిటర్‌గా ఉన్నారు. వెరోనిక కోస్లీ, వనెస్స రోజర్స్ కూడ మంచి ఎడిటర్స్‌గా ఉన్నారు. జిమ్ విట్‌మైర్, లాడ్స్ టు లీడర్స్ బోర్డ్ ఆఫ్ డైరక్టర్స్ మెంబరు. ఈయన ముఖ్య ఎడిటర్. మేము తయారుచేసిన విషయాలన్నిటిని అంగీకరించేవారు. బ్రెండాతో పాటు జిమ్ కూడా అవిశ్రాంతిగా పని చేసారు. నియా, గేరి, వెరోనికా, వనస్సేలు విలువైన సంపాదకులుగా ఉన్నారు. పాటలు నడిపించే పాఠ్యాంశాలలో పాడే తలాంతు గల మైక్ హారన్, ఉపాధ్యాయుడు కూడ అయినందు వల్ల మంచి సలహాలిచ్చారు. చర్చించే పాఠ్యాంశాల విషయంలో ఫాల్‌క్‌నట్ విశ్వవిద్యాలయ విద్యార్థి, లాడ్స్ & లీడర్స్ నుండి వచ్చిన యువకుడు అయిన బిల్లి క్రెమ్‌డ్ మంచి అవగాహనతో పనిచేసారు. ఆఖరిగా మా ఆశను నెరవేర్చి ఈ విషయాలన్నిటిని తయారుచేసి వాటికి వాస్తవ రూపం ఇచ్చిన బ్రెండా జాన్సన్‌కు కృతజ్ఞతలు.

**రాయ్ జాన్సన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్.**

# పరిచయము

***(Introduction)***

లేడ్స్ టు లీడర్స్ ప్రోగ్రామ్‌లో **"ఏవిధంగా" (How to)** అనే దానిని ఇంకా ప్రత్యేకమైన భాగాలలోనికి తీసుకుపోయి శిక్షణ పొందు లాగున తయారుచేయాలని చాల కాలం నుండి మాకు తలంపు కలిగి ఉంది. తమ స్థానిక సంఘంలో మాట్లాడుటలో (బోధకుడు కాకుండా) నైపుణ్యం గలవారు, లేదా తమ యౌవనస్థులకు ఉపన్యాసాలు వ్రాయుటకు నేర్పుటకు ఇష్టపడేవారు ఎవరు లేరని చాల మంది మాకు చెప్పారు. చాల సంఘాలలో పాటలు నడిపించేవారు, చర్చ (Debate) కొనసాగించడం లాంటి వాటిలో కూడా సరియైన ఉపాధ్యాయులు లేరు. గనుక ఇది శ్రద్ధ పెట్టవలసిన అంశము అని మనం తెలిసికున్నాము. ఇట్టి అవుసరము తీర్చుటకు మేము ఈ **Field Book of Information** ను రూపొందించాము. ఇవి తరగతి గదిలో బోధింప దగినవి.


సంఘము వీటిని తమకు ఎలా అనుకూలమైతే అలా వాడుకొనవచ్చును. నీవు ఇన్ని పాఠాలు పూర్తి చేయాలి అని ఏమి నియమం లేదు. ఇప్పటికిపుడే చర్చ (Debate) లోని పాఠాలు నీకు అవుసరము అనుకుంటే నీవు దానిని వాడవచ్చు. ఒక ప్రసంగమును ఎలా సిద్ధపరచుకొనాలో ఇప్పటి నుండి ఆరు నెలలు తరువాత అని నీవనుకొంటే అపుడే ప్రారంభించు. పాఠం 1తో బోధించడం మొదలుపెట్టి అన్ని పాఠాలు నీ బైబిలు తరగతిలో బోధించాలి. అనుకుంటే అది చాల సరియైన చక్కని విధానం. ఇది క్షేత్ర స్థాయి పుస్తకం. గనుక ఇది నీకు నీ ఇంటిలో చదవడానికి లేదా నీ బైబిలు తరగతులలో వాడడానికి మంచిది.

ఐదవ పాఠం నుండి 11వ పాఠం వరకు నీకు Evaluation Forms ఇవ్వబడినవి. నీవు బోధించేటపుడు ఎపుడయినా వాటిని వాడవచ్చు. నీవు అనుకంటే బయటనుండి అతిథులు వచ్చి నీ తరగతివారు ఈ అంశాన్ని గురించి ఎంత నేర్చుకొన్నారు అనే దానిని అంచనా (Evaluate) చేయవచ్చు. ఈ అంచనా ఫారమ్స్ వల్ల ఏ ఏ విషయాలలో నీ విద్యార్థులు ఇంకా తర్ఫీదు అవుసరము అనే దానిని తెలిసికొనగలము.

ఈ అంశం మీద తీవ్రమైన చదువు కోసం ఇవి తయారుచేయబడలేదు. నీ విద్యార్థులు పాటలు నడిపించే పాఠం చదివాక నీ విద్యార్థులు పాటలలో పరిపక్వమయిపోరు. వారు ప్రావీణ్యత గల నాయకులు కావడానికి సామాన్యమైన అంశాలతో వారిని నడిపించుటకు ఇవి అవుసరం. ఏది ప్రారంభించాలో అనే దానికి ఇవి ఒక అధారాన్ని అందిస్తున్నాయి. వారు నేర్చుకొనుచున్న దానిలో ప్రావీణ్యత సంపాదించుకోవడానికి ఇవి సహాయపడతాయి. అందుచే వారు తమలో తాము ఈ areas లో తమ తమ Skills లో వృద్ధి చెందడానికి అవుసరమైన ప్రోత్సాహం ఇస్తుంది.

Field Book of Leadership లోని తరువాత భాగము పాఠం 12 నుండి 17 వరకు. ఉపన్యాసాలు, నాయకత్వ ప్రమాణాలు, నాయకత్వ అవార్డులు మరియు 125+ things to do. ఇవి ఇంతకు ముందున్న Lads to Leaders

విద్యార్థుల Manual లో వున్నవి. వీటిలో కొన్ని పునర్ విమర్శ చేయబడి లేదా తిరిగి వ్రాయబడడం జరిగింది. గాని ఎక్కువ భాగం మార్పు లేదు. ఏ రకంగా నీవు వాడుకోవాలనుకున్న వీటి విలువ వీటికి ఉంది. తరగతిలోకి అవసరంగా వాడినా లేదా వ్యక్తిగతంగా చదువుటకు వాడినా దీనిని వాడుటలో నీవు స్వేచ్ఛగా ఉండవచ్చు. ఈ పుస్తకం నీవు వాడడం ద్వారా నీవు దీవింపబడాలనేది మా ప్రార్థన. మన ప్రభు యొక్క సంఘంలోని యౌవనస్థులను ప్రోత్సహించుచున్న విధమును బట్టి మీకు మా వందనములు.



# నాయకులగుటకు
# విద్యార్ధులను
# నడిపించుట

*Guiding Students to*
*become*
*Leaders*

నాయకత్వ తర్ఫీదు 101



## పాఠం - 1

# సేవకుని హృదయం

ఆయనను వెంబడించే అనేక మంది ప్రజలను యేసు ప్రభువు చూచినపుడు ఆయన శిష్యులుగా ఉండుటకై విద్యావంతులను గాని, మతపరమైన వారినిగాని తాను ఎన్నుకోలేదు. అవును కదా? ఎవరికైతే పరిచర్య చేయగల సున్నితమైన, ప్రేమగల హృదయం ఉందో వారినే ఎన్నుకున్నారు. వారు పరిపూర్ణులైన వ్యక్తులు, సేవకులు కాదుగాని వారిలో ఆయనకు ఏమి కావాలో అట్టి మనసు గలవారు మాత్రం.

ఈ నాయకత్వ పుస్తకంలో ఉపన్యాసము, పాటలు నడిపించడం, వక్తృత్వం మున్నగు అంశాలను చదవబోతున్నాము గాని ఒక సేవకుని హృదయం కలిగి ఉండడమనేది ఒక గొప్ప వక్తగా, పాటల నాయకుడుగా, గొప్ప వాగ్వాదకుడుగా ఉండుట కంటె ప్రాముఖ్యమైంది. నీవు సరియైన ఆంతరంగిక జ్ఞానం కలిగి ఉంటే బయటకు కూడా అదే వృద్ధి చెందుతుంది. గనుక ఈ పాఠం ఒక సేవకుని హృదయం కలిగి ఉండుట అంటే ఏమిటో ఒక మంచి క్రైస్తవుడిగా, మంచి దేవుని సేవకునిగా తయార వుటకు దీనిని మనం ఎట్లు అన్వయించుకోగలమో నేర్పుతుంది.

సంఖ్యా 13:27–33 నుండి గల భాగంలో వేగుల వారి యొక్క దృక్పధం విషయమైన కొన్ని ఆసక్తికర విషయాలు చూస్తాం. "వారు అతనికి తెలియపరచినదేమనగా, నీవు మమ్మును పంపిన దేశమునకు వెళ్లితిమి; అది పాలు తేనెలు ప్రవహించు దేశమే, దాని పండ్లు ఇవి. అయితే ఆ దేశములో నివసించు జనులు బలవంతులు; వారి పట్టణములు ప్రాకారము గలవి, అవి మిక్కిలి గొప్పవి. మరియు మేము అక్కడ అనాకీయులను చూచితిమి. అమాలేకీయులు దక్షిణ దేశములో నివసించుచున్నారు. కనానీయులు సముద్రము నొద్దను యోర్దాను నదీ ప్రాంతములలోను నివసించుచున్నారని చెప్పిరి. కాలేబు మోషే యెదుట జనులను నిమ్మళ పరచి – మనము నిశ్చయముగా వెళ్లుదుము; దాని స్వాధీన పరచుకొందుము. దానిని జయించుటకు మనకు శక్తి చాలుననెను. అయితే అతనితో కూడా పోయిన మనుష్యులు ఆ జనులు మన కంటె బలవంతులు, మనము వారి మీదికి పోజాలమనిరి. మరియు వారు తాము సంచరించి చూచిన దేశమును గూర్చి ఇశ్రాయేలీయులతో చెడ్డ సమాచారము చెప్పి మేము సంచరించి చూచిన దేశము తన నివాసులను భక్షించు దేశము. దానిలో మాకు కనబడిన జనులందరు ఉన్నత దేహులు. అక్కడ నెఫీలీయుల సంబంధులై అనాకు వంశపు నెఫీలీయులను చూచితిమి. మా దృష్టికి మేము మిడతల వలె వుంటిమి. వారి దృష్టికిని అట్లే ఉంటిమనిరి".

వారు స్వయంగా చూచిన దానిని మించిన అధికమైన విశ్వాసం కాదు వేగులవారిది. తాము మిడతలము అని వారు తలంచారు. అవిశ్వాసము అనే గుండె జబ్బు వారిలో చిన్నగా ప్రారంభమై చివరకు ప్రతి ఒక్కరికి సోకింది. మొత్తం సమాజమంతా దాని వల్ల ప్రభావితమయ్యేంతగా వృద్ధి చెందింది. వారు యెలుగెత్తి ఏడ్చారు. వారి దేవుడు ఏమిటో, ఆయన ఏమి చేయగలరో అనేది వారు మరచిపోయారు.

వారి అంచనాలను బట్టి పరిస్థితులు దిగజారిపోనారంభించాయి. వాస్తవమైన పరిస్థితులు వారిలో విరుద్ధమైన భావాలకు దారితీసాయి. వారి వైరుధ్యమైన దృక్పథం పరిస్థితులను తప్పుగా చూడడానికి దోహదం చేసింది.

కాలేబు మాటలు వాస్తవాలు, అర్థమంతమైనవి. ఎందుకంటే అదే విజయవంతుడైన దేవునిని మనము కలిగియున్నాము. దేవుడు తమను అరణ్యము గుండా, ఎర్ర సముద్ర మార్గం గుండా, ఐగుప్తు నుండి విడిపించి తీసుకువచ్చారని కాలేబు మరచి పోలేదు. ఈ భూమి కూడా దేవుడు తమకు ఇస్తారని కాలేబు యొక్క గొప్ప విశ్వాసం. మనం కూడా దేవుడు మనకు చేసిన దానిని ఎన్నడు మరచిపోకూడదు.

పది మందిలో ప్రారంభమైన భయము బలంగా పాతుకుపోయి మొత్తం సమాజమంతటికి పాకింది. విరుద్ధమైన తలంపులు అంటుకుంటాయి. నీ జీవితంలో బహుశ నీవు దీనిని అనుభవించి ఉంటావు. నీ స్నేహితులతో, నీ స్కూల్‌లో లేదా నీ సంఘంలో లేదా నీ ఇంటిలో కూడా.

అది ఇపుడు ఒక పెద్ద సమస్యగా మారింది. మొదటిలో ఆ పది మంది వేగుల వారే ప్రత్యేకంగా ఉన్నారు. అయితే అది త్వరగా వ్యాపించి మొత్తం సమాజమంతా అలాగే భయపడి అలాగే మాట్లాడుతున్నారు.

విరుద్ధమైన భావన గతంలో జరిగిన మంచి విషయాలను కూడా మరిచిపోయేలా చేస్తాది. ఆ ప్రజలు దేవుడు గతంలో తమ పట్ల చేసిన అద్భుతమైన విషయాలను మరచిపోయారు. అవును కదా?

విరుద్ధ భావన వారిని ఎంతగా బంధించిందంటే వారింకే మాత్రము తమకు మంచి జరుగుతుందని ఆలోచన లేకుండా పోయింది. యెహోషువా, కాలేబుల అంచనాలలోని సత్యాన్ని వారు గ్రహించలేకపోయారు. వారి భయం వల్లవారు అంధులైపోయారు. వారి భయాల నుండి వారు బయటకు రాలేకపోయారు. గనుక ప్రజలు తమ గమ్యాన్ని చేరుకోలేకపోయారు. దేవుడు వారికి చేయగలిగే దానిని చూడలేనంత అంధత్వం వారు చూచినది వారికి కలుగ చేసింది.

“సేవ” (Service), “హృదయము” అనే మాటలను చూసి వాటిని సామెతలు 23:7 తో పోల్చుదాము. “అట్టి వాడు తన ఆంతర్యములో లెక్కలు చూచుకొనును”. తన హృదయములో ఉన్నదే అతడు. హృదయము, దృక్పధము సరియైనదిగా ఉంటే సేవ కూడా సరియైనదిగా ఉంటుంది. ప్రజలు స్వచ్ఛందంగా సేవ చేయడం ఆదర్శవంతమైంది. తన పిల్లలు ఒక శరీరము, ఒక మనసు, ఒక హృదయం అనే ఏకత్వ భావం గల వారుగా ఉండాలని దేవుని ఆశ. I కొరింధి 12:13-26లో ఎన్నో పరిచర్యలు, సామర్థ్యాలు చెప్పబడ్డాయి. పని చేయని క్రైస్తవులను మనం ఎట్లా వీటిలోకి తేగలం? మనం వారి హృదయాలను గెలవాలి. వారు పనిచేయలాగున సంఘంలో తాము ఒకరము అనే భావన కలుగు లాగున మనం వారికి సహాయపడాలి. సంఘ దృక్పధమే సభ్యుని దృక్పధమయినపుడు దైవ సేవ జరుగుతుంది.

యెహెజ్కేలు 8:12లో ఇలా ఉంది – “అప్పుడాయన నాకు సెలవిచ్చినదేమనగా నరపుత్రుడా – యెహోవా మమ్మును కానకయుండును, యెహోవా దేశమును విసర్జించెను అని యనుకొని, ఇశ్రాయేలీయుల పెద్దలు చీకటిలో తమ విగ్రహపు గదులలో వారిలో ప్రతివాడు చేయు దానిని నీవు చూచుచున్నావు గదా! ఈ వాక్యం యొక్క అర్థమేమిటి? ఇశ్రాయేలు నాయకులు నిజముగా వారి అంతరంగంలో ఎలా ఉన్నారో చూపిస్తుంది. ప్రతి మనిషి కూడా తన రహస్య ఆంతర్యంలో ప్రజలు తలంచే దానికి భిన్నంగా ఉన్నారు. వారు మతపరమైన నాయకులుగా ఉండవలసినవారు గాని వారు తల్‌మాస్ అనే సూర్య దేవుని ఆంతరంగంలో ఆరాధిస్తున్నట్లు యెహెజ్కేలు కనుగొన్నాడు. దేవుడు అంతరంగంలోను బాహ్యంగాను ఒకే రకమైన సేవ కోరు తున్నారు. మనం మన మనస్సును దేవుని వైపు మరల్చుకోవాలి. అంతరంగంలో ఉన్న హృదయం సరిగా లేకపోతే బయట కనబడే ‘సేవ’ కూడా సరిగా ఉండదు.

## ప్రతికూల ఆలోచన మరియు సంఘం (Negative Thinking) :

విరుద్ధ ఆలోచన అంటే ఏమిటి? మన సంఘాలలో, మన అనుదిన జీవితాలలో అది సమస్యగా ఎందుకు అయింది? అది గుండెకు సంబంధించిన వ్యాధి. శారీరకమైన గుండెజబ్బు మరణానికి ప్రధాన కారణమవుతుంది. అదేవిధంగా ఆత్మీయమైన గుండె జబ్బు ఆత్మీయ మరణానికి కారణమవుతుంది (రోమా 8:6).

II తిమో 1:7 ఇలా చెబుతుంది – "దేవుడు మనకు శక్తియు, ప్రేమయు, ఇంద్రియ నిగ్రహముగల ఆత్మనే ఇచ్చెనుగాని పిరికితనము గల ఆత్మనియ్యలేదు".

## చర్చ (Discussion) :

ప్రజలలో విరుద్ధ ఆలోచనలు కలగడానికి గల ఈ క్రింది కారణాలను చర్చించు. అది సంఘాన్నీ దాని పరిచారకులను ఎలా ప్రభావితం చేస్తుంది?

1) నేను దాని గురించి ఆలోచించను.

2) బయటకు వచ్చేదేంటో (ఫలితం) మనకు తెలియదు.

3) నా జీవితకాలంలో అది జరుగదు.

4) అది విఫలమై మనకు అవమానంగా మారవచ్చు.

5) నా అభిప్రాయాలు విమర్శింపబడ్డాయి, తిరస్కరింపబడ్డాయి. అది నన్ను గాయపరచింది. గనుక నేను దానికి బదులుగా ఇతర అభిప్రాయాలను విమర్శిస్తాను.

6) వాక్యానుసారంగా దానిలో ఏవిధమైన లోపము లేనప్పటికి దానిని మనం చేస్తే మనం విమర్శింపబడతాము.

## ఒక క్రైస్తవుడు సరియైన హృదయాన్ని ఎలా పొందగలడు – చర్చించు.

1) సరియైన వాక్యం వినడం ద్వారా వస్తుంది.

2) ఉద్దేశ్యపూర్వకంగా మనసు మార్చుకుంటే వస్తుంది.

3) పైనున్న వాటి మీద (కొలస్సి 3:2) మనం మనస్సు ఉంచుకొనులాగున దేవుని వాక్యం మనలో పనిచేయడానికి అంగీకరిస్తే వస్తుంది.

4) సరియైన విషయాలను ధ్యానించడం ద్వారా వస్తుంది (ఫిలిప్పీ 4:8).

ఆనాటి మత నాయకులలో యేసు ప్రభువు తన శిష్యులను కనుగొనలేదు. ఆయన చేపలు పట్టే వారిని, సుంకం వసూలు చేసే వారిని ఎన్నుకొన్నారు. వ్యక్తిగతమైన మహిమను కోరక, పాదములు కడిగే వారిని (యోహా 13:3–11) నీవు ఎక్కడ కనుగొనగలవు?

యేసు ప్రభువు ఈ ప్రాముఖ్యమైన పాఠాన్ని ఆయన శిష్యులకు నేర్పారు. వారు కూడా ఇతరులకు సేవ చేయులాగున.

సేవ అనేది నాయకత్వం వహించడమే అనేది నేర్పారు. దేవుని రాజ్యములో ఎవరు గొప్ప అనే దాని కోసం వాదించుకోవడం కంటే వారు తువాలు తీసుకొని ఇతరులకు సేవ చేయడం యేసయ్య వారికి నేర్పారు. చివరకు వారి శత్రువులను సహితము ప్రేమిం చులాగున యేసయ్య వారికి నేర్పారు. యూదా చివరకు తనకు ఏం చేస్తున్నాడో ఎరిగి కూడా యూదా పాదాలు కడిగారు.

**ముగింపు (Conclusion) :**

సేవకుని హృదయము సరియైన హృదయము. సరియైన హృదయము విరుద్ధమైన వాటిలో చిక్కబడదు గాని మంచి విషయాల కొరకు వెతుకుతుంది. సేవకుని హృదయము పని చేసేది, శ్రద్ధ చేసేది, ప్రేమించి, ప్రోత్సహించేది. సేవకుని హృదయము యేసు ప్రభుని మార్గదర్శకమును అనుసరిస్తుంది.



### పాఠం - 2

# తువాలు *(The Towel)*

సువార్త యొక్క మహిమ యేసు క్రీస్తు ప్రభువు. యేసు క్రీస్తు ప్రభువు యొక్క మహిమ సిలువ. ఆయన గొప్ప ప్రేమ చిహ్నం. సిలువపై యేసు ప్రభువు ప్రేమ యొక్క మాదిరిని చూపారు. యోహాను 13 అ॥లో మనం ప్రేమను ఎలా చూపాలో చూపారు. యోహాను 13:1లో "లోకములో నున్న తన వారిని ప్రేమించి, వారిని అంతము వరకు ప్రేమించెను" అని చెప్పబడింది. ఇది ఆయన శిష్యులను గురించి చెప్పబడింది. ఈ ప్రేమ శాశ్వతమైంది. ఈ ప్రేమ చేతనే ఆయన మాదిరిగా తన శిష్యుల యొక్క పాదాలు కడిగారు. ఈ మానవుడైన దేవుడు పాదాలు కడిగిన సేవకుడు కూడా అయ్యారు.

ఒక పెద్ద సంఘటితమైన సంఘం గాని, ఒక ఆధునిక నూతన పోకడల సంఘం గాని యేసు ప్రభు కోరుకోవడం లేదు. ఆయనకు కావలసింది ఒక సేవకుని మనసు ఉండే సంఘం. వీటికి తేడా ఏంటి? లోకంలో దేవుడు మనల్ని నమ్మకస్థులుగా ఉండమని ఆజ్ఞాపించారు గాని విజయవంతులుగా ఉండమనలేదు (to be faithful not successful).

నేను సేవకుని సంఘమయిన సంఘంలో ఒక సేవకుడను. యేసు ప్రభువు సేవకుడు. ఆయన సంఘం సేవకుని సంఘం. ఈ సేవకుని సంఘంలో నేను ఒక సేవకుని.

## గర్వపు మనసులు–మురికి పాదాలు :

యోహాను 13వ అధ్యాయం చదువు. మనం ఇక్కడ "గర్వపు మనసులు మురికి పాదాల" దృక్పథాన్ని చూస్తాం. యేసయ్య దినాలలో పాదాలు కడిగే ఆచారాన్ని ఆలోచించు. విందులో ఎవరూ సేవకుడుగా ఉండాలనుకోరు. అందరూ కూడ గౌరవ అతిథులుగా ఉండడానికి, గౌరవింపబడడానికి ఇష్టపడతారు. అయితే యేసయ్య ఇది కోరుకోలేదు. ఆ సందర్భంలో శిష్యులను కున్నారు తమకు ఎవరో వచ్చి పరిచర్య చేస్తారని, గాని వారి పాదాలు కడగడం ద్వారా యేసయ్య వారికి పరిచర్య చేసారు. ఆయనను వెంబడించుటకు గాను వారు కూడా పరిచర్య చేయాలనే విషయాన్ని ఆయన వారికి బోధించారు.

యూదా తనకు ద్రోహం చేయబోతున్నాడని పూర్తిగా ఎరిగి కూడా యేసు ప్రభువు యూదా పాదాలు కూడా కడగడానికి ఇష్టపడ్డారు. మన రక్షకుని దృక్పథం నుండి ఈ రోజు మనం పాఠాలు నేర్చుకోవాలి. మనలను నొప్పించిన లేక మనం అంటే ఇష్టం లేని వ్యక్తులకు కనీసం ఒక్కసారయిన సేవ చేయడానికి ఇష్టపడాలి. మనల్ని మరణముకు అప్పగించే పరిస్థితులు సృష్టించిన వారికి కూడా సేవ చేయాలి. ఈసారి ఎవరైన నిన్ను సరిగా పరామర్శించలేదు అనే భావం నీకు కలిగినపుడు నీవు యేసు ప్రభువనే సేవకుని గుర్తుచేసుకో. ఈ దినాలలో మనము సేవకుని కంటే అధికులమేమి కాదు.

యోహాను 13లోని తువాలు ప్రత్యేకమైనది. ఎందుకంటే ఒక జీవితాన్ని ఎలా నిర్మించుకోవాలో దానికి మార్గం అది చూపుతుంది. గనుక అది నిన్ను నీవు ఒక స్థంభంపై ఉంచుకోవడం కాక ఒక సేవకునిగా చూపుతుంది. దేవుని రాజ్యములో గొప్పవాడుగా ఉండాలనుకున్నవాడు తప్పనిసరిగా సేవకుడై ఉండాలి. విజయవంతమైన క్రైస్తవుడుగా ఉండడానికి "తువాలు" సరియైన వివరణ. ఒక తువాలుతో నీ మోకాళ్లపై, ఆయన మోకాళ్లపై ఉండి శిష్యుల పాదాలు కడిగే మాదిరి అది తగ్గింపు. ఆయన భూమిపై నున్న దేవుడు. ఆయన తన శిష్యుల పాదాలు కడుగుతూ తన మోకాళ్లపై నున్నారు. తన శిష్యులు ఆ రకంగా తగ్గించుకొని సేవ చేయాలని ఆయన ఆశ.

### ప్రభువు సంఘము యొక్క ప్రేషితోర్యము లేక కృషి (Mission) :

ఈ దినాలలో నిస్వార్ధంగా ఉండడం కంటె స్వార్ధంతో ఉండడమే ప్రసిద్ధి. ప్రజలు సంఘాన్ని చూచి సంఘం నాకేం చేస్తాది? అనే చెప్పే దినాలివి. అసలు సరియైన ధోరణి ఏమంటే నేను సంఘం కోసం ఏం చేయగలను అనేది. మనం ఇక్కడ ఉన్నది ఇతరులతో సేవ చేయించుకోవడానికి కాదు గాని ఇతరులకు సేవ చేయడం ద్వారా దేవుని కొరకు ఆత్మలను సంపాదిం చడం కోసం. ఈ దినాలలో చాలా మంది క్రైస్తవ్యపు మాటలే మాట్లాడతారు గాని ఇతరులకు సేవ చేయడం ద్వారా క్రైస్తవ్యపు నడక నడవరు (Walk the Walk).

### చర్చ (Discussion) :

ఒక సేవకునికి ఒక సంఘ పనివానికి మధ్య గల తేడాను వివరించు.

- ఒక సేవకుడు సంఘ పనివాడు, గాని ఒక సంఘ పనివాడు సేవకుడు కాకపోవచ్చు. ఎందువల్ల? A Servant is a Church Worker, but a Church Worker may not be a Servent. Why not?
- గమనిక : సంఘ పనివాడు (Church Worker) అనే పదం బైబిలులో లేదు. మత్తయి 25లో "నమ్మకమైన పనివాడు" అని చూస్తాం.

### సమతూకమైన క్రైస్తవ జీవితం ఎలా కలుగుతుంది?

- సరియైన మంచితనం లేకపోవడం (inadequacy). దేవా నేను ఎపుడు నా ఇష్ట ప్రకారం మంచితనం లేకుండా వుంటాను. నేను సంతృప్తికరంగా (adequate) ఉండులాగున నాకు మీ బలం కావాలి. నేను నా స్వంత ఇష్టం చొప్పున ఉన్నాగాని దయచేసి నన్ను వాడుకొనండి.
- ప్రభువు చేస్తున్న పనికి పేతురు మొదటి ప్రతిస్పందన – "ప్రభువా! నీవెన్నడు నా పాదములు కడుగరాదు" అనేది. తను తన స్వాధీనంలోనే ఉన్నాననుకున్నాడు. ప్రభువును తన పాదాలు కడుగనిచ్చేది గర్వం అనుకున్నాడు.
- మనం ఎపుడయితే మన పాదాలు కడుగడానికి ఇతరులను అంగీకరిస్తామో మనకు సహాయం అవుసరం అని అంగీకరి స్తున్నాం.
- ప్రభువు వారికి ఏమి బోధిస్తున్నారో పేతురు అర్థం చేసికొనినపుడు పేతురు అంటున్నాడు – "ప్రభువా! నా పాదములు మాత్రమే గాక నా చేతులు, నా తల కూడ కడుగు" అని (యోహాను 13:9).

I కొరింధి 9:19-22 చెబుతుంది సేవకునిగా ఉండి దేవుని కొరకు ఆత్మలను సంపాదించుటకు దానిని ఎలా ఉ పయోగించాలో అని. "నేను అందరి విషయము స్వతంత్రుడనైయున్నను, ఎక్కువ మందిని సంపాదించుకొనుటకై

అందరికిని నన్ను నేనే దాసునిగా చేసికొంటిని. యూదులను సంపాదించుకొనుటకు యూదులకు యూదునివలె నుంటిని. ధర్మశాస్త్రమునకు లోబడు వారిని సంపాదించుకొనుటకు, నేను ధర్మశాస్త్రమునకు లోబడినవాడను కాకపోయినను, ధర్మశాస్త్రమునకు లోబడినవానివలె నుంటిని. దేవుని విషయమై ధర్మశాస్త్రము లేనివాడను కానుగాని క్రీస్తు విషయమై ధర్మశాస్త్రమునకు లోబడినవాడను. అయినను ధర్మశాస్త్రము లేనివారిని సంపాదించుకొనుటకు ధర్మశాస్త్రము లేనివారికి ధర్మశాస్త్రము లేనివానివలె ఉంటిని. బలహీనులను సంపాదించుకొనుటకు బలహీనుడనైతిని. ఏవిధము చేతనైనను కొందరిని రక్షింపవలెనని అందరికి అన్ని విధముల వాడనై యున్నాను".

## మనము సేవ చేస్తున్నపుడు యేసు ప్రభువు ఈ విలువైన పాఠాలు నేర్పిస్తారు :

- నేను ఎపుడు బలహీనుడనో అపుడు బలవంతుడను.
- నా స్వయం నుండి నేను తగ్గించుకొనినపుడు ఆయన కృప నాకు చాలును.
- యేసయ్య పాదాలు కడగడం ఒక గొప్ప ఘనతగా ఉండేది. గాని ఆయన అలా అడుగలేదు. మనం ఆయనకు లోబడి ఆయన మన పాదములను కడుగుటకు అంగీకరించి మనం కూడా ఇతరుల పాదములు కడుగుటకు ఇష్టపడాలి.
- మనకు సేవక నాయకులు (Servant Leaders) కావాలి గాని సేవకుల నాయకులు (Leaders of Servants) కాదు.

**ముగింపు (Conclusion) :**

దేవుడు మనల్ని సేవకులుగా ఉండాలనే ఆశించారుగాని ప్రముఖులుగా కాదు. నీ సంఘంలో నీవు నాయకులను ఎన్నుకుంటున్నపుడు సేవకులను ఎన్నుకో. అపుడు నీవు సేవక సంఘం (Servant Organization) కలిగి ఉంటావు.

# ఆరాధన ప్రణాళిక, నడిపింపులోని మూల సిద్ధాంతాలు

*Basic Principles in Planning and Leading Worship*

పాఠం - 3

# ఆరాధన ప్రణాళిక, నడిపింపు

ఆరాధనలో ప్రణాళిక, నడిపింపు Planning and Leading in Worship లేఖనాలలో ఆరాధన ప్రాముఖ్య స్థానం కలిగి వున్నందు వల్ల, దేవుడు తన ప్రజలు ఎల్లపుడు తనను ఆరాధించాలని కోరుతున్నారని స్పష్టమౌతుంది. ప్రత్యేకంగా సంఘం దేవునిని ఆరాధించుటకు ఆజ్ఞాపించ బడింది (I పేతురు 2:5; హెబ్రీ 13:15).


ఆరాధించుటకు చేసే అన్ని ప్రయత్నాలు అంగీకారం కాదని కూడా మనం లేఖనాల నుండి చూడగలం. యెషయా 1:11–17; మత్తయి 15:9; ఆది 4:5; లేవి 10:1–3; I కొరింథి 11:17–34 వాక్య భాగములను చదువు. క్రైస్తవులంగా మనం దేవునిని సంతోషపెట్టదలస్తే మనం ఆయనను అంగీకారయోగ్యమైన రీతిగా, శక్తివంతమైన రీతిగా ఆరాధించుటను నేర్చుకోవాలి.

ఆరాధనను నడిపేవారిని తర్ఫీదు చేయడమనేది చాల ప్రాముఖ్యమైన పని. ఎందుకంటే ప్రేక్షకులు ఎంత చక్కగా ఆరాధించ గలరో అనేది బాగుగా ఎరిగేది వారే గనుక. దేవుని ఎదుట అంగీకారయోగ్యమైన ఆరాధన గురించి మనం తెలిసికొందాము.

- ❖ ఆరాధన నడిపే నాయకులు ఆరాధనను బాగా అర్థం చేసికొనాలి.
- ❖ అందరూ భాగస్వాములు. దేవుడొక్కరే ప్రేక్షకులు. ఆరాధన భావమును చాల మంది దేవునిని ఆరాధించే దానిగా కాకుండా సరదాగా జరిగే దానిగా మార్చుటకు ప్రయత్నించారు. "ఈ రోజు ఆరాధన నుండి నేనేమి పొందలేదు" అనే ఆ ఒక్క మాట నుండి మనం ఆరాధన నుండి ఏమి పొందుతున్నామో గ్రహించవచ్చు. ఆరాధన యొక్క ఉద్దేశ్యం స్వయం గురించి కాదు గాని, తండ్రిని స్తుతించడం, ఆరాధించడం, ఘనపరచడం అనేది. అది నిజముగా నీ గురించి కాదు.
- ❖ ఆరాధన అనే మాట అసలు భావం నీవు అతిగా ఇష్టపడే దానిని ముద్దుపెట్టుకోవడం.
- ❖ యోహాను 4:24 ఆరాధన అనేది మానసికమైన మార్పు విధానం (Process). దేవుడు ఆత్మ గనుక మనం ఆరాధనలో మన ఆత్మ ద్వారా ఆయనను చేరుతున్నాము.
- ❖ నిజమైన ఆరాధన భావోద్రేకమైన అనుభవం కూడా. దానినే II కొరింథి 9:7లో "ఉత్సాహముగా" అని, ఫిలిప్పి 4:6లో "కృతజ్ఞతాపూర్వకంగా" అని, కీర్తన 100:1,2లో "ఉత్సాహము", "సంతోషము" అని చెప్పబడింది.
- ❖ ఏ రకమైన భావము లేకుండా చేసే ఆరాధన భార్యకు, భర్త సణుగుకుంటూ ఇచ్చిన జన్మదిన కానుకలా ఉంటుంది.

దేవుడు క్రైస్తవ ఆరాధనను ఆయన యెడల గల ప్రేమను, స్తుతిని వ్యక్తీకరించేదానిగా మాత్రమేగాక ఆరాధించే ఆరాధికునికి కూడా వ్యక్తిగతమైన మేలు కలిగేలా రూపొందించారు.

- ❖ I కొరిం 14:17 బట్టి కృతజ్ఞత చెల్లించడమనేది వినేవానికి కూడా క్షేమాభివృద్ధికరం అని తెలుస్తుంది.
- ❖ ప్రసంగాలు జ్ఞానాన్ని కలిగిస్తాయి. పాటలు ఆసక్తిని రేపుతవి. ప్రార్ధన దేవునితో సరాసరి సంభాషణ, ఇచ్చుట ప్రవర్తనను వృద్ధిపరుస్తుంది. ఆరాధన తలంపుల ప్రక్రియతో కూడినది. Worship involves a cycle of thought-response.




- ❖ ఒక పాట యొక్క లేదా ప్రార్ధన యొక్క మాటలు మన తలంపులను ప్రారంభించేవిగా ఉండాలి.
- ❖ ప్రేమ, వ్యధ లేదా సంతోషము లాంటి భావాలతో మనం అలాంటి తలంపులకు ప్రతిస్పందిస్తాం.
- ❖ ఎక్కువ మాటలు ఎక్కువ తలంపులు తెస్తాయి. ఎక్కువ ప్రతిస్పందన వస్తుంది. ఆ విధంగా ఆరాధన చక్రం తిరుగుతుంది.
- ❖ శబ్దాలు, అటు ఇటు తిరగడం, అసౌకర్యమైన వాతావరణం, స్థిరం లేని మనసు ఆరాధన చక్రాన్ని ఆపేస్తాయి.

**ఆరాధన నడిపేవారు ఆరాధనను అర్ధవంతంగా చేయగలరు.**

- ❖ ముందుగానే ఆరాధనను జాగ్రత్తగా ప్రణాళిక చేసుకోవాలి.
- ❖ ఆరాధనలో పాల్గొనే ముఖ్యులకు ఆ విషయం ముందుగనే తెలియాలి.
- ❖ ఆరాధనలో పాల్గొనేవారందరు సరియైన తర్ఫీదు పొందేలా చూడాలి, సిద్ధపడేలా చూడాలి.
- ❖ ఏ రకంగా ఆరాధించాలో నీవు సంఘానికి నేర్పే కొద్దీ వారు ఇంకా ఆసక్తిగా ఆరాధనలో పాల్గొంటారు.
- ❖ ఆరాధన స్థలాన్ని ముందుగనే సిద్ధపరచాలి.
- ❖ ఎక్కడయినా ఆరాధించవచ్చుగాని, అన్ని స్థలాలు ఆరాధించుటకు సరియైనవిగా ఉండవు.
- ❖ సామాన్య సౌఖ్యంతో, దృష్టిని అటు ఇటు మరల్చ వీలు లేని స్థలం అయితే బాగుంటుంది.
- ❖ తలంపు – ప్రతిస్పందన చక్రం తిరిగే రకంగా ఆరాధన నడపాలి.

**ముగింపు (Conclusion) :**

ఆరాధనను వృద్ధి చేసుకోవడం అనేది ఈ దినాలలో సంఘాలకున్న ప్రధాన సమస్య. ఈ బాధ్యత పెద్దలపైన, ఇతర సంఘ నాయకులపైన, ఆరాధన నాయకులపైన ఉన్నది. ఆరాధన క్రమములో నడిపించే నాయకుడుగా తర్ఫీదు పొందడం అనేది మెచ్చుకొనదగిన ఆశయం.

పాఠం - 4

# ఒక పాఠం సిద్ధపరచుట

***(Preparing a Lesson)***

చక్కగా మాట్లాడగల సామర్థ్యం కలిగి ఉండడం ప్రాముఖ్యమైంది. అర్థవంతమైన, వాక్యానుసారమైన పాఠం తయారు చేయ డం రెట్టింపు ప్రాముఖ్యమైంది. కొన్ని మూల సిద్ధాంతాలను అనుసరించి, పరిశోధించి, నేర్చుకొని ఒక మంచి పాఠం సిద్ధపరచాలి. ఇలాంటి నైపుణ్యం మీలో కల్పించి మీ జీవిత కాలమంతా అది మిమ్ములను అంటిపెట్టుకొని ఉండేలా చేయడమే మా లక్ష్యం.

ఒక క్రైస్తవుడు చిన్నగాని, పెద్దగాని గ్రూప్‌ల ముందు నిలువబడవలసి వచ్చినపుడు బాగా చేసే అవకాశం ఉంది. ఒక సంభాషణ చేయడానికి గాని ఒక పాఠం చెప్పడానికి గాని అవుసరమైంది చెప్పడానికి కొంత విషయం. అంతా తెలిసినవారు బాగా చెప్పగలరు.

## ఔట్ లైన్స్ :

ఔట్ లైన్‌గా చేసుకున్నది ఉపన్యాసం కాదు. అది కేవలం ప్రారంభం మాత్రం. నీవు నీ శ్రోతల ఆసక్తిని చూరగొనాలి అంటే ఆ ఔట్ లైన్ మీద కొంత ఆకర్షణ కలిగించాలి. ఒక ఉపన్యాసాన్ని వినదగేదానిగా చేయాలంటే నీవు దానిలో అనేక ఉదాహ రణలు ఉంచాలి. శ్రోతలు అనేకసార్లు సందర్భానుసారమైన ఉదాహరణలు, నీ బైబిలు వచనానికి సంబంధించిన కథలు వినడానికి ఇష్టపడతారు.

## అంశాన్ని ఎన్నుకోవడం :

- నీ ప్రేక్షకులను గురించి ఆలోచించు. వారు ఏమి వినడానికి, ఏ అవసరతలో ఉన్నారో గమనించు, సందర్భం ఏంటో ఆలోచించు.
- వారికి నీవు తెలపాలనుకుంటున్నావా? ఒప్పించాలనుకుంటున్నావా? చైతన్యపరచాలనుకుంటున్నావా? లేక చర్య తీసుకోవాలనుకుంటున్నావా ముందుగా నిర్ణయించుకో.
- నీకు ఒక ప్రత్యేకమైన అంశమును గురించిన ఆలోచన ఏదీ లేకపోతే ఒక సాధారణ విషయం ఏదైన నిర్ణయించుకో దానిని ఈ క్రింది పద్ధతిలో కుదించు.

క్రొత్త నిబంధన ....... సిద్ధాంతపరమైంది కాదు ....... ఒక ఉపమానం ....... గోధుమలు గురుగులను గురించిన ఉపమానం కాదు....... విత్తువాడు కాదు....... తప్పిపోయిన కుమారుడు.

❖ అంశం నిర్ణయించుకోవడంలోని సాధారణమైన పొరపాటేమంటే సరిపడినంతగా అంశాన్ని కుదించుకు లేకపోవడమే.

**To Outline or Not :**

ఒక పాఠం సిద్ధపరచడానికి నీకు సరిపడనంత సంగతులు దొరికినవని నీవు స్పష్టం అయిన తరువాత దొరికిన విషయాల న్నిటిని సమీకరించు.

❖ కొందరు మొదట తమ పనిని ఔట్ లైన్ చేసుకుంటారు. అది వ్యక్తిగతం ఎవరి ఇష్టం వారిది. అలా మొదట ఔట్ లైన్ తయారు చేసుకోవడం ద్వారా నీ అంశాన్ని గురించిన పూర్తి విషయాలు నీ దగ్గర ఉంది అని నీవు దానిని చాల క్రమబద్ధంగా తయారు చేసావనే ధైర్యం కలుగుతుంది. నీ పాఠం ధారాళంగా లేకపోతే శ్రోతలు వినరు అది గుర్తుంచుకో.

**నీ పాఠాన్ని నిర్వహించడం (Organization of Your Lesson) :**

❖ నీ పాఠం యొక్క ఉద్దేశ్యమేమిటో వ్రాయి. అది సంగతి తెలియచేయడానికా, ఒప్పించడానికా లేక చర్యకు దిగునట్లు ఉత్తేజపరచడానికా. ఉదాహరణకు బుధవారం రాత్రి బైబిల్ స్టడీకి ఒక క్రైస్తవుడిగా హాజరు కావాలని తరగతిని ఒప్పించడం. నీవు నీ పాఠం యొక్క ఉద్దేశ్యాన్ని గ్రహించాక పాఠంను తయారు చేయవచ్చు.

**ఒక పాఠం యొక్క / ప్రసంగం యొక్క రెండు ముఖ్య భాగాలు :**

ఒక స్టేట్‌మెంట్ – ఇది నీ అంశాన్ని పరిచయం చేస్తుంది. అంశాన్ని గురించిన నీ నమ్మకాన్ని దృఢపరచి నీవు చెప్పింది నిజము అని నీ శ్రోతలు ఒప్పుకొనునట్లు చేస్తుంది.

**సపోర్ట్ Support :**

ఇది నీ అంశంలో భాగము. నీ స్టేట్‌మెంట్‌కి ఇది బలం ఇస్తుంది.

**ఉపోద్ఘాతము The Introduction :**

నీవు చెప్పే ఉపోద్ఘాతం వల్లే నీవు నీ శ్రోతలను ఆకట్టుకోవడం లేక పోగొట్టుకోవడం ఆధారపడి ఉంటుంది. నీవు వారి గమనాన్ని నీ వైపు తిప్పుకొని వారు నిన్ను ఇష్టపడేలా చేయలేకపోతే వారి గమనం పొందలేవు.

❖ ఆసక్తికరమైన ఉదాహరణలు, ఆకట్టుకొనే వాస్తవాలు, మంచి మంచి కొటేషన్స్ వాడుతూ ఉండు.

❖ ప్రారంభం ధీమాతో ఉండి ఉంటే నీ శ్రోతలను ఆకట్టుకోగలవు.

❖ వారిని ఆకట్టుకొనిన తరువాత నెమ్మదిగా నీ అంశంలోకి వెళ్లు.

**The Subject Statement అంశము వివరణ :**

నీవు అబ్రహాము విశ్వాసం గురించి మాట్లాడుతూ ఉంటే నీ స్టేట్‌మెంట్ ఇలా ఉండవచ్చు. అబ్రహాము విశ్వాసం మనల్ని ఇంకా గొప్ప విశ్వాసానికి పురి కొల్పవచ్చు.

- ఒక పెద్ద అంశం గురించి చెప్పే కన్నా ఒక చిన్న అంశం గురించి చెబితే మంచిది.

- విశ్వాసము అనే దాని మీద మాట్లాడే కంటే ఒక్క పది నిమిషాలు పౌలు యొక్క విశ్వాసం గురించి మాట్లాడితే మంచిది. పౌలు ఎఫెసిలోని పరిస్థితి, జైలులో పౌలు విశ్వాసం గురించి మాట్లాడితే ఇంకా మంచిది.

**పాఠ్య భాగాన్ని క్షుణ్ణంగా పరిశోదించు :**

- నీ అంశాన్ని గురించి ఆలోచించి నీ తలంపుకు వచ్చిన ప్రతీ విషయాన్ని వ్రాసుకో.

- నీ అంశం మీద రకరకాల మంచి అనువాద బైబిలులను చదువు. కంకార్డెన్స్‌ను, రిఫరెన్స్ బైబిలును ఉపయోగించు. నీ అంశం మీద ఉన్న పుస్తకాలు, పత్రికలు, కామెంటరీ కూడా చదువు. ఆన్ లైన్‌లో కూడా అనేక బైబిల్స్ ఉన్నవి.

- నీ తలిదండ్రులను, బైబిల్ బోధకుని, నీ సంఘంలోని ఇతర పెద్దలను నీ అంశం గురించి అడిగి తెలుసుకో. నీవు పరిశోధించిన పుస్తకాల గురించి అడుగు. అవి కేవలం ముద్రించబడిన పుస్తకాలే. ఒకోసారి మార్పు ఉండవచ్చు. మంచి పుస్తకాలపై ఆధారపడి నీ పాఠం తయారుచేసికో.

- నీ తలంపులను గురించి ఇతరులతో – నీ స్నేహితులు, కుటుంబస్థులు, నీ బోధకుడు లేదా పెద్ద మొదలగువారితో మాట్లాడు. అలా మాట్లాడడం వల్ల నీ తలంపులు పదును పెట్టబడతాయి. అంతే కాకుండా క్రొత్త తలంపులు వస్తాయి.

- నీ పాఠానికి సహాయపడే ఆసక్తికరమైన విషయాలుంటే వాటిని వ్రాసుకో.

- నీ అంశాన్ని గురించిన లేఖనాలు ఎక్కడెక్కడ ఉన్నయో చూసుకో. ఇతర బోధకులు చెప్పిన విషయాలు ప్రస్తావించు. వ్యాఖ్యాతలు, గ్రంధకర్తలను ప్రస్తావించు.

- అసలైన వ్యక్తుల పేర్లను ప్రస్తావించక ఉదాహరణల కొరకు ప్రయత్నించు.

- నీ అంశానికి సంబంధించిన డాటా అంతా వ్రాసుకో.

**విషయాలన్ని సేకరించిన తరువాత :**

నీ పాఠం నీవు వ్రాసుకోడానికి మొదలుపెట్టే ముందు ఈ మూడు విషయాలు నీ మనసులో ఉంచుకో.

- శ్రోతలు నిన్ను అర్ధం చేసికొనులాగున నీ పాఠం స్పష్టంగా ఉండేలా చూడు.

- మన మనసు గజిబిజి కంటే క్రమాన్ని కోరుతుంది గనుక నీ పాఠం ఆసక్తిగా ఉంచు.

- తేలికగా గుర్తుంచుకొనేలా నీ పాఠాన్ని తయారుచేయి.

- ఎక్కువ ప్రాముఖ్యమైన విషయాలపై నీవు మాట్లాడుతూ ఉంటే అది ఈ విధంగా ఉంటే బాగుంటుంది : “హింసలో ఓర్పు, శ్రమలో ఓర్పు, శోధనలో ఓర్పు క్రైస్తవునికి అవసరం. ఈ అంశాలను బలపరుస్తూ నిరూపించు.

**ఒక పాఠాన్ని / ప్రసంగాన్ని బలపరచడానికి (Support) 8 మార్గాలు :**

- ❖ దానిని గురించిన వాస్తవాన్ని సాక్ష్యం ద్వారా గాని, జరిగిన సంఘటన ద్వారా గాని, వివరించడం ద్వారా.
- ❖ దానిని గురించి ఒక కథ చెప్పు – నీ స్వంత అనుభవం చెప్పు లేదా జరిగి ఉండే ఒక కథను చెప్పు. నీవు అల్లిన కథను వాస్తవమైనదిగా మాత్రం చూపకు.
- ❖ నిజంగా జరిగిన సంఘటనను పేర్లు చెప్పకుండా వివరించు.
- ❖ దానిని మరొక దానితో పోల్చు. ఉదాహరణకు ఇద్దరు యువకులు. ఒకడు కష్టాలలో జన్మించాడు గాని, మంచివాడుగా తయారయ్యాడు. రెండవవాడు మంచి పరిస్థితులలో పుట్టాడు గాని మంచిగా తయారు కాలేదు. నీ పాయింట్‌ని నిరూపిం చుకోవడానికి పోలిక అనే దానిని ఒక అవకాశంగా తీసుకో.
- ❖ దానిని వివరించు – వివరణలతో నీ శ్రోతలకు తెలుపు.
- ❖ నీ అంశానికి ఉన్న అధికారం వల్లించు. బైబిలును మించిన అధికార గ్రంథం ఏదీ లేదు. గనుక నీ పాయింట్స్ బలపరచు కోవడానికి లేఖనాలను ఉపయోగించు.
- ❖ దానిని చేసి చూపు (demonstrate).
- ❖ శ్రోతలు ఇది వరకే అంగీకరించిన ఒక సిద్ధాంతానికి దానిని అనుసంధించు (apply).

ఈ ఎనిమిది సూత్రాలలో నీ వివరణను బలపరచుకోవడానికి ఆరు సూత్రాలు వాడవచ్చు. గాని వివరణలు, కథలు ఋజువు కావు.

**నీ పాఠాన్ని / ప్రసంగాన్ని బలపరచడానికి ఇంకొన్ని మార్గాలు :**

- ❖ లేఖనాలు – దీనిని లిఖితమైన పాఠం (textual lesson) అంటారు. I తిమోతి 4:12 ఒక మంచి ఉదాహరణ. దానిలో ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి. మాటలోను, ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను అని వుంది.
- ❖ బైబిలు అంతటిలో ముఖ్యమైన తలంపులతో ఉండే పాఠాన్ని expository పాఠం అంటారు. దీనికి మంచి ఉదాహరణ– తప్పిపోయిన కుమారుడు చెప్పబడిన విధానం.

1. తప్పిపోయినవారు – తప్పిపోయినవారు తిరిగి తమను తాము ఎలా తెలిసికోగలరు.
2. తండ్రి – తప్పిపోయిన వానిని దేవుడు ఎలా చూస్తున్నారు.
3. పెద్ద కుమారుడు – స్వనీతిపరుడు తప్పిపోయినవానిని ఎలా చూస్తాడు.

అది నీవు నీ ప్రేక్షకులను నీ వివరణలతో ఒప్పించడంపై ఆధారపడి ఉంటుంది.

- ❖ నీ ముగింపు ఒక అవకాశంగా (Chance) విడిచిపెట్టకు. ఇది ముఖ్యం.

❖ ఇది తెలియపరచే (informative) ప్రసంగమైతే ముగింపులో మరొకసారి పునర్ విమర్శించు.

❖ మంచి బలమైన ఉదాహరణతోగాని బలమైన వేడుకోలు (appeal) తోగాని ముగించు.

❖ "కృతజ్ఞతలు" (Thank You) అంటూ ముగించకు. ఎందుకంటే పాఠం ముగించుటలో కృతజ్ఞత చెప్పడం అర్ధరహితమౌతుంది.

**సాధన (Practice) పరిపూర్ణత తెస్తుంది :**

❖ పాఠం వ్రాసుకోవడం అయిపోయిన తరువాత అనుభవం లేని ప్రసంగికుడైతే అంతటితో విరమించుకుంటాడు గాని పాఠాన్ని పైకి మాట్లాడడం ద్వారా చెప్పే విధానం మెరుగుపడుతుంది.

❖ పాఠాన్ని పైకి గట్టిగా చదవడం ద్వారా అది మనసులోకి వెళ్తుంది.

❖ నీ పాఠాన్ని వ్రాయడానికి గాని కంఠస్తం చేయడానికి గాని ప్రయత్నించవద్దు. దీని వల్ల నీ పాఠాన్ని ఆసక్తి కలిగించేలా బోధించలేవు. అక్షరం అక్షరం వ్రాసుకొని వెళ్లి చదవ వద్దు.

❖ నీకియ్యబడిన కాలవ్యవధిలో నీ పాఠాన్ని ముగించగలిగేంత వరకు సాధన చేయి అపుడు నీవు ఏమి చెప్పాలో దానిపైన నీకు ధైర్యం వస్తుంది. ఒక మంచి పని చేయడానికి సమర్పించుకో. ఒక గొప్ప పాఠం ప్రజలు వినలేకుండా బోర్‌గా అవడం వల్ల ఏమి మంచి తెస్తుంది?

**Summary క్లుప్తంగా వివరణ :**

❖ అంశాన్ని జాగ్రత్తగా ఎన్నుకో.

❖ అంశంపై క్షుణ్ణంగా పరిశోధించు.

❖ నీ పాఠం బాహ్యరూపం తయారుచేసుకో (Out Line).

❖ పాఠాన్ని ఆహ్లాదకరమైన ఉపోద్ఘాంతో ప్రారంభించు.

❖ అర్ధవంతమైన వివరణ ఇవ్వు.

❖ నీ వివరణకు ఖచ్చితమైన ఆధారాలు చూపు.

❖ ప్రతీది కూడా చక్కగా అమిరి ఉంటే ముగింపు ఇవ్వు.

❖ నీ పాఠాన్ని చదువు. సాధన చేయి. బాగా నేర్చుకో.

**ముగింపు Conclusion :**

మంచి పాఠాలు చెప్పడం, సంఘాలలో చర్చలలో పాల్గొనడం లాంటివి మనం మన సంఘాలలో చేయు ఒక మంచి పరిచర్య. దీనిని బాగా చేయడం కొరకు వెచ్చించే సమయం నీకు, ఇతరులకు కూడా మేలుకరమైంది.

పాఠం - 5

# బహిరంగంగా మాట్లాడడానికి అవుసరమైన కొన్ని సూచనలు-చిట్కాలు

*(Techniques)*

బహిరంగంగా మాట్లాడేటపుడు అనుసరించవలసిన కొన్ని మూల సిద్ధాంతాలున్నవి అని వాటిని నీవు అనుసరిస్తే నీవు గొప్ప వక్తవు కాగలవు అని నీకు తెలుసా? వారి హావభావాలను ప్రదర్శించకుండా బహిరంగంగా నిలువబడి మాట్లాడడంలో తమకేమి ఫరవాలేదు అంటారు కొందరు. ఏమైనప్పటికి స్వరం ఒకటే వాడుతూ చెబుతుంటే ఆ గుంపుకు నీవు అందించే సందేశం ప్రయోజనకరం కాదు.

## నీ స్వరాన్ని, నీ శరీరాన్ని నీ కోసం పని చేయించడం :

- సరిపడినంత గట్టిగా మాట్లాడు.
- బహిరంగంగా మాట్లాడేటప్పుడు సాధారణంగా వినిపించే విమర్శ ఏమంటే – అది ప్రసంగమైనా, ప్రార్ధన అయినా, ప్రకటనే అయినా లేదా బైబిలు చదవడమే అయినా గాని, మెల్లిగా ఉంది వినబడలేదు అని.
- ఎక్కువ మంది వినగలిగేటంత బిగ్గరగానే మాట్లాడుతారు. మాట్లాడడానికి నీవు అలవాటుపడే వరకు వినేవారికి కొంచెం ఇబ్బందిగానే ఉంటుంది.

## వాగ్ధాటి సరిగా ఉపయోగించు :

నీ ఆసక్తిని, ఆతురుతను కనపరచులాగున త్వరగా త్వరగా మాట్లాడుగాని నీవేమి మాట్లాడుతున్నావో ప్రజలు గ్రహించ లేనంత వేగం వద్దు.

- ఒక ప్రాముఖ్యమైన అభిప్రాయం చెప్పే ముందు, తరువాత కూడ ఆగు.
- నీ స్వరం హెచ్చుతగ్గులు మారుస్తూ ఉండు, నీవు చెప్పే దానిని బట్టి.
- ఒక పదం గట్టిగా చదువు, వివరించడానికి.

## ప్రాముఖ్యమైన అంశాలను, పదాలను వక్కాణించుటను నేర్చుకో :

- ప్రాముఖ్యమైన మాటలకు గంభీరత ఇచ్చి తక్కువ ప్రాముఖ్యత గల వాటిని తేలికగా చెప్పు. (మాట్లాడే చిట్కాలు (drills) చూడు).

- ❖ నీ ఉపన్యాసంలోని ప్రధాన ఆలోచన చుట్టూ నీ ప్రసంగం ఉండనియ్యి. ప్రేక్షకులను చూస్తూ ఉండు.

- ❖ ఎవరైన మనల్ని చూడడం లేదు అంటే వారిని అనుమానించాల్సిందే.

- ❖ నీవు ప్రేక్షకులను చూస్తూ మాట్లాడుతూ ఉంటే ఏదీ నిన్ను ప్రేక్షకుల నుండి దూరం చేయదు.

ప్రతీ వ్యక్తి కళ్లలోకి తిన్నగా చూడు. వాళ్ల తల మీద లేక వాళ్ల చుట్టూ కాదు. బైబిలు చదువుతున్నా, పాట పాడుతున్నా, నీవు ప్రారంభించే ముందు ప్రేక్షకుల వైపు చూడు. ముగించాక కూడా చూడు. అది 2,3 వచనాల కంటె ఎక్కువ ఉంటే మధ్య మధ్యలో ప్రేక్షకులను చూడు.

**చురుకుగా ఉండు :**

- ❖ కదలికలు ఆకట్టుకుంటాయి.

- ❖ పెద్ద ఉపన్యాసాలిస్తున్నపుడు చేతులు కదుపుతూ, ముఖ కవళికలు మారుస్తూ, కొంచెం అటు ఇటు నడుస్తూ చెబుతున్న ట్టయితే కదిలికలు లేకుండా చెప్పే దాని కంటే బాగా ఆకట్టుకుంటుంది. అయినా గాని ఎక్కువగా తిరిగేయకూడదు.

- ❖ ఒక గుంపు ముందు కనబడడానికి మనలో చాల మందికి ఆతురతగా ఉంటుంది. దీనిని మంచిగా వాడుకోవాలి.

- ❖ ఈ ఆతురత మన శరీరాన్ని ముందున్న పని కోసం సిద్ధపరుస్తుంది. దీనిని మనం అణచివేయడానికి ప్రయత్నిస్తే చివరకు మనకు వణకు దడవచ్చేలా చేస్తుంది.

- ❖ కాళ్లు, చేతులు, ముఖము వీటిని కదుపుతూ ఉండడం వల్ల ప్రేక్షకుల గమనం పొందలేం. అంతేకాకుండా మన ఆతురతను తీర్చుకుంటాం.

- ❖ మనలో కలుగుతున్న ఆతురత (Exitement) ను సరియైన పంధాలో వాడుకుంటే ఫలబరితమైనదిగా మనం పనిచేయడానికి తోడ్పడుతుంది.

**సహజంగానే కనబడు :**

- ❖ సహజంగానే కనబడాలి.

- ❖ నెమ్మదిగా మాట్లాడడం, అసహజంగా నిలువబడడం మనకు సహజం అయి ఉండవచ్చు. గాని బహిరంగంగా మాట్లాడు తున్నపుడు వీటిలో ఏది అనుసరించదగ్గది కాదు గాని.

- ❖ బహిరంగంగా మాట్లాడుతున్నపుడు మన ఉపన్యాసం, మన కదలికలు అవి అసహజంగా ఉన్నట్టు కన్పించకుండా జాగ్రత్తపడాలి. ఇది మన నమ్మకత్వంపై అనుమానం కలిగించి ప్రేక్షకులను దూరం చేస్తాది.

- ❖ మన బరువంతా కాళ్ల మీద పెట్టి నిటారుగా నిలువబడడం సహజంగా అన్పించకపోవచ్చుగాని అది ప్రేక్షకులకు బాగా అనిపించవచ్చు. ఆ కాలు కొంచెం సేపు ఈ కాలు కొంచెం సేపు వాడుకొనే దాని కంటే ఇదే మంచిది.

- ❖ నీ చేతులు క్రిందకు వ్రేలాడేసి నిలువబడడం సహజంగా అనిపించకపోవచ్చు. గాని నీకు నీ కోటు ఇటు అటు

లాగుకొనే దాని కంటే ఇదే మంచిగా ఉండవచ్చు.

**Distraction లేకుండా చూడు :**

ప్రాధాన్యత లేని విషయాలు కూడా నీ ప్రేక్షకులను నీ నుండి దూరం చేస్తుంటే అవే ప్రాముఖ్యమైనవిగా ఉంటాయి.

- ఆరాధన సమయంలో మన వస్త్రాధారణను గురించి లేఖనాలలో ఏమి చెప్పబడలేదు గాని సరియైన వస్త్రాధారణ లేకపోతే ప్రేక్షకుల గమనము పాటల దగ్గర నుండి ఉపన్యాసం వరకు పోతుంది. దేవునిని ఆరాధించే విషయంలో కూడా వారు disturb అయిపోతారు.
- నీవు సేవించే దేవునిని గుర్తుంచుకొని నీ సంఘము యొక్క గౌరవాన్ని నీ వస్త్రాల విషయంలో కాపాడు.
- ఒక మాట తప్పుగా ఉచ్ఛరించి గుర్తింపబడినా గాని ముందుకు కొనసాగిపో. ఎందుకంటే నీవు ఆ పదంకి నీ మనసు పెడితే ప్రేక్షకుల మనసు చెదరిపోతుంది.
- ఒకోసారి అటూ ఇటూ ఊగడం అసంబద్ధం కాకపోవచ్చుగాని అలా చేయడం వల్ల నీవు ప్రేక్షకుల మనసును నీ ప్రసంగం మీద నుండి తప్పిస్తున్నావు గనుక అది మంచిది కాదు.

**మైక్రోఫోన్ సలహాలు :**

- సాంకేతిక అవసరాలు.
- దూర శ్రవణ యంత్రాన్ని ఆన్ చేయి.
- శబ్ద తరంగాన్ని (Volume) అవసరానికి మార్చు. గదులలో ఒకో దానికి ఒకో రకం ధ్వని.
- మైక్రోఫోన్ వేసి ఉంది అని గమనించు. నీ పెదవి వరకు వచ్చేలా చూసుకో.
- కొన్ని మైక్రో ఫోన్‌లకు నీవు తిన్నగా అక్కడే మాట్లాడేలా ఉంటాయి. అవి ఏ రకం మైక్రోఫోన్ ముందుగనే తెలిసికో. సాధ్యమైతే ప్రేక్షకుల కంటే ముందుగా వచ్చి ఈ దూర శ్రవణ యంత్రాలను పరిశీలించు.
- వక్తకు మైక్రోఫోన్ రెండు విధాల పని చేస్తుంది. సరియైన శబ్ద తరంగాన్ని ఇస్తుంది. మంచి స్వరం వినిపించేలా చేస్తుంది.

**వైర్‌లెస్ మైక్రోఫోన్స్ :**

- వైర్‌లెస్ మైక్రోఫోన్ వాడుతూ ఉంటే నీ వస్త్రాలపై ఎక్కడ దానిని పెడితే సరిగా ఉంటుందో ఇతరులను అడిగి తెలిసికో.
- దానిని ఎలా (Adjust) సర్దుకోవాలో, ఎలా ఆపు చేయాలో ముందుగనే తెలిసికో. Practice Procedure ముందుగనే ప్రయత్నించి చూడు (తర్ఫీదు). ఒక విద్యార్థి మాట్లాడుతూ ఉంటే ఇంకో విద్యార్థి వినాలి. వక్త యొక్క స్వరం చాల తక్కువగా ఉంటే వినేవాడు తన చేతితో చెవిని పట్టుకొని వక్తకు చూపించాలి. దాని వల్ల అతని స్వరం పెంచాలని సూచన. ఇంకా అలాంటి సూచనలు సంజ్ఞలతో చేయవచ్చు.

**ముగింపు :**

ఇవ్వడానికి నీ వద్ద ఒక వర్తమానం ఉంది గనుక దానిని ఇవ్వడానికి నీ వద్ద నున్న అన్ని అవకాశాలు వాడుకోవాలి. చెదరగొట్టే విధానాలను విడిచిపెట్టు. అది గమనాన్ని పాడు చేస్తుంది. మాట్లాడడానికి సరియైన విధానం, తప్పుడు విధానం అనేది నేర్చుకోవడం ద్వారా నీవు గొప్ప వక్తవో కాదో తెలుస్తుంది. ఈ సూత్రాలను అనుసరణలో పెట్టు. నీ తలాంతులను వృద్ధి చేసుకో. నీవు దేవుని కొరకు ఒక గొప్ప వక్తవు కాగలవు.

పాఠం - 6

# బహిరంగ ప్రార్ధన నడిపించుట

బహిరంగంగా ప్రార్ధించాలి అంటే సాధారణంగా నీకు ముందుగనే తెలియచేస్తారు. అది వారం కావచ్చు. ఇంకా ఎక్కువ కావచ్చు లేదా ఒకటి లేక రెండు నిమిషాలు కావచ్చు. ఏదైనా గాని నీ ముందుంచబడిన దాని విషయంలో నీవు నీ మనసును కేంద్రీకరించు. ఇతరులను ప్రార్ధనలో నడిపించడమనేది ప్రాముఖ్యమైన బాధ్యత. నీవు నీ కోసము మాత్రమే కాదు, ఇతరుల కోసం కూడా ప్రార్ధిస్తున్నావని గుర్తుంచుకో.

## అది తేలికగా తీసికొనే బాధ్యత కాదు :

నీవు ప్రార్ధించక ముందు సాత్వీకము, దీనత్వము అనేవి (స్వనీతి, స్వంత ఘనత దృక్పధం కాదు). నీవు వృద్ధి చేసికోవాలి. బహిరంగంగా ప్రార్ధన చేయడానికి ముందు నీ కొరకు, నీ మానసిక దృక్పధం కొరకు దేవునికి నీవు ప్రత్యేక ప్రార్ధన చేసికోవడం చాలా మంచిది.

## ముందుగనే సిద్ధపడడం :

నీవు బహిరంగ ప్రార్ధన నడిపించడానికి కోరబడినపుడు ముందుగా కొంచెం సిద్ధపడి ఉంటే అది బాగుంటుంది. నీ ప్రార్ధనలో ఏది చేర్చాలో ముందే నిశ్చయించుకుంటే నీ ప్రార్ధన సందర్భానికి పరిస్థితులకు సరిపోతుంది. నీ ప్రార్ధనలో ఏ అంశాలు చేర్చాలో నిర్ణయించుకోవడానికి ఎపుడూ ఈ క్రింది విషయాలు గమనించు :

- ❖ ప్రార్ధన కోసం నీకెంత సమయం ఇవ్వబడింది.
- ❖ ప్రార్ధన సందర్భం (అది భోజనం వద్దా? ఆరాధనా? బల్లా? బైబిలు తరగతా? ధ్యాన సమయమా? వైద్యశాల దర్శనమా? మొ॥వి).
- ❖ వ్యక్తి యొక్క లేదా అక్కడకు వచ్చిన గుంపు యొక్క ప్రత్యేక అవసరత.

ఈ విషయాలన్నీ చూసిన తరువాత ఈ క్రింది వాటిలో వేటిని నీ బహిరంగ ప్రార్ధనలో చేర్చుకొనుటకు ఇష్టపడతావో చూడు.

- ❖ ఆత్మీయ ఆశీర్వాదాలు – సంఘము, పెద్దలు, డీకన్‌లు, బైబిలు బోధకులు, సేవకులు, బోధకులు, మిషనరీలు, బైబిలు, యేసు ప్రభువు యొక్క మాదిరి మరియు త్యాగము, ప్రభువు నందు నీతోటి సహోదరి సహోదరులు మొ॥వారు.

- అవుసరతలో నున్నవారు – రోగులు, బంధింపబడినవారు, దీర్ఘకాల రోగులు, ఆపరేషన్‌లు లాంటి కష్టమైనవి ఎదుర్కొనే వారు, నిరుద్యోగులు, పేదలు, పాపులు, బలహీన క్రైస్తవులు మొ॥వారు.
- రానున్న అవుసరతలు : సువార్త కూడికలు, విరామ బైబిలు పాఠశాల, పెద్దలను, డీకన్‌లు, సేవకులను క్రొత్తవారిని ఎన్ను కొనుట,

## మానసికంగా గమనించు :

నీ బహిరంగ ప్రార్థనలో ఏది చేర్చాలో నిర్ణయించిన తరువాత ఈ అంశాలన్నిటిని ఎలా గుర్తుంచుకుంటావు? కొందరు వారి అంశాలను గ్రూపులా చేసి ప్రార్థిస్తారు. అందరికి ఒకే రకమైన పద్ధతి లేదు. కొందరు కార్డు మీద వ్రాసుకుంటారు. నీవు ఏ పద్ధతి అనుసరించినా గాని నీవు ఎలా ఏమేమి సౌఖ్యవంతంగా ప్రార్థించగలవో అలా చేయడం మంచిది. అనుభవపూర్వకంగా దీని కోసం ఏదీ ప్రత్యేకమైన అభ్యాసం అక్కర లేదని నీకే తెలుస్తుంది.

## వాస్తవంగా బహిరంగ ప్రార్ధన నడిపించడం :

చాలా మంది ఉన్న వద్ద బహిరంగ ప్రార్ధన నడపమంటే ఎపుడూ కూడా ఆ గుంపు ఎదుట నిలువబడు. నిలువబడడం ద్వారా నీ స్వరం బాగా వినబడుతుంది గనుక వచ్చిన వారందరూ నీ ప్రార్ధన స్పష్టంగా వినగలుగుతారు. కూర్చుని ప్రార్థించడం అది ఏ తరగతిలోనైన ప్రోత్సహించదగినది కాదు. నీ తల వంచుకొని కూర్చుని చేస్తున్నపుడు నీ స్వరం నేలకు మాత్రమే చేరుతుంది. అందుచే నీ ప్రార్ధన స్పష్టంగా వినిపించదు. అనుమానం ఉన్నపుడు లేచి నిలబడి ప్రార్థించు.

- నీ ప్రేక్షకులను నీతో ఏకీభవించి ప్రార్థించమని అడుగు.
- ప్రార్ధన ప్రారంభించడానికి ముందుగా అ గుంపు కూడా నీతో కూడా కలిసి ప్రార్థించాలని వారిని పురికొల్పు (ఈ మాటలు చెప్పి ప్రోత్సహించు).
- ఇపుడు మనందరము కలసి ప్రార్థించుదాం.
- మనం ప్రార్థిస్తూ ఉండగా మీ తలలు వంచండి.
- ప్రార్ధన చేసుకుందాం.
- దయచేసి నాతో కలిసి ప్రార్థించండి.
- ప్రార్థిస్తూ ఉండగా నిలువబడుదామా.
- ప్రార్ధనలో మన పరలోకపు తండ్రి యొద్దకు వెళ్లుదాం.
- ఇలాంటి పదాలను ఉపయోగించి ప్రార్ధనకు ముందు గుంపును మానసికంగా, వారి దృష్టిని ప్రార్ధన వైపు త్రిప్పు.
- ప్రార్ధన సమయంలో మైక్రో ఫోన్ వాడుట. మైక్రో ఫోన్ ఉంటే తప్పనిసరిగా దానిని వాడడం ఎంతో ఉత్తమం. ప్రత్యేకించి పెద్ద గుంపు ఉన్నపుడు.

- మైక్రో ఫోన్ ఎదురుగా నిలువబడు లేదా నీ ముఖం మైక్రోఫోన్‌కు దగ్గరగా ఉండేలాగున నీ స్వరం అది లాగుకొను లాగున దానిని దగ్గరగా పెట్టుకో. ప్రార్థిస్తూ ఉండగా నీ ముఖం మైక్ దగ్గరకు లేదా దూరంకి త్రిప్పి నీ స్వరం సరిగా వినిపించేలా చేయి. మైక్ వాడుతూ నీ స్వరాన్ని మామూలు స్థాయిలోనే వాడు. నీవు మైక్రో ఫోన్‌ను దగ్గర–దూరం సరి చూసుకో గాని నీ స్వరం తగ్గించి–హెచ్చించి చేయకు.

## మైక్రో ఫోన్ లేకుండా ప్రార్థించడం :

మైక్ నీకు అందుబాటులో లేకపోతే ప్రార్థన నడిపించేటపుడు నీ స్వరం సామాన్యమైన దాని కంటే ఇంకా హెచ్చుగా పెంచి ప్రార్థించు. దీని వల్ల పెద్ద గుంపు నీ ప్రార్థన స్పష్టంగా వినగలుగుతారు. నీవు ప్రార్థించేది చిన్న గుంపే అయినట్లయిన, అందరు నీ స్వరం వినగలిగినట్లున్న నీవు నీ మామూలు స్వరంతో ప్రార్థించవచ్చు.

- ప్రార్థనలో దేవునితో మాట్లాడు :

నీ స్నేహితునికి నీవు వ్రాస్తున్న ఒక ఉత్తరం లాంటిది ప్రార్థన. దానికి వందన వచనము, ముగింపు కూడా ఉంటాయి.

- వందన వచనము అనగా దేవునిని సంబోధించడం. ఉదాహరణలు :
    - పరలోక మందున్న మా తండ్రి!
    - ప్రియమైన దేవా!
    - ప్రియ పరలోకపు తండ్రీ!
    - పరలోకపు తండ్రీ!
- ఇంకా కొన్ని అలాంటి పదాలే వాడడానికి ఉన్నాయి. నీ సృష్టి కర్తను నీవు గౌరవించి మన్నించుటకు ఖచ్చితం చేసికో.
- ప్రార్థనలోని భాగమంతా నీవు దేవునికి చెప్పాలనుకున్న విషయాలే. అది నీవు దేవునికి పంపుతున్న వార్త.
- ఆయన కుమారుడైన నీ రక్షకుడైన యేసు క్రీస్తు ద్వారా నీవు ప్రార్థిస్తున్నావని దేవునికి తెలుపుతూ నీ ప్రార్థన ముగించు. మన మధ్యవర్తి ద్వారానే ప్రార్థనలన్ని చేయడం దేవునికి సంతోషం; ఆయన యేసు క్రీస్తు. (I తిమో 2:5; యోహా 14:6). ఉదాహరణకు – "యేసు క్రీస్తు నామములో", "యేసు క్రీస్తు ద్వారా మేము ప్రార్థిస్తున్నాము", "యేసు ప్రభు నామములో". వాడుటకు ఇలాంటివి ఇంకా అనేక ఉదాహరణలున్నవి.

## మరి కొన్ని ఇతర సలహాలు :

- బహిరంగ ప్రార్థన నడిపిస్తున్నపుడు వ్యక్తిగత అవసరతల కొరకు దేవుని ప్రార్థించకు. గుంపు యొక్క అవుసరతకు సంబం ధించిన విషయాలను ప్రార్థించు. నీ అవసరతలు కూడా ప్రార్థించకు. నీ స్వంత అవరసతలు నీ వ్యక్తిగత ప్రత్యేక ప్రార్థనలో తెలుపవచ్చు.
- నీ ప్రార్థనను సాధారణమైనదిగా (Generalise) చేయకు. స్పష్టంగా ఉండు. వ్యక్తుల కొరకు పేరు చెప్పి ప్రార్థించు. "రోగులు" అని చెప్పి ఊరుకోకు. దేవుని శక్తికి ప్రార్థన ప్రాముఖ్యమైన అనుసంధానం. స్పష్టమైనరీతిలో వ్యక్తులకు

అవసరతలు చెప్పి దానిని తెలివిగా వాడు.

- ❖ నీ స్వంత మాటలను వాడు; ఇతర వ్యక్తుల నుండి నీవు పదే పదే వినిన మాటలను వాడవద్దు. విశ్వాసంతో, తగ్గింపుతో నిండిన హృదయం నుండి శక్తివంతమైన ప్రార్థన వస్తుంది.
- ❖ ప్రార్థిస్తున్నపుడు నెమ్మదిగా మాట్లాడు. నీ Stage Fear వల్ల తొందర తొందర చేయకు. పిరికితనంతో ఉన్నపుడు సాధారణంగా గబ గబ మాట్లాడుతాం. అందుకే నిదానించు. ఒక్కొక్క మాట ప్రత్యేకంగా ఉచ్ఛరించు. ప్రతి అంశం తరువాత కొద్దిగా ఆగు. ఇతరులను నీవు ప్రార్థనలో నడిపిస్తున్నాను అనే విషయం గుర్తుంచుకో. నీతో ప్రార్థించడానికి వారికి అవకాశం ఇవ్వు. నీవు మాట్లాడే ప్రతీ మాట వినులాగున వారికి సహాయం చేయి.
- ❖ ఒక ప్రసంగం చేయడం గాని వాక్యాలు వల్లించడం గాని చేయకు. ఆయన మాటలు దేవునికి ముందే తెలుసు. ప్రార్థనలు మనం దేవునికి చేసే విన్నపాలు, సహ మానవునికి కాదు అని గుర్తుంచుకో.
- ❖ ఇతరులు నిన్ను ప్రార్థనలో నడిపిస్తున్నపుడు ఆసక్తిగా విను. ప్రార్థన నడిపిస్తున్న వ్యక్తితో కలిసి ప్రార్థించు. ప్రార్థించే వ్యక్తి చెబుతున్న ప్రతి మాట నీ మనసుకి చెబుతూ ఉండు. ప్రార్థించే వ్యక్తితో ప్రతి వారు తమ మనసును ఐక్యపరిస్తే దేవుడు అట్టి ప్రార్థన తప్పక అంగీకరిస్తారు.
- ❖ సంఘంలో స్త్రీలు వహించే పాత్రపై లేఖనాలు కొన్ని ఆంక్షలు విధించింది అని మరచిపోకు.

**తరగతి పనులు Assignments :**

- ❖ ఈ పాఠంలో చెప్పబడిన స్థాయి గల ప్రార్థన అని నీవు తలంచిన ఒక ప్రార్థనను వ్రాయి. తరగతిలోని వారి కోసం నీ ప్రార్థన చదువుటకు సిద్ధపడు. మనం ప్రార్థించాలి అని నీవు తలంచిన, సాధారణంగా బహిరంగ ప్రార్థనలలో ప్రార్థించక పోతున్న అంశాలు నీవు ప్రాముఖ్యము అని తలంచినవి ఒక కాగితం మీద వ్రాయి. నీవు వ్రాసిన అంశాలను తరగతిలోని వారితో పంచుకో. అవి ఎందుకు ప్రార్థించ అవసరమో కూడా తెలుపు.

**ముగింపు :**

మత్తయి 6:9-13 లో చెప్పబడిన ప్రభు మాదిరి ప్రార్థన ఈ పాఠంలో చెప్పబడిన అనేక సిద్ధాంతాలకు ఒక మాదిరియై వుంది. ఒక శక్తివంతమైన, అర్ధవంతమైన బహిరంగ ప్రార్థన చేయుటను నేర్చుకోవడం ఒక ప్రాముఖ్యమైన గురి. సంఘమును ప్రోత్సహించులాగున, దేవునికి మహిమ కలుగు లాగున ఈ విలువైన ప్రార్థనా Skill ను నేర్చుకొనుటకు నీ గురి పెట్టు.

పాఠం - 7

# నాయకులు బైబిలు పాఠకులు

*(Leaders are Bible Readers)*

## ప్రారంభ అంశము *(The Starting Point)*

చదువుటను గురించి బైబిలులో అనేక వర్తమానాలున్నాయి. పాత, క్రొత్త నిబంధనలు రెండూ దేవుడు ఇచ్చిన లేఖనాలను చదువుటకు ఆజ్ఞాపించుచున్నవి. బైబిలును చదువుటను గురించి చెప్పబడిన కొన్ని లేఖన భాగాలు ఈ క్రింద ఈయబడినవి.

- నిర్గమ కాండము 24:7
- యెషయా 34:16
- కొలస్సీ 4:16
- I థెస్సలోని 5:27
- I తిమోతి 4:13
- ఎఫెసీ 3:4
- II కొరింథీ 3:14
- ప్రకటన 1:3

క్రొత్త నిబంధన బయటకు చదివే పద్ధతిలో 24 గంటలలో ముగించవచ్చు. బయటకు చదివే విధానంలో ఎదుగుటకు గాను విద్యార్థులకు సహాయపడుటకు ఈ క్రింది అభ్యాసములు రూపించబడినవి.

**బైబిలును బయటకు చదువు డ్రిల్స్ Oral Bible Reading Drills :**

- నీకు బాగా తెలిసిన తేలికైన లేఖన భాగమును చదువుట ద్వారా ప్రారంభించు. ఉదాహరణకు యోహాను 3:16; మత్తయి 28:19-20; లేదా మార్కు 16:15,16.

- ఈ చిన్న వచనం నీవు సౌఖ్యంగా చదివాక ఒక పూర్తి కథను లేదా తలంపును తెలిపే 5 వచనాలు గల నీకు నచ్చిన భాగాన్ని ఎంపిక చేసుకొని చదువు.

- దానిలోని భావము ఏమిటి అని తెలిసికొనుటకు జాగ్రత్తగా చదువు. దీనిలో నీవు చూడవలసింది - ఎవరు మాట్లాడు తున్నారు? ఎవరు వింటున్నారు? అంశము ఏమిటి? అనేవి. అన్ని మాటలు తప్పక చెప్పు. Oral బైబిలు పఠనంలో నీవు ఖచ్చితం అనుకొన్న మాటలు వేరు చేయి.

- బైబిలులో నీవు పైకి చదువవలసిన భాగాన్ని నీ కుటుంబ సభ్యుని ఎదురుగా గట్టిగా చదువుతూ అభ్యాసం చేయి.

చదవడం ప్రారంభించక ముందు ప్రేక్షకుల వైపు చూడు, నీవు చదువుతున్న భాగం ఏ అనువాదమో వారికి తెలియజేయి.

❖ నీవు చదువుతూ ఉండగా ఒక్క క్షణం ప్రేక్షకులతో కళ్లు కలిపి చూడు. ప్రేక్షకులతో మాట్లాడుతున్నపుడు కళ్లు కలపడం ప్రాముఖ్యం.

❖ చిన్న చిన్న భాగాలు బాగా చదువగలుగుతున్న యెడల కీర్తనలు 1 అధ్యాయం, 23 అధ్యాయం, I కొరింధీ 13 అధ్యాయం లాంటి పెద్ద భాగాలను ప్రయత్నించు.

❖ తరగతి గదిలో పెద్ద భాగాలు చదువగలుగుతున్నపుడు, చర్చి ఆడిటోరియం యొక్క ఫుల్ పీట్ నుండి చదువుటకు ప్రయత్నించు. దీనికి నీ ఉపాధ్యాయుని, నీ సహ విద్యార్ధిని ప్రేక్షకులుగా వాడవచ్చు. నీవు సహజంగా, బైబిలు పైకి చదవడంలో సౌఖ్యంగా ఉంటావు. ప్రేక్షకుల ముందు చదవటం అలవాటవుతుంది.

❖ స్త్రీల తరగతులలో, స్త్రీల రిట్రీట్స్‌లో బైబిలు పఠనం చేయుట ద్వారా యౌవన స్త్రీలు ధైర్యాన్ని, అనుభవాన్ని బైబిలు పఠనంలో పొందగలరు.

❖ Lads to Leaders స్త్రీలు ఆరాధనలో పురుషుల వలె నాయకత్వం వహించడం అంగీకరించదు. ఎందుకంటే అది బైబిలు బోధకు విరుద్ధం.

**ముగింపు :** బహిరంగంగా బైబిలును చదివే సామర్ధ్యం ఉండడం గొప్ప విషయం. ఈ సామర్ధ్యం ముందు ముందు సంఘంలోను, నీవు పని చేసే స్థలాలలోనూ విలువైనది. ఈ సామర్ధ్యమును వృద్ధి చేసికొని ఇతరుల దీవెన కొరకు ప్రభువును సేవించుట కొరకు వాడు.

## రెండవ భాగము

### బైబిలు పఠనము స్కిల్స్‌ను అభ్యసించుట Mastering Oral Bible Reading Skills :

బహిరంగ బైబిలు పఠనం నేర్చుకోవడం చాల ప్రాముఖ్యమైన నైపుణ్యం. నీవు బహిరంగ ఆరాధనలో, ఆరాధన క్యాంపులో, స్త్రీల తరగతిలో లేక రిట్రీట్‌లో ఏ సమయంలోనైనా దేవుని వాక్యం విప్పబడినపుడు మనం దానిని ఎంతో గౌరవంతో అది ఒక ప్రశస్తమైన ఆభరణంగా భావించాలి. ఊరికే దానిని తీసికొని గొణుగుతూ ఉంటే అది నీకు, నీ ప్రేక్షకులకు వ్యర్ధం. ఈ నైపుణ్యం సంపాదించుకో. నీ మిగిలిన జీవితంలో అది నీకు ప్రభువుకు ప్రయోజనం.

### బైబిలును ఎంపిక చేసికొనుట Selecting A Bible :

❖ మంచి అనువాదము గల బైబిలును ఎంపిక చేసికొనుటకు జాగ్రత్తపడు. ఈ విషయంలో నీ తల్లిదండ్రుల, పెద్దల, నీ బైబిలు టీచరు అభిప్రాయాలు తీసికో.

❖ Para Phrased అనువాదమున్న దానిని వాడకు.

❖ బహిరంగంగా చదివినపుడు, నీవు పట్టుకొనుటకు అనుకూలంగా ఉండులాగున తేలికగా (Light Weighted) ఉండే బైబిలును ఎన్నుకో.

- స్పష్టమైన అచ్చుతో (Print) కొంచెం పెద్ద అక్షరాలతో ఉన్న బైబిలు అయితే, నీవు సులభంగా చదవగలవు. ఒక వేళ చిన్న అచ్చు ఉన్న బైబిలు నీవు వాడుతూ ఉంటే నీవు చదువుతూ ఉండగా మధ్యలో నీ దృష్టి తప్పిపోతే నీవు చదువుతున్న భాగం పట్టుకోవడం కొంచెం కష్టం కావచ్చు. నీ దృష్టి మంచిగా ఉన్నా గాని పెద్ద అచ్చు బహిరంగ పఠనమునకు మంచిది.

**లేఖన భాగ ఎంపిక :**

- వచనంలో ఉన్న పదాలను బట్టి 5 నుండి 10 వచనాలు చదివితే బాగుంటుంది.
- ఒక ఉద్దేశ్యం లేదా ఒక అభిప్రాయం చదివిన భాగంలో పూర్తిగా ఉండాలి.
- స్థలాలు, మనుష్యులు పేర్లు చాల ఉన్న భాగం ఉచ్చరణ కష్టం గనుక. అలాంటివి ఎన్నుకోకపోవడం మంచిది. ఒక ప్రత్యేకమైన ఉద్దేశ్యంతో అలాంటివి తప్పనిసరిగా చదువవలసి వస్తే పేర్లు నీకు బాగా అలవాటయే వరకు వాటిని చదువుతూ అభ్యాసం చేయి.
- నీకు అలవాటు లేని పదాలు ఎక్కువగా ఉండని భాగం చూసుకో. బహిరంగ పఠనంలో నీవు చదువుతున్నది నీకు అర్థం అయితే ఎక్కడ వక్కాణించి చదవాలో అలా చదువుతావు.
- అంశము ఎన్నుకొనే స్వేచ్ఛ నీకుంటే నీకేది బాగుంటుందో అది ఎన్నుకో. నీవు అర్థం చేసికోగలది, నిన్ను తాకినది, నీకు ఇష్టమయినది ఎన్నుకో.
- ప్రేక్షకులకు సరిపడగల భాగం ఎన్నుకో. వారు వెంటనే అర్థం చేసికోగలిగినది. వారికి అవుసరమైన విషయాలు గలది, వారి వయసుకు, ఆత్మీయ అభివృద్ధికి సరిపడినది ఎన్నుకో.

**మొదటిగా చేయవలసిన పని Preliminary Work :**

- ఆ భాగము యొక్క పూర్వాపరాలేమిటో పరిశీలించు. దాని గ్రంథకర్త, ప్రేక్షకులు, సందర్భము, ఉద్దేశ్యము మొదలగునవి.
- ఒకో మాట యొక్క అర్థము, ఉచ్చరణలను అర్థం చేసికో.
- ఆ భాగము ఒక కథ చెబుతుందా? ఒక స్థలాన్ని లేక వ్యక్తిని గురించి వివరిస్తుందా? ఏదైనా వాదన చేస్తుందా? దేవునికి స్తుతి లేక ప్రార్థన చేస్తుందా? లేక దేనిని గురించయినా బోధిస్తుందా? ఇవి అర్థం చేసికోగలిగితే ఎలా చదవాలో కొంత అవగాహన వస్తుంది.
- భాగాన్ని అనేకసార్లు గట్టిగా బయటకు చదువు. తద్వారా ఆ మాటలు నీకు బాగా అలవాటయిపోతవి. నీకు నీవే పైకి చదువు, నీ పెంపుడు కుక్క, పిల్లి, నీ తోబుట్టువులు లేదా తల్లిదండ్రులకు చదివి వినిపించు.
- నీ కళ్లు Contact అగులాగున అద్దం ముందు నిలువబడి చదవడం అభ్యాసం చేయి.
- ప్రతి బైబిలు పఠనం అభ్యాసంకి ముందు నీ తల వంచి, కళ్లు మూసికొని రెండు నిమిషాలు ఆగు. ప్రేక్షకుల మధ్య నిలువబడి బహిరంగ బైబిలు పఠనం విజయవంతంగా ముగించానని ఊహించుకో.

**Practicing అభ్యాసము :**

నీవు చదువవలసిన భాగము అర్థం చేసికొనులాగున ప్రతి మాట చక్కగా ఉచ్ఛరించులాగున నీ అభ్యాసమును నీవు సౌకర్యంగా ఉన్న సమయంలో ప్రారంభించు. నీవు బహిరంగంగా చదువుటకు నేను సిద్ధము అని నీవు ధైర్యంగా ఉండు వరకు అనేకసార్లు గట్టిగా చదవడం అభ్యసించు.

- నీవు చదువుతూ ఉండగా, దాని భావం మీద దృష్టి ఉంచు. నీవు ఏ రకమైన భాగం చదువుతున్నావో గ్రహించు.
- ఒకో పదం చదివే బదులు Phrases లేక పదాల గుంపు చదువు అర్థం వచ్చే పదాలపై వక్కాణించు.
- చదువుతున్నపుడు ఆసక్తి కలిగి ఉండు. Feel the Mood, Mood Changes ని Communicate చేయి.
- ఒకే వాక్య భాగం మీద ఇద్దరు లేక ముగ్గురు మాట్లాడుతూ ఉంటే వారు వేరు వేరు వ్యక్తులని తెలిసికొనుటకు ప్రేక్షకులకు సహాయం చేయి.
- సాధారణంగా వారి మధ్య తేడా వయస్సులో, స్థాయిలో, భావాలలో ఉంటుంది. ఆ విధంగా వారి తేడా కనుగొనడానికి అదొక అవకాశం.
- మానసిక స్థితి లేదా Mood సాధారణంగా తేడాగా ఉంటుంది. అందువల్ల నీవు వారిలో ఒకరి గురించి వేగంగానైన లేక చాల నెమ్మదిగానైన చెప్పగలవు.
- ఒక వ్యక్తిని గురించి నీవు మాట్లాడుతున్నపుడు నీవు నీ తలను కొంచెంగా ప్రక్కకు తిప్పవచ్చు. ఇంకో వ్యక్తి గురించి మాట్లాడుతున్నపుడు మరో ప్రక్కకి త్రిప్పవచ్చు.
- శ్రద్ధతో, ఉత్సాహంతో చదువు. నీవు ఇపుడు చదువుతున్నది జీవితంలో ఒక పెద్ద తేడాను తీసుకొని రావచ్చు.

**బైబిలును బయటకు చదువుతున్న సమయంలో**

ఇపుడు నీవు నీ వాక్య భాగాన్ని బాగా అర్థం చేసికొన్నావు. ప్రతి మాట ధైర్యంగా ఉచ్ఛరించగలవు. నీవు సిద్ధం అనేంతగా అభ్యాసం చేసావు. నీవు బైబిలును పైకి చదివే సమయం ఆసన్నమైంది.

- నీవు చదువవలసిన వాక్య భాగం పుటను ఒక రిబ్బన్‌తోగాని, బుక్ మార్క్‌తోగాని వేరు చేసి ఉంచు.
- నెమ్మదిగా వేదిక వద్దకు నడువు. మధ్యలో తొట్రుపడకుండా, బైబిలును చేతిలో నుండి జారవిడువకుండ జాగ్రత్తపడు.
- ప్రేక్షకుల ముందు నిలువబడగానే, నీ పాదాలు దూరం చేయి. ఒకటి కొద్దిగా ఇంకొక దానికి ముందుగా ఉంచి నిలువబడు.
- నీ మోకాళ్లు కొద్దిగా వంచి తిన్నగా నిలువబడు. నీ కాళ్లు రెండు అతికించకు.
- నీ చేతులు పోడియమ్ మీద ఉంచు. పోడియం లేకపోతే ఒక చేతితో నీ బైబిలును పట్టుకో, మరో చేతితో చదువవలసిన భాగం తీయి.
- నీ శరీరాన్ని ఒక పాదం నుండి మరో పాదంకి మారుస్తూ, ముందూ వెనులకు ఊగడం లాంటివి చేయకు.

శరీరాన్ని ఊరికే కదిలించేయకు. నీ కదలికలతో ప్రేక్షకులు దృష్టి చెదిరిపోతే నీవు చెప్పే దానిపై కూడా వారి మనసు చెదిరిపోతుంది.

❖ చదువుతూ ఉన్నప్పుడు నీ తల పైకి ఉంచు. నీవు చదువుతున్నావుగాని ప్రార్థించుట లేదు. నీ తల పైకి ఉండు లాగున అవుసరమైతే బైబిలును పైకి పట్టుకో. బైబిలును పైకి పట్టుకో గాని ప్రేక్షకులకు నీ ముఖం కనబడకుండా అడ్డు రానీయకు.

**ప్రాథమిక రిమార్క్‌లు Preliminary Remarks :**

❖ గాలి బాగా పీల్చుకొని మాట్లాడేముందు బయటకు వదులు.

❖ నీవు బైబిలు ఏ తర్జుమా చదువుతున్నావో, ఏ పుస్తకం, ఏ వచనం చదువుతున్నావో నీ ప్రేక్షకులకు చెప్పు.

❖ నీ ప్రాథమిక రిమార్కులును మారుస్తూ ఉండు. ఉదాహరణకు – ఈ రోజు చదివే భాగం New King James Version నుండి తీయబడినది. యాకోబు గ్రంథం, 4వ అధ్యాయం, 7 నుండి 10 వచనాలు వరకు.

❖ ఇంకా సమయం ఉంటే నీవు చదువబోయే వాక్య భాగము యొక్క సంగతులను తెలుపు.

❖ వ్యక్తి లేదా ప్రేక్షకులు వ్రాయబడిందా లేక పలుకబడిందా.

❖ వక్త లేక లేఖకుడు.

❖ వక్త ఉన్న ప్రాంతం లేదా లేఖకుడున్న ప్రాంతం.

❖ ఈ లేఖనం రావడానికి జరిగిన సంఘటన.

**చదివే అసలు సమయం :**

❖ చదివే ముందు ఊపిరి బాగా తీసికొని వదులు.

❖ వాక్యభాగాన్ని నెమ్మదిగా ప్రతీ మాట స్పష్టంగా చదువు.

❖ ప్రతి కామా వద్ద ఒక్క క్షణం ఆగు.

❖ నీ స్వరాన్ని సమానంగా ఉంచు.

❖ ప్రేక్షకులతో నీ చూపు కలుపుతూ చదువు. చదువుతున్నప్పుడు ముందు, వెనుక, ప్రక్క చుట్టూ చూస్తూ చదువు. అలా చూస్తూ ఉన్నప్పుడు నీవు చదువుతున్న భాగాన్ని నీ వ్రేలితో గుర్తు పెట్టుకో.

❖ నీవు చదువుతున్న భాగం కొంత, తరువాత పుటలో ఉంటే ఆ పేజీ త్రిప్పవలసి ఉంటే ఒక గుర్తింపు మార్క్ ఆ పేజీలో ఉంచితే పేజీలు అతికి పోకుండా ఉంటాయి.

❖ ఎక్కువ త్వరగా చదవకు.

❖ నీ ముఖం కప్పేసేలా బైబిలును పైకి పట్టుకోకు. అలాగే నీ మెడ వంచేసేలా మరీ క్రిందకు పట్టుకోవద్దు.

❖ నసుగుతూ నెమ్మదిగా, స్పష్టత లేనట్టుగా చదవకు.

❖ అంత ప్రాముఖ్యం కాని మాటలను వక్కాణించకు.

❖ తెచ్చిపెట్టుకున్న రీతిలో ప్రవర్తించకు.

❖ హాస్యమైనరీతిలో గాక భక్తితో కూడిన గౌరవంతో చదువు. ఎందుకంటే దేవుని వాక్యము అపహాస్యంకి గురి కాకూడదు లేదా మర్యాదలేని రీతిగా మనం దానిని పరిగణించకూడదు.

**చదవడం ముగించాక :**

❖ బైబిలు చదవడం ముగించాక ప్రేక్షకుల వైపు ఒక్క క్షణం చూడు. నీ బైబిలును మూసి నెమ్మదిగా పోడియం నుండి నీ స్థానంలోకి రా.

❖ ఒక మంచి పనిచేసినందుకు నీకు నీవే నీ వీపు తట్టుకో.

❖ ఆయన చేసిన సహాయానికి కృతజ్ఞత తెలుపుతూ దేవుని ప్రార్థించు.

**ముగింపు :**

ఆరాధన క్రమములో బైబిలు పఠనము అనేది ఒక ముఖ్యభాగంగా చేయుటకు సంఘం ప్రయాస పడాలి. ఎందుకంటే బైబిలు పఠనం బాగా జరిగినపుడు అది మంచి ఫలితం తెస్తుంది గనుక. ఈ స్కిల్‌ను వృద్ధి చేసికొనుటకు మనం మన సోదరి, సహోదరులను (క్రీస్తులో) ప్రోత్సహించాలి. ఈ బైబిలు పఠనం అనే దానిని ఆరాధన క్రమంలో, డివోషన్‌లో ఇంకా ఇతరతరా సంఘ కార్యక్రమాలలో అనుసరించులాగున సంఘ నాయకులను కూడా ప్రోత్సహించాలి.

**Oral Bible Reading Evaluation :**

బైబిలు పైకి (Oral) చదివినపుడు ఎలా చదివారు, అంచనా బైబిలు బయటకు (Oral) చదివిన వ్యక్తి పేరు :

..........................................................................................................................

1) బైబిలు చదవడం ప్రారంభించక ముందు అతడు ఆగి ప్రేక్షకులను చూసాడా? (ఏదో ఒకటి గుండ్రం చుట్టండి).
   అవును          లేదు
2) ప్రేక్షకులు, బైబిలు కూడా కనబడులాగున అతడు బైబిలు పట్టుకున్నాడా?
   అవును          లేదు
3) ఆతని గొంతు
   చాలా బిగ్గరగా ఉంది          సమానంగా ఉంది          చాలా నెమ్మదిగా ఉంది.
4) ఆతడు ఏ మాటలనైనా తప్పుగా పలికాడా (Mis Pronounce ?
   అవును          లేదు
5) ఆతడు భయపడుతున్నట్టు కనబడ్డాడా? లేక కదలికతో ప్రేక్షకులను చెదరగొట్టాడా?
   అవును          లేదు

6) ఆతడు తాను చదువుతున్న భాగాన్ని అర్ధం చేసుకున్నట్టు అగుపించాడు.

బాగా　　కొంతమట్టుకు　　అసలు లేదు.

7) ఆతడు సరియైన పదాలనులేక Word Phrases ను వక్కాణించాడా?

అవును　　లేదు

8) ఆతడు స్పష్టంగా శక్తివంతంగా చదివాడా?

అవును　　లేదు

9) ఆతడు ఇంకా ఏవిధంగా తన విధానాన్ని మలచుకోవాలి?

**బహిరంగంగా మాట్లాడిన విధానము ఇవాల్యూయేషన్ (Evaluation) :**

వక్త పేరు : ..........................................................................................................................

1) వక్తకు తను ఎలా బయటకు రావాలో ఒక అభిప్రాయం ఉందా? (దయచేసి ఏదో ఒకటి చుట్టండి).

అవును　　లేదు

2) వక్త తను చెప్పవలసినదంతా ఎలా ఏర్పరచుకున్నాడు?

మంచిగా　　చాలా బాగా　　కొంచెం మార్చుకోవాలి

3) వక్త వీటిలో వేటిని ఉపయోగించాడు? (అవుసరమైనవి అన్ని గుండ్రం చేయి)

లేఖనాలు　　ఖచ్చితమైన Facts　　కొటేషన్స్　　ఉదాహరణలు

4) వక్త తన ఉపన్యాసాన్ని ఆసక్తికరంగా ప్రారంభించాడా?

అవును　　లేదు

5) వక్త మంచి ముగింపునిచ్చాడా?

అవును　　లేదు

6) వక్త సరియైన అవుసరమైన స్వరంతో స్పష్టతతో మాట్లాడాడా? (ఏదో ఒకటి గుండ్రం చేయి)

అవును　　మంచిగా చేసాడు　　కొంచెం వృద్ధి చెందాలి.

7) మెరుగుపడాలి అంటే ఏ విషయంలో? (అవుసరమైనవన్ని సర్కిల్ చేయి)

స్వరం　　Emphasi's

8) వక్త ఎటయిన తడబడుతున్నట్టు కనిపించాడా?

అవును　　లేదు

9) ఉపన్యాస సమయంలో వక్త ఆగిపోవడం మొదలయినవి చేసాడా?

అవును　　లేదు

10) ఉపన్యాసం నుండి దృష్టి పోకుండా తేలికగా వ్యవహరించగలిగాడా?

అవును　　లేదు

11) మైక్రోఫోన్‌ను సరిగా అమర్చుకోగలిగాడా?

అవును　　లేదు

12) ఈ ఉపన్యాసాన్ని ఇంకా బాగా మలచుకోవడానికి అతడు ఇంకా ఏమి చేయాలని నీ అభిప్రాయం.

పాఠం - 8

# పాటలు నడిపించుటను నేర్చుకొనుట

***Learning Song Leading***

బైబిలు లేకుండా ఒక సంఘాన్ని ఊహించగలవా? సాధ్యం కాదు. కదా? అదే విధంగా తమ శ్రావ్యమైన కంఠాలను దేవుని స్తుతించుటలో పైకి ఎత్తని సంఘం ఉండదు. మనం దేవుని వాక్యాన్ని భద్రం చేసికొని మన హృదయంలో దానిని మోసుకు పోతాం. అదేవిధంగా దేవుని స్తుతించుటకు మనం పాడే పాటలను కూడా పదిలం చేసుకుంటాం.

**మనం ఎందుకు పాడాలి Why we should Sing :**

దేవునిని ఆనందింపచేయడానికి పాడుతాం.

మన పాపముల కొరకు ఆయన కుమారుని శిలువపై బలిగా ఇచ్చినందుకు మన ప్రేమ గల పరలోక తండ్రికి మన కృతజ్ఞత చూపడంలో పాట ఒక సహజమైన స్పందన.

- "విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకు వారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా!" (హెబ్రీ 11:6)
- మరియు మనమాయన ఆజ్ఞలను గైకొనుచు ఆయన దృష్టికి ఇష్టమైనవి చేయుచున్నాము గనుక, మనమేమి అడిగినను అది ఆయన వలన మనకు దొరకును! (I యోహాను 3:22)
- కాబట్టి ఆయన ద్వారా మనము దేవునికి ఎల్లపుడును స్తుతి యాగము చేయుదము, ఆయన నామమును ఒప్పుకొనుచు జిహ్వాఫలము అర్పించుదము" (హెబ్రీ 13:15)

**మనము ఒకరికొకరం సహాయ పడుటకు పాడుదుము :**

పాడుట ద్వారా మన ఆత్మ ఉత్తేజపడుతుంది. మన హృదయం తాకుతుంది. మనలను పాపం ఒప్పింపచేస్తుంది. జ్ఞానం బోధిస్తుంది. మనలను సహవాసంతో బంధిస్తుంది. "సంగీతములతోను, కీర్తనలతోను ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధి చెప్పుచు కృపాసహితముగా మీ హృదయములలో దేవుని గూర్చి గానము చేయుచు సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సంమృద్ధిగా నివసింపనియ్యుడి" (కొలస్సి 3:16)

**మన హృదయంలో కలిగే ఉద్రేకాలను దేవునికి వ్యక్తపరచడానికి మనం పాడుతాము.**

- మనము ఒకరియెడల కృతజ్ఞత కలిగి ఉంటే సామాన్యంగా మనం వారికి తెలియచేస్తాము లేదా చెబుతాము.

దేవునికి మనం మన కృతజ్ఞతను తెలిపే ఒక విధము పాడుట.

- ఒకనినొకడు కీర్తనలతోను, సంగీతములతోను ఆత్మ సంబంధమైన పాటలతోను హెచ్చరించుచు, మీ హృదయములలో ప్రభువును గూర్చి పాడుచు, కీర్తించుచు" (ఎఫెసీ 5:19)

**మనకు సమస్యలున్నపుడు పాడుట మనకు ధైర్యము నిస్తుంది :**

- యేసు ప్రభువు శిలువ వేయబడుటకు ముందు పాడారు (మత్తయి 26:30). చెరసాలలో ఉండగా పౌలు, శీలలు పాటలు పాడారు (అపో.కా. 16:25). జీవితంలో మనం కష్టాలను ఎదుర్కొంటునపుడు పాటలు మనలను ఆదరిస్తాయి.

- పాడుటకు మనం ఆజ్ఞాపించబడ్డాము గనుక పాడుతాం. అంతే కాదు పాడడం ఆనందం గనుక పాడుతాం.

- నీవు దేవుని పిల్లవయినపుడు నీవు పాడకుండా ఉండలేవు. ఒకవేళ నీకు పాడాలని అనిపించకపోతుంటే నీ హృదయానికి పరమ వైద్యుని చికిత్స అవసరం. "మీలో ఎవనికైనను శ్రమ సంభవించెనా? అతడు ప్రార్ధన చేయవలెను; ఎవనికైనను సంతోషము కలిగెనా? అతడు కీర్తనలు పాడవలెను" (యాకోబు 5:13).

**వాయిద్య సంగీతానికి మారుట :**

100 సం॥లు క్రితం సంఘంలోని ప్రజలు వాయిద్య సంగీతం వైపు తిరుగుట ప్రారంభించారు. దీనికి అనేక కారణాలున్నవి. గాని చాలా మంది అలా ఎందుకు చేసారు అంటే పాడడం అనేది సరిగా లేదని భావించారు.

- ఈ సంఘాలలో అనేకమంది వాయిద్య సంగీతంతో ఆగిపోలేదు, ఇపుడు అలా కొనసాగుతున్న సంఘాలలో ప్రభువు సంఘంతో పోలికే లేదు.

- ప్రపంచమంతా కూడా ఇపుడు ఇదే ట్రెండ్ కొనసాగుతుంది. వంద సం॥ల క్రితంలాగే సంఘాలు తమ పాడుటను మెరుగుపరచుకోవడానికి వాయిద్య సంగీతం వైపు తిరుగుతున్నారు. ఈవిధంగా చేయుట వల్ల ప్రజలు వస్తారు అని చెబుతారు. ఏమైనాగాని నీవు దేవుని ఆజ్ఞను అనుసరించకుండా ప్రజలను సంఘానికి తీసుకురావడం వలన ఏ మంచి జరుగదు. ఈ ట్రెండ్ అనేది ఎంత ప్రసిద్ధి చెందినది అయినాగాని దేవుడు దానిని అంగీకరించకపోతే అది ఇంకా తప్పే.

**ముగింపు :**

దేవుడు సృష్టించిన మానవ స్వరం. అది అద్భుతమైన వాయిద్యం. క్రొత్త నిబంధన సంఘానికి దేవుడు దానిని వాడమని చెప్పారు. నీ స్వరాన్ని దేవుని స్తుతించుటకు వాడు.



# రెండవ భాగము

**పాట నడిపించు మూలాలు (Basics) :**

సంఘంలో పాటలు నడిపించే నాయకులు సరిపడ లేరు. ఇది మనందరికి తెలుసు. పాటలు నడిపే నాయుడు రాలేని సందర్భంలో ఆయన స్థానాన్ని భర్తీ చేయడానికి మనం ప్రేక్షకులలో ఈ ప్రాముఖ్యమైన స్థానం నింపుటకు వెతుకులాడుతున్నపుడు బాగా తెలుస్తుంది.

పాటలు నడిపించేవారిని కనుగొనడం కష్టమయినప్పటికి అతి తప్పనిసరి అవుసరం. పాట నాయకుడు పాటను రక్తి కట్టించగలడు. విరుగగొట్టగలడు. సంఘ ఆరాధనకు ఒక మంచి తర్ఫీదు పొందిన పాట నాయకుడు చాల ప్రాముఖ్యం. చాల మంది అభిప్రాయం ఏమంటే పాట నాయకుడు కావాలంటే వారు తలాంతుగలవారు గాని లేదా చక్కని స్వరం గలవారుగాని అయి ఉండాలని. గాని ఇది నిజం కాదు. నీవు చదవగలిగి సామాన్యంగా పాడగలిగితే, రాగం పట్టగలిగితే నీవు పాటలు నడిపించవచ్చు. అద్భుతమైన స్వరం అక్కరలేదు. ఈ పాఠంలో మనం పాట నడిపించుటలోని ప్రాథమిక విషయాలను (Basics) నేర్చుకోబోతున్నాము. పాటల నడిపింపు గురించి తెలిసికొనవలసినది ఉన్నాగాని మనం దీనిని చూస్తూ ఉన్నపుడు నీవు తెలిసి కోలేవుగాని నీవు సంగీతము యొక్క పాట నడిపింపు యొక్క మూల సూత్రాలను తెలిసికొనినపుడు వాటిని గ్రహించి పాట నడిపింపులో నీ ప్రయాణం ప్రారంభించి నీ స్థానిక సంఘం కోసం ఒక మంచి తలాంతు గల పాట నాయకుడు కాగలవు.

**స్త్రీలు Female :**

స్త్రీ, పురుషులు గల ఆరాధన క్రమములో స్త్రీలు పాటలు నడిపించుటకు లేఖనాలు అంగీకరించుట లేదనేది వాస్తవం. అయినప్పటికి పాటల నడిపింపు చేయగల స్త్రీల అవుసరం సంఘంలో ఉంది. ఒక స్త్రీల కూడిక ఒక రిట్రీట్ పెట్టినపుడు పాటలు పాడగల (నడిపించగల) స్త్రీలను కనుగొనడం చాల కష్టం అని ఎవరైనా చెబుతారు.

క్రమంగా జరిగే ఆరాధన క్రమంలో పాటలు నడిపించేవారి అవుసరం ఎంతో స్త్రీల విషయంలో కూడా అదే సమస్య. చాల సార్లు స్త్రీల కూడికలు, రిట్రీట్‌లు ప్రజలను దేవుని యొద్దకు నడిపిస్తారు. అందువల్ల పాటలు పాడే విధానం బాగుండాలి. ఈ సమావేశాలకు ప్రతిభ గల పాట నాయకుడు ఉండడం చాలా అవుసరం.

పాటల నడిపింపులోని బేసిక్స్ ఒక గ్రూప్‌లాగ నేర్చుకొనుటకు ఈ పాఠం స్త్రీలకు, పురుషులకు కూడా ఉద్దేశించబడినది. స్త్రీలు ఒక స్త్రీ అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అభ్యసించడం అవుసరం.

**సంగీత నిర్వచనాలు Musical Definitions :**

కొన్ని సంగీతం యొక్క నిర్వచనాలతో ప్రారంభించుదాం. సంగీతానికి సంబంధించిన పదాలు.

Scale స్కేల్ – ఒక ప్రత్యేకమైన విధానం ద్వారా కొన్ని వరుస నోట్స్ notes అంటారు. అవి స్థాయిలో వేరు వేరు.

Scale - a series of notes differing in Pitch according to a specific scheme (usually within an octave)

Figure - ఇక్కడ musical బొమ్మ ఉంది.

FACE - వరుసల మధ్యన గల Notes ను తెలుపుతుంది. 'FACE' and "Every Good Boy Does Fine" ఇవి నోట్స్‌ను గుర్తుంచుకొనుటకు సులువైన మార్గము.

Major Scale - మూడు, నాలుగు, ఏడు, ఎనిమిది డిగ్రీల మధ్య సగం Step గల స్కేల్.

Minor Sclae - రెండు, మూడు డిగ్రీలు మధ్య గల సగం Step, ఇంకా వేరు వేరుగాని ఐదుతో సమాన ఏర్పాట్లు.

Musical Note - a notation representing the pitch and duration of a musical sound.

Tempo - వాయిస్తున్న సంగీతం యొక్క వేగం తెలుపుతుంది. పాట నాయకుని యొక్క చేతి కదలికలు పాట యొక్క tempo ను సూచిస్తాయి.

Melody శ్రావ్యం – శబ్దాల ఏర్పాటు.

Lyrics - పాటలోని మాటలు. ఒకసారి కంటె ఎక్కువ వాడబడుతవి.

Harmony - రకరకాల ధ్వనుల కలయిక చెవులకు వినసొంపు.

Measure of Music - The metric unit between two bars as the staff; a bar. In leading singing, నీవు ఒక measure లైన్ దాటుతుంటే నీ చేయి క్రిందికి వస్తుంది. నీ చేయి ఈ measure bars క్రిందకు వచ్చినపుడల్లా నీవు సమయాన్ని సరిగానే అనుసరిస్తున్నావని గ్రహిస్తావు.

Octave - A tone of the 8th degree from a given tone.

Tone - A musical sound of definite Pitch, Consisting of several relatively simple parts called Partial tones.

Pitch Pipe - Flute = వేణువు లేదా మురళీ. పాటలో సరియైన Pitch కోసం వాడతారు.

Turning Fork - A turning fork can be complicated to use.

Measure of Time Movements :

సమర్ధవంతమైన పాట నాయకుడుగా కావాలంటే నీవు నడిపించే పాటలకు వివిధ రకములైన చేతి కదలికలను నీవు తప్పని సరిగా నేర్చుకొనాలి. 2/2 Time signature అనేది చాల సామాన్యమైన up and down కదలిక.

## పాటలు నడిపించుటకు నేర్చుకొనుట :

సరియైన Starting Note ను తెలిసికొనుటకు రెండు మార్గాలను అనుసరించి పాట నడిపింపి ప్రారంభించాలి. మొదటి పద్ధతి కీ నోట్‌ను తెలిసికొనుట. మొదటి ట్రయాంగులర్ నోట్ కోసం చూడడం తేలికైన పద్ధతి. అది కీ నోట్. తరువాత Soprano Note చూడు. ఈ నోట్‌ను నీవు గుర్తించాక నీ Pitch Pipe పైన ఏ నోట్‌ను వాయించాలో నీకు తెలుస్తుంది.

మరొక పద్ధతి ఏమంటే సామాన్యంగా First Soprano Note ను వాయించి నీ పాటను ప్రారంభించడమే. నీ Pitch Pipe ని ప్రారంభించాక నీవు ఏ నోట్ వాయిస్తున్నావో దానిని హమ్ (Hum) చేయడం ముఖ్యం. దాని వల్ల నీవు ఎక్కడ నుండి మొదలుపెడుతున్నావో సంఘం తెలిసికొంటుంది. ఆవిధంగా ప్రతి ఒక్కరు అదే నోట్ పైన ప్రారంభిస్తారు.

సంగీతాన్ని అర్థం చేసికోవడం కష్టంగా అనిపిస్తుంది. మొదటిలో గాని అది అంత కష్టం కాదు. అతి ప్రాముఖ్యమైన విషయ మేమంటే Simple is Best. అందుకే Simple 2/2 time signature పాటతో ప్రారంభించు (చేతి కదలిక తిన్నగా పైకి క్రిందికి). తరువాత కొంచెం కష్టమైన పద్ధతికి వెళ్లు. 6/8 పాటలు నీవు 2/2 time signature కి అవుసరమైతే మార్చుకోవచ్చు. అవుసరమైతే ఎక్కువ పాటలు 2/2 కి మార్చవచ్చు. పాటల నడిపింపులో చేతి కదలిక అవుసరం. ఎందుకంటే పాటని సరియైన సమయంలో ఉంచుటకు తద్వారా పాట సరిగా పాడుటకు.

సాధన ప్రారంభించడానికి ఒక Simple పాటను ఎన్నుకో. (నీ పాట ఎంపిక విషయంలో నీ ఉపాధ్యాయుని యొక్క సహాయం తప్పక తీసికో). నీ తల్లిదండ్రులు ఒక పాటను చెప్పి ఉంటే దానిని నీ ఉపాధ్యాయుడు కూడా అంగీకరించేలా చూసుకో. ఆ పాట నీ తల్లిదండ్రులకు ఇష్టమైనదై ఉండవచ్చు గాని ఆ సమయంలో అది నీకు చాల కష్టం అవ్వవచ్చు. మరొక విషయమేమంటే నీ పాట సంఘానికి తెలిసినదై ఉండాలి. నీవు ఒక్కడివే పాడనవుసరం లేదు.

నీ పాట నీవు ఎంపిక చేసికోవడం అయిపోయిన తరువాత Pitch Pipe ని ఉపయోగించి నీ Keynote ను తెలిసికో. నీ ఉపాధ్యాయుడు ఒక్కడే ఉండగా మొదటి ప్రయత్నం చేయి. నీకు అవుసరమైన సలహాలు నీ ఉపాధ్యాయుడు ఇస్తాడు. ఒకసారి నీవు బేసిక్స్ తెలిసికొనిన తరువాత అద్దం ముందు నిలువబడి సాధన చేయి. నీవు ఇష్టపడితే నీ పెంపుడు జంతువును దగ్గర ఉంచుకో. నీకు ధైర్యం వస్తే పాటను నీవు సమర్ధవంతంగా నడపగలను అనుకుంటే నీ కుటుంబస్థుల ఎదురుగా ప్రాక్టీస్ చేయి. నీవు 2/2 లేదా 6/8 time signature పాటను ధైర్యంగా నడపగలను అని నీవు సంతృప్తిపడిన తరువాత మరొకసారి సాధన అవుసరం అనుకొంటే నీ ఉపాధ్యాయుని ముందు చేయి.

ఇపుడు నీ మొట్టమొదటి పాటను నీ తరగతి సహచరుల ఎదుట నడిపించుటకు సిద్ధంగా ఉన్నావు. స్త్రీలు తమ సాధన, నడిపింపులు స్త్రీల మధ్యనే చేయాలి. నీ అభివృద్ధిని బట్టి నీవు, నీ ఉపాధ్యాయుడు సంతోషించాక ప్రేక్షకుల ఎదుట పాటను నడిపించుటకు సమయమయినది. నీ పాటను నడిపించుటకు ఆరాధన క్రమంలో, తరగతులలో ఇంకా ఇతర సందర్భాలలో అవకాశాల కొరకు ప్రయత్నించు. నీవు ధైర్యంగా ఈ పాటను నడిపించగలను అనుకొనేంత వరకు కష్టమైన పాటలను ఎంచు కోకు. ఈ సింపిల్ లెవిల్ మీద అనేక పాటలు నేర్చుకొనిన తరువాత కష్టమైన వాటికి ప్రయత్నించు.

సింపిల్ పాటలలో ఆరితేరిన తరువాత ఇంకా కష్టమైన లెవిల్ పాటలకు వెళ్లు. దీనిని గురించి ఇంకా విపులంగా చర్చించు కుందాం. గాని 3/4 మరియు 4/4 time signature 2/2 లేదా 6/8 కంటే చాల కష్టమైనవి. ఈ పాటలకు వేరే చేతి కదలిక రావాలి. Simple Method నేర్చుకొనడానికి వాడిన పద్ధతులనే వీటికి కూడా ఉపయోగించు. నీ ఉపాధ్యాయుని సహాయంతో ఒక పాటను ఎన్నుకొని నీ ఉపాధ్యాయుని ఎదురుగానే ప్రయత్నం చేయి. అతడు / ఆమె నీ పాట ఏమైనా మార్చుకొనాలి అంటే తగిన సలహాలు ఇస్తారు. ఒకసారి నీవు ప్రాధమిక మూల (Basics) విషయాలు

నేర్చుకొనిన తరువాత ఒంటరిగా అద్దం ముందు సాధన చేయి. తరువాత కుటుంబ సభ్యుల ముందు. నీవు నీ 3/4 లేదా 3/4 time signature పాటను ధైర్యంగా నడపగలను అని అనుకొనిన తరువాత నీకు మరొక సాధన అవసరం అని అనిపిస్తే నీ ఉపాధ్యాయుని ఎదుట చేయి.

ఇపుడు నీవు నీ అతికష్టమైన పాటను నీ సహచరుల ఎదుట ప్రదర్శించుటకు సిద్ధంగా ఉన్నావు. స్త్రీలు తమ సాధన, నడిపింపు స్త్రీ ప్రేక్షకుల యెదుటనే చేయాలని గుర్తుంచుకో. నీ అభివృద్ధికి నీవు, నీ ఉపాధ్యాయుడు తృప్తి పడిన తరువాత దానిని ప్రేక్షకుల యెదుట ప్రదర్శించుటకు వేళ అయింది. సంఘ ఆరాధనలలో, తరగతులలో వేరే ప్రత్యేకమైన సందర్భాలలో నీవు పాటను నడిపించుటకు అవకాశాల కోసం చూడు. ఈ పాటను నేను చక్కగా నడిపించగలను అనే ధైర్యం నీకు వచ్చే వరకు నీవు ఇంకా కష్టమైన పాటలకు వెళ్లకూడదు. అదేవిధమైన తేలికైన పాటలు అనేకమైనవి నేర్చుకొనిన తరువాత అతి కష్టమైన వాటికి వెళ్లాలి.

**ముగింపు Conclusion :**

ఈవిధంగా నీవు నీ స్కిల్స్‌ని వృద్ధి చేసుకుంటూ ఉంటే నీవు అతి సమర్ధవంతమైన పాటల నాయకుడుగా కాగలవు. అది కేవలం సరియైన పద్ధతిలో నేర్చుకోవడమే. నీ స్కిల్స్‌ని సాధన చేసి వృద్ధి చేసికోవడం. సరియైన కదలికలను త్వరలోనే నీవు గుర్తుంచుకోగలవు. ఏ పాటకైనా సరే అది ఎంత కష్టమైనది అయినా సరే, నీ సామర్ధ్యంను సంఘం ప్రశంసిస్తుంది, ఇష్టపడు తుంది. ఎందుకంటే నీవు సంఘం పాటలను, డివోషన్ పాటలను, సహవాస కూడికలను, స్త్రీల కార్యక్రమాలను ఇంకా ఇతరమైన వాటిని నడిపించగలగుతూ ఇతరులను దేవునికి ఇంకా సమీపంగా తీసుకురాగలుగుతున్నందువల్ల.



# మూడవ భాగము

**పాటల నడిపింపు టెక్నిక్స్ Techniques :**

ఇప్పటి వరకు మనము పాటల నడిపింపునకు అవుసరమైన ప్రాథమిక విషయాలను చూసాము. ఇపుడు దానిని బాగా చేయుటకు అవుసరమైన టెక్నిక్స్ చూద్దాం. పాట నాయకుడు చాల ముఖ్యుడు. ఆరాధన కార్యక్రమంలో ఆతని ప్రభావం స్పష్టంగా తెలుస్తుంది. అతడు నిన్ను నిద్రపుచ్చనైనా చేయగలడు. లేదా మన ప్రభువును ఆరాధించుటలో క్రమమైన రీతిలోనైనా ఉంచగలడు. మన పాటల ఉద్దేశ్యం దేవునిని ఆరాధించుటకు, ఒకరినొకరు హెచ్చరించుటకు అనేది గుర్తుంచుకో (ఎఫెసీ 5:19; కొలస్సీ 3:16).

**పాట ఎంపిక :**

నీవు ఒక గొప్ప పాట నాయకుడై యుండొచ్చుగాని ప్రేక్షకులకు అవగాహన లేని పాటను ఎంపిక చేసి ఉండవచ్చు. నడిపించడానికి పాటలను ఎంపిక చేసుకుంటున్నపుడు ఈ క్రింది తలంపులు మనసులో ఉంచుకొని ఎంపిక చేయి.

- మొదటి ఎంపికగా బాగా తెలిసిన బాగా ప్రసిద్ధి చెందిన పాటను ఎంచుకో, దీని ద్వారా ప్రతి ఒక్కరి గొంతులు సవరించ బడి ఆరాధన కొరకు సరియైన పంథాలోకి వస్తారు.
- ఆరాధన క్రమంలో జరుగుతున్న సందర్భం ఏమిటో అనగా అది డివోషనా? స్త్రీలకు సంబంధించా? అనే దానిని మనసులో ఉంచుకొని ఆ సందర్భానికి తగిన పాటలను ఎంచుకో.
- నీకు, నీ ప్రేక్షకులకు బాగా తెలిసిన, ఇష్టమయిన పాటలు ఎంచుకో.
- ప్రేక్షకులకు తెలియనివి, క్రొత్తవి అయిన పాటలు ఎంచుకోవడంలో జాగ్రత్తగా ఉండు.
- ఇలాంటివి సాధన సమయాలకు కేటాయిస్తే మంచిది. ఆదివారం ఆరాధన సమయంలో, సువార్త కూడికల సమయంలో బాగా తెలిసినవి ఎంచుకో.
- అన్నీ ఒకే రాగంతో ఉన్నవి ఎంచుకోవద్దు. అవి, అవి కలిగిన రాగాలు గలవాటిని ఎంచుకో.
- ఒక ప్రత్యేకమైన పాటను గురించి గాని, సామాన్యంగా వారి పాట విధానాన్ని గురించి గాని ప్రేక్షకులకు ఏమైనా సలహా ఇవ్వాలి అనుకుంటే మంచిగా చెప్పు. పాట పాడే విధానం సరిచేయాలి అంటే పాట మధ్యలో ఆపకు.

ఎందుకంటే నీవు సంగీతం నేర్పిస్తూ ఒక తరగతి గదిలో లేవు. నీవు మన ప్రభువును ఆరాధించుటకు వచ్చిన ప్రేక్షకులను నడిపిస్తున్నావు. ప్రభువుకు చెల్లించే స్తుతులు తప్పుదిద్దడానికి అది నీ స్థలం కాదు. ఎవరో పలానా రాగం ఇలా తప్పు పాడారు అంటూ చెప్పకూడదు. ప్రేక్షకులతో కఠినంగా వ్యవహరిస్తే చివరకు నీవొక్కడివే పాడుకోవాలి. ప్రేక్షకుల పట్ల కఠినంగా లేదా పరుషంగా ఉంటావు అనే పేరు తెచ్చుకోకూడదు.

❖ ప్రశ్నించే వీలున్న పాటలను ఎన్నుకోవద్దు. నీవు ఎన్నుకున్న పాటల తలంపులన్నీ వాక్యానుసారమైనవీ అని స్పష్టం చేసికో. ఎందుకంటే మన పాటల పుస్తకంలో ఉన్నంత మాత్రాన ప్రతీ పాట సరియైనది ఆరాధనకు వాడదగినవి కాకపోవచ్చు. ఒక పాట బాగుంది, గాని నీ సంఘంలో అలాంటి పాటలకు వేరేగా స్పందించే వర్గం ఉంది అని నీవు తలస్తే విమర్శలు రాకుండా, ఆ పాటను ఎంపిక చేసికోవద్దు. ఒకవేళ అలాంటివి నీవు ఎంపిక చేస్తుంటే నీవు ప్రేక్షకులు దేవునిని ఆరాధించ కుండా వారి మనసును త్రిప్పివేస్తున్నావు. ఆ పాట గురించి నీవు ఎంత ఎలా అభిప్రాయపడినా గాని అది తప్పు. ప్రభువు నందు మన సోదర, సోదరీలతో మనం మర్యాదగా ఉండాలి అని గుర్తుంచుకో.

❖ నడిపించడానికి ముందు పాటను సాధన చేయి.

### పాట ఎన్నిక, బోర్డు యొక్క ప్రయోజనం Use of Song Selection Board :

చాలా సంఘాలు పాటల బోర్డును వారి సభ్యుల సౌలభ్యం కోసం వాడుతున్నారు.

❖ తరగతి జరుగుతున్న సమయంలో పాటల సంఖ్యను బయటకు పెట్టకుండ జాగ్రత్తపడు. ఎందుకంటే దాని వల్ల తరగతి గందరగోళం అవుతుంది. ఉపాధ్యాయుడిని అగౌరవపరచినట్లు అవుతుంది.

❖ నీవు ఎన్నుకొనిన సంఖ్యను పునః పరీక్షించు.

❖ నీవు పెట్టిన సంఖ్య స్లాట్‌లో అతికిందో లేదో చూడు. పడిపోకుండా జాగ్రత్తపడు.

❖ పని అయిపోయిన తరువాత సంఖ్యలను క్రిందకు తీసి వాటి స్థానంలో తిరిగి పెట్టు.

### పోడియం వద్ద At the Podium :

మామూలుగా ఆరాధన క్రమములో నీవు పోడియం వెనుకకు వెళ్లాక మనసులో ఉంచుకొనవలసిన కొన్ని విషయాలు –

❖ వేరు వేరు పద్ధతులను ఉపయోగించి పాట సంఖ్యను రెండు సార్లు ప్రకటించు. ఉదాహరణకు – “మన తరువాత పాట సంఖ్య 134; సంఖ్య 1,3,4,”.

❖ గొణగకుండ అందరు వినగలిగేలాగ మాట్లాడు. ఆరాధన ప్రారంభం కాక ముందు ఎవరో ఒకరిని వెనుక కూర్చోమని నీవు చెబుతున్నది వినబడుతున్నదో లేదో చూడు. అందరూ నిన్ను వినగలిగే స్థాయిలో నీ స్వరాన్ని సాధన చేయి.

❖ నీవు (పోడియం వద్దకు) వేదిక వద్దకు వెళ్తున్న సమయంలో నీ వీపు ప్రేక్షకుల వైపు ఉండగా పాట సంఖ్య ప్రకటించవద్దు. నీవు వేదిక వద్దకు వెళ్లే వరకు ఆగి మైక్ వేసి ఉందో లేదో చూడు.

❖ పాట ప్రారంభించుటకు ముందు, నీవు ఏ వరుస పాడుతున్నావో ప్రకటించు. ఏ,ఏ చరణాలు పాడాలో ముందుగనే

చెప్పు. అకస్మికంగా ఆఖరి చరణంలోకి దూకేసే అలవాటు చేయకు.

- ❖ దృఢంగా ప్రారంభం నుండి పాడు. నీవు అనుచరుడివి కాదు. నాయకుడివి అని గుర్తుంచుకో. నీ స్వరం వినబడునట్లుగా నీ తల పైకెత్తి నిటారుగా నిలువబడు.
- ❖ నీ స్థాయిని అందుకోవడానికి మొదటిలో కొంచెం కష్టం అవ్వవచ్చు.
- ❖ ఆహ్లాదకరమైన పాటలు ఆనందంగా పాడాలి.
- ❖ పాటకి పాటకి మధ్య కొద్దిపాటి సమయం ఈయడం ద్వారా ప్రజలు తరువాత ఎంపిక చూసుకోగలరు. కంగారుగా ఉండ వద్దు. ఎక్కువ మంది తమ పాట పుస్తకం తిప్పారో లేదో గమనించు లేదా కాగితాలు తిప్పిన శబ్దం ఆగిందో లేదో గమనించు.
- ❖ సమయాన్ని గమనించు. దీని వల్ల ఎన్ని పాటలు, ఎన్ని చరణాలు పాడించగలవో నీకు తెలుస్తుంది. పోయిన సమయాన్ని సమకూర్చవలసిన భారం బోధకునికి అప్పగించకు.
- ❖ ప్రార్థన తరువాత పాడే పాటను ప్రార్థన ముందు ప్రకటించకు. ప్రార్థనలో ఏకీభవించక వారు పాట కోసం పుస్తకంలో తడువులాడతారు.
- ❖ ఆరాధనను బోధకునికి అప్పగించేముందు ఆహ్వాన పాటను ప్రకటించు. ప్రజలను ఆ పాటను గుర్తుంచుకోమను. దీని వల్ల బోధకుడు ముగించిన వెంటనే నీవు నీ పాట ప్రకటించవచ్చు.
- ❖ బోధకుడు ముగించగానే నీవు సిద్ధంగా ఉండి పాడు. ముందుకు వెళ్లి కూర్చో.

**పవర్ పాయింట్ వాడు Use of Power Point :**

వేదిక ముందుకు ఉన్న గోడ మీద గాని, స్క్రీన్ మీద గాని మాటలు, ప్రొజెక్టర్ ద్వారా చూపిస్తున్నారు చాలా సంఘాలు.

- ❖ చాలా వరకు ప్రేక్షకులు పుస్తకంలో ఉన్నవే తెరపైన చూస్తారు. కొన్ని సంఘాలు పాటనే చూపుతాయి గాని, సంగీత గుర్తులు చూపవు. అది పుస్తకమైన, తెర అయిన, పాట సంఖ్య ప్రకటించు. పాడవలసిన చరణాలు చెప్పు.
- ❖ పాటల గురించి, ప్రసంగం ఇచ్చుట గురించిన క్రమమును తయారుచేయుటకు వివిధ పద్ధతులున్నవి. వీటిని ఏర్పరచుటకు కొద్ది నిమిషాలు పడుతుంది. గనుక ఆరాధన ప్రారంభం కావడానికి 30 నిమిషాలు ముందు నీ పాటల లిస్ట్‌ను ఆ బాధ్యత నిర్వర్తించే వ్యక్తికి అందించు.
- ❖ పాటల పట్టీ తయారు చేయునపుడు పాట సంఖ్య, పాడవలసిన చరణం, పాట పేరు తెలుపు. దీనివల్ల ఆరాధన సాఫీగా జరిగిపోతుంది. సరియైన సిద్ధపాటు వల్ల మనం దేవునిని ఆరాధించుటలో పొరపాట్లు జరుగకుండ నియంత్రించగలం.

**చేయవలసినవి చేయకూడనివి కొన్ని A few Do's & Dont's :**

దీని కోసం నీవు పాటను నడిపించకు –

- నిన్ను నీవు కనుపరచుకోవడానికి To "Show Off"
- మనుష్యుల దృష్టిలో పడుటకు To be Seen of men
- ప్రేక్షకులను మెప్పించుటకు To Impress the audience
- అది కష్టతరమైనది గనుక, అది నడిపించడానికి పాడడానికి కష్టమైనది గనుక.

**నీవు ఇది కావద్దు Don't be :**

- పిరికి కావద్దు – కనీసం అది కనిపించకుండ ప్రయత్నించు.
- నెమ్మది అయిపోవద్దు లేక స్వరం తగ్గించేయివద్దు.
- అదే పనిగా పాటల పుస్తకం చూడవద్దు – ముందే సాధన చేయి.
- వేదిక మీద .......

**ఇవి చేయి Dos :**

- ప్రోత్సాహించు
- దరహాసం చేయి
- బయటకు పాడు
- ఒక నాయకుని స్వరంలా మాట్లాడు
- ప్రేక్షకులను నడిపించు
- సరదాగా ఉండు
- పురికొల్పేవి, ప్రోత్సహించేవి, బోధించేవి అయిన పాటలు ఎన్నుకో.
- ఉజ్జీవంతో పాడు
- నీవేమి పాడుతున్నావో అది నీవేనని చూపించు.
- నోటితో కాక హృదయంతో పాడు.

**ముగింపు Conclusion :**

ప్రతీ ఆదివారము, బుధవారములు దేవుని ప్రజలు సంఘములుగా ఆరాధన కొరకు, బైబిలు అధ్యయనము కొరకు కూడు కొంటారు. ఆరాధించి దేవునికి స్తుతులు పాడుతారు. చాల సార్లు ఆరాధన క్రమంలో పాటలు చేర్చరు; గాని ఆరాధనలో పాటలు చాల ప్రాముఖ్యమైన భాగం, నీవు ఎంపిక చేసిన పాటలలోని భావాన్ని అనుభవించుటకు నీ

ఎంపిక ద్వారా ప్రజలకు సహాయం చేయి. నీవు నీ పని సవ్యంగా చేస్తే ఆయన పిల్లల నుండి వస్తున్న ఆహ్లాదకరమైన ఆరాధన ధ్వనిని దేవుడు వింటారు. నీ పాత్ర యొక్క ప్రాధాన్యతను గుర్తించు, దాని కొరకు మంచి తర్ఫీదు పొందు. అపుడు ఒక పనిని చక్కగా చేయడం ద్వారా వచ్చే ఆత్మీయ మేలులను నీవు గ్రహిస్తావు.

## పాటల నడిపింపు అంచనా :

పాట నాయకుని పేరు : ..........................................................................................................

1) ప్రేక్షకులకు పరిచయమైన పాటనే పాట నాయకుడు ఎన్నుకున్నాడా? (ఏదో ఒకటి గుండ్రం చేయి)

   అవును      లేదు

2) అందరూ వినగలిగేలాగ పాట సంఖ్యను ప్రకటించాడా?

   బాగా చేసాడు      చాలా బాగా చేసాడు      కొంచెం ఎదగాలి.

3) వేదికపైకి వెళ్లి మైక్ వెనుకకు వెళ్లే వరకు పాట ప్రకటించుటకు ఆగాడా?

   అవును      లేదు

4) పాట ప్రారంభించడానికి ముందు పాడవలసిన చరణాలు ప్రకటించాడా?

   అవును      లేదు

5) పాట సంఖ్యను ప్రకటించడానికి రెండు విభిన్నమైన పద్ధతులు వాడాడా?

   అవును      లేదు

6) సమయాన్ని పాటించాడా? beat time?

   సరిగ్గా      అసలు లేదు      కొంచెం ఎదగాలి

7) అభివృద్ధి లేదా ఎదుగుదల కావాలి అంటే ఏ భాగంలో? (అవుసరమైన వన్నీ గుండ్రం చేయి)

   తప్పు చేతిని కదిలించాడు      కీ మీద ప్రారంభించలేదు      సమయాన్ని కరెక్ట్‌గా బీట్ చేయలేదు.

8) పాడే సమయంలో ఆమె / అతను తమ స్థానం తప్పారా?

   అవును      లేదు

9) తమ స్థానం తప్పితే తిరిగి అక్కడకు చేరాడా?

   అవును      లేదు      NA

10) ఎక్కువగా పుస్తకం చూడనవుసరం లేకుండా పాడగలిగాడా?

   అవును      లేదు

11) పాట నాయకుడు Pitch Pipe ను ఉపయోగించాడా?

   అవును      లేదు      సరిగా వాడలేదు

12) పాట నడిపింపు ఇంకా బాగా చేయాలంటే నాయకుడు దేనిని వృద్ధి చేసికోవాలి నీ ఉద్దేశ్యంలో?

పాఠం - 9

# డివోషనల్ ప్రణాళిక

***Planning A Devotional***

**ఒక డివోషన్‌ను ప్రణాళిక చేసికోవడం Devotion = Loyalty, Great Love :**

క్రైస్తవ జీవితంలో దేవుని పట్ల గొప్ప ప్రేమ (Devotion) ఒక ప్రాముఖ్యమైన అంశము. డివోషన్‌కి వచ్చేవారిలో ఎక్కువ క్రైస్తవేతరులే ఉంటారు. క్రమంగా వచ్చేవారి కంటే నియమింపబడిన ఆరాధన క్రమమునకు భయపడి ఇలాంటి వారు డివోషనల్స్‌కి వస్తారు. సంఘానికి రాకుండా ఇలాంటి వాటికి రావడం ద్వారా వారిని మనం ప్రభువు వద్దకు నడిపించుటలో ఈ డివోషన్స్ ఒక అవకాశం. అందుచే ఒక మంచి డివోషనల్‌ని తయారుచేయడానికి నేర్చుకోవడం, జరిగించడం చాల ప్రాముఖ్యమైన విషయం. సువార్త ప్రకటించిన ప్రతిసారి ఒక ఆత్మను రక్షించగలవు.

**డివోషనల్ అంటే ఏమిటి?**

డివోషన్ సమయంలో పాటలు, ప్రార్ధనలు, వాక్యం చదవడం జరుగుతుంది. అది ఉత్తేజితమైందిగా, ధ్యానపూరితంగా ఉంటుంది. సాధారణంగా బైబిల్‌లోని ఒక ముఖ్య అంశం మీద ఇది అంతా కూడా ఉత్తేజితంగా (Inspire) జరుగుతుంది.

- ❖ అది తయారుచేయబడిన దానిని బట్టి డివోషన్ ఉంటుంది. ఉదాహరణకు యౌవనస్థులు రిట్రీట్‌లో ఉన్నట్టయిన డివోషన్ ఆదివారం జరుగుతుంటే దానిలో బోధ ఉంటుంది. ప్రభు సంస్కారము ఉంటుంది.
- ❖ దేవునికి ఆరాధనను అర్పించడానికి, వ్యక్తిని దేవునికి బాగా సమీపంగా తేవడానికి మంచి ఉత్తేజాన్నిచ్చేది డివోషన్. ప్రజలను మెప్పించడానికి (Inspire చేయి) ఇది ఉపకరిస్తుంది.

**సమర్ధవంతమైన డివోషనల్‌ను రూపొందించుట :**

సమర్ధవంతమైన డివోషనల్‌ను తయారు చేయడం ప్రాముఖ్యమైంది. దాని కోసం ఈ క్రింది విషయాలు అవసరం.

- ❖ డివోషనల్ ఎక్కడ జరుగుతుంది. ఎవరెవరు వస్తున్నారు (దానిలో క్రైస్తవేతరులు కూడా వస్తారా?) అది ఎంత సేపు జరుగుతుంది అనే విషయాలను తెలిసికో.
- ❖ ఆరాధన అంతా డివోషనల్ జరుగుతుందా? లేదా? ఇది ఆరాధనలో ఒక భాగమా?
- ❖ ఆ రోజు ఇంకా ఏమేమి జరుప తలపెట్టారు?

- ❖ డివోషనల్‌లో పాల్గొనేవారు ఎవరెవరు? డివోషనల్‌లో వారి పాత్ర ఏమిటి? ఉదా: ఒక వేళ నీవు డివోషన్స్ తయారు చేయవలసి ఉంటే, నీవు పాట నాయకుని నియమించాలి. ప్రార్ధన నడిపేవారు, వాక్యోపన్యాసకుడు, బైబిల్ చదివేవారు నీవు నియమించాలి. వారికి నీవు డివోషన్స్ యొక్క 'అంశం' తెలియచేయాలి. వారు ముందుగా ఆ విషయాన్ని మనసులో ఉంచుకొని తమ తమ పనిని చక్కగా నిర్వర్తిస్తారు.

**అంశమును ఎంచుకొనుట Choosing A Theme :**

అర్ధవంతమైన సామాన్యమైన అంశమును ఎంచుకో. డివోషనల్ ఇతరులకు ఆశీర్వాదకరంగా ఉండాలి. గనుక నీ ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకొని నీ Theme ని ఎంపిక చేసికో.

- ❖ కష్టంగా ఉండే అంశాలను విడిచిపెట్టు. ఇది ఇతరులను ప్రోత్సహించి, పురికొల్పే సమయమేగాని వారిని తికమక పెట్టే సమయం కాదు.

## పాటలు, చదివే అంశాలు, మాట్లాడే అంశాలు (Theme మీద) ఎన్నుకోవడం :

- ❖ నీ గ్రూప్‌కి బాగా తెలిసిన పాటలు, థీమ్‌తో సరిపోయే పాటలు ఎంచుకో. పాడుటకు నీవు ఎంపిక చేసిన పాటలను గురించి నీ పాటల నాయకునితో మాట్లాడు. పాటల ఎంపికకు నీవు వారికి అవకాశమిస్తే వారు ప్రేక్షకులను, థీమ్‌ను మనసునందుంచుకొనులాగున జాగ్రత్తపడు.
- ❖ లేఖనాలు చదవడానికి గాను సరిగా Theme కి కలిసిపోయే వాటికోసం బైబిలు నిఘంటువు, రిఫరెన్స్ బైబిలు, టాపికల్ బైబిలు, లే ఆన్‌లైన్ బైబిలు లాంటి వాటిని ఉపయోగించు. నీవు ఇతర బైబిల్ అధ్యయనకారులను కూడా అడుగవచ్చు. గాని వారు ప్రేక్షకులను, థీమ్‌ను దృష్టిలో ఉంచుకొనాలి.
- ❖ అంశమును గురించి మీ ఉపన్యాసకునితో మాట్లాడు. దీనివల్ల ప్రసంగీకుడు ప్రేక్షకులకు ఏమి చెప్పాలనుకుంటున్నాడో నీవు తెలిసికొనగలవు.

## నీ డీవోషనల్ కొరకు ప్రోగ్రామ్‌ను తయారు చేయుట : (నమూనా ప్రోగ్రామ్ ఈ పాఠంలో ఉంది)

- ❖ ఈ ప్రోగ్రామ్ కష్టతరంగా నుండనక్కరలేదు. అది చిన్నగా, సామాన్యంగా ఉండాలి. ప్రేక్షకులు కార్యక్రమంతో పాటు దీనిని అనుసరించేలా ఉండాలి.
- ❖ నీ థీమ్‌ను ప్రస్ఫుటం చేసేలా, పాఠాన్ని కొనసాగించేలా, పూర్తిగా డివోషన్ పైనే తలంపు ఉండేలా ముగించుకోవడానికి వాక్యభాగాలు చదవడం, పాటలు, ప్రార్ధనలు, సంభాషణలు ఏర్పాటుచేయి.
- ❖ నీ డివోషన్ ఒక భాగం నుండి మరొక భాగానికి నిరాటంకంగా మారేలా చేయి.
- ❖ ఒక ఇరువై నిమిషాల డివోషనల్‌కు ఒక ఉపోద్ఘాతము, నాలుగు పాటలు, రెండు ప్రార్ధనలు, ఒక్కోటి 5 వచనాల చొప్పున 3 వాక్య భాగాలు ఏర్పరచుకో. డివోషన్ 5 లేక 10 నిమిషాల వ్యవధి మాటలుంటే నీవు పాటల సంఖ్య బైబిలు చదువుట దానిని బట్టి నిర్ణయించుకోవాలి.

## నీ డివోషన్ ప్రారంభించక ముందు :

- ❖ నీ ప్రోగ్రామ్ కొరకు ఎదురుచూస్తున్న ప్రేక్షకుల కొరకు, డివోషనల్‌కి వచ్చిన వారి కొరకు సరిపడినన్ని ప్రోగ్రామ్

కాగితాలను ముద్రించు.

❖ ప్రోగ్రామ్‌కి ముందు పాల్గొనాలనుకున్నవారు వస్తారా లేదా అని ముందుగా వారిని అడిగి తెలిసికో. రాలేకపోతుంటే క్రొత్త వారిని ఆహ్వానించు ఆ పాత్ర కోసం.

❖ ప్రోగ్రామ్‌కు ముందుగా చేరుకుంటే ఎవరైన పాల్గొనవలసినవారు రాలేకపోతుంటే తగిన ఏర్పాట్లు చేయడానికి వీలుంటుంది.

**తరగతి గది Assignments :**

ప్రతి విద్యార్థి కూడ డివోషనల్‌ను తయారు చేయుటకు వంతులు వారిగా నిర్ణయించు Theme నిర్ణయించడం, డివోషనల్‌లో పాల్గొనడం కూడా చేయాలి. తరగతి గదిలో డివోషనల్‌ను తర్ఫీదు చేయి. డివోషనల్‌ను ప్రారంభించునపుడు బాలురు, బాలికలు వేరు చేయి. బాలికలు స్త్రీ ప్రేక్షకుల ఎదుటనే తమ డివోషనల్ చేయాలి.

❖ ప్రతీ ఒక్కరు డివోషనల్ తయారుచేయడం, పాల్గొనడం అయిపోయిన తరువాత ఈ అనుభవం ద్వారా వారేమి నేర్చుకున్నారో వ్రాయమను. వారు తప్పనిసరిగా రెండు ప్రశ్నలు జవాబు చెప్పాలి. నేను దేనిని బాగా ప్లాన్ చేయగలిగాను? నా డివోషనల్ ప్లానింగ్‌ను మెరుగుపరచుకోవడానికి నేనేమి చేయాలి? Devotional Critique Form ని జత చేయి తద్వారా తాము ఎంత బాగా డివోషనల్‌ని ప్రణాళిక చేసారో తెలిసికుంటారు.

**తరగతి బయటకు తర్ఫీదును తీసికొనిపోవుట :**

❖ డివోషనల్‌ని నీవు విజయవంతంగా ప్రణాళిక చేయగలుగుతున్నపుడు తరగతి గది బయట నీ తర్ఫీదును వాడు.

❖ ఒక్కోసారి సంఘమంతటితో డివోషనల్స్‌ను ప్రణాళిక చేయి. అవకాశం వస్తే ఇతర సంఘాలతో కూడా చేయి. యౌవనస్థుల రిట్రీట్స్, బాలికలకు, స్త్రీలకు రిట్రీట్స్, సంఘమంతటితో బయటకు వెళ్లడం, ఇతర గ్రూప్‌లతో కలిసి చేయడం ఇలాంటి వన్నీ తర్ఫీదును మంచిగా వాడుకొనవచ్చు.

**ముగింపు :**

బాగా పథకం వేసి ఏర్పరచిన డివోషనల్స్ క్రైస్తవులు కాని వారికి వారి ఆత్మీయస్థాయిని గురించి కొంచెం కష్టతరంగా తలంచవచ్చు. డివోషనల్స్‌ని చేయడం నేర్చుకోవడం అనేది క్రైస్తవులను దేవునికి ఇంకా ఇంకా సమీపస్తులుగా చేస్తుంది. క్రైస్తవులు కాని వారిని దేవుని గురించి పాజిటివ్‌గా ఆలోచన చేయడానికి ముఖ్యమైనది. ఇట్టి ప్రాముఖ్యమైన దానిని సంఘంలో ఏర్పరచడానికి నీవు ఒక పాత్రగా ఉండాలని నీ లక్ష్యం చేసికో.

**Devotional Planning :**

**Devotional ప్రణాళిక :**

**నమూనా ప్రోగ్రాం :**

## నేటి యువకుల కొరకు పేతురు నుండి పాఠాలు

**ఆహ్వానము : రిక్కి గూటం**

**ప్రారంభ ప్రార్ధన : రోనీ గూటం**

**లేఖన భాగము: యోహాను 6:68**

**"సీమోను పేతురు – ప్రభువా, యెవని యొద్దకు వెళ్లుదుము? నీవే నిత్య జీవపు మాటలు గలవాడవు".**

**ప్రారంభ పాట: యేసు రత్నం**

**పాట : రాబిన్ గూటం**

**వాక్యోపదేశము: జాషువా గూటం**

**మనం పాపం చేసినపుడు క్రైస్తవులుగా ఏమి చేయాలి?**

**పాట : యేసు రత్నం**

**లేఖనము : యోహాను 13:3-9**

"తండ్రి తన చేతికి సమస్తమును అప్పగించెననియు, తాను దేవుని యొద్ద నుండి బయలుదేరి వచ్చెననియు, దేవుని యొద్దకు వెళ్లవలసి యున్నదనియు యేసు ఎరిగి, భోజన పంక్తిలో నుండి లేచి, తనపై వస్త్రము అవతల పెట్టివేసి, యొక తువాలు తీసికొని నడుమునకు కట్టుకొనెను. అంతట పళ్లెములో నీళ్లు పోసి, శిష్యుల పాదములు కడుగుటకును, తాను కట్టుకొనియున్న తువాలుతో తుడుచుటకును మొదలుపెట్టెను. ఇట్లు చేయుచు ఆయన సీమోను పేతురు నొద్దకు వచ్చినప్పుడు అతడు – ప్రభువా, నీవు నా పాదములు కడుగుదువా? అని ఆయనతో అనెను. అందుకు యేసు నేను చేయుచున్నది ఇప్పుడు నీకు తెలియదు గాని యిక మీదట తెలిసికొందువని అతనితో చెప్పగా, పేతురు – నీవెన్నడు నా పాదములు కడుగరాదని ఆయనతో అనెను. అందుకు యేసు – నేను నిన్ను కడుగని యెడల నాతో నీకు పాలు లేదనెను. సీమోను పేతురు – ప్రభువా, నా పాదములు మాత్రమేగాక నా చేతులు నా తల కూడ కడుగుమని ఆయనతో చెప్పెను".

**Closing Remarks :**

**ముగింపు మాటలు :**

**ముగింపు ప్రార్ధన :**

**Devotional Planning Evaluation Sheet :**

## ప్రణాళిక తయారుచేయువాని పేరు :

1) Planner కి ఒకే అంశముతో కొనసాగాడా? (ఒకటి గుండ్రం చుట్టండి).

అవును లేదు

2) ప్రణాళికను సవ్యంగా నడిపించి, తయారుచేయుటలో ఖచ్చితంగా ఉన్నాడా?

బాగా ఫరవాలేదు మెరుగుపడాలి.

3) Planner ఉపయోగించినది (అవుసరమైనవన్నీ గుండ్రం చేయి)

అంశం మీద ఆధారపడిన లేఖనాలు అంశం మీద ఆధారపడిన చర్చలు

సరియైన ప్రార్ధనలు ధారాళంగా సరియైన కాల నియమం

4) డివోషనల్‌కి ముందు అతడు తనతో పాల్గొనేవారిని కలిసాడా?

అవును లేదు

5) ప్రోగ్రామ్‌కి ముందే వచ్చాడా?

అవును లేదు

6) జరుగవలసిన సంగతులను స్పష్టంగ చూపే ఒక స్పష్టమైన సామాన్యమైన ప్రోగ్రామ్‌ను తయారుచేసి ప్రేక్షకులకు, పాల్గొనేవారికి సరిపడ ప్రతులు తయరుచేసాడా?

అవును చాలా బాగా కొంచెం మెరుగుపడాలి

7) మెరుగుపడాలి అంటే ఏ విషయంలో?

అంశం సందర్భ ప్రణాళిక కాలనియమము N/A

8) డివోషనల్ నుండి ప్రేక్షకులు ఏమైన నేర్చుకున్నారా?

అవును లేదు


9) డివోషనల్‌ను ప్రేక్షకులు ఇష్టపడినట్లు అనిపించిందా?

అవును లేదు

10) డివోషనల్ సమయంలో సమస్య వస్తే Planner ఎలా దానిని తీర్చగలిగాడు? (అవుసరమైన వన్నీ గుండ్రం చేయి)

సమస్యను త్వరగా సరిదిద్దాడు గందరగోళపడ్డాడు సమస్యను పట్టించుకోకుండా డివోషన్ నడిపించేసాడు

11) ఈ డివోషన్ ఇంకా బాగా చేయాలి అంటే నీ అభిప్రాయంలో Planner ఇంకా ఏమి చేసి ఉండవలసింది?



# తర్ఫీదు యొక్క ఇతర స్థలాలు

(areas)

# *Other Areas of Training*

పాఠం - 10

# చర్చ *Debate*

ప్రభువు సంఘము అనేక గొప్ప చర్చలకు నిలయము. అలెగ్జాండర్ కాంప్‌బెల్ లాంటి కొందరు అయిష్టంగానే చర్చలలోకి ప్రవేశించారు. ఒకసారి సహో. క్యాంప్‌బెల్ గురించి ఇలా చెప్పబడింది – ఆయన తొలి దినాలలో చర్చలు అనేవి దేవుని ఇష్టానికి విరుద్ధమైనవి అని తలంచేవారు. ఆయన తన మొదటి చర్చలోకి బలవంతంగా నెట్టబడ్డారు. ఆయన చర్చలలోని అతి ప్రాముఖ్యమైన వాటిని పుస్తకరూపంలో ఉంచారు. The Campbell Owen Debate అనేది క్రైస్తవ్యం మీద ఋజువు. రాబర్ట్ ఓవెన్ స్కాట్‌లేండ్‌కు చెందిన ప్రముఖ Intidel. 1829లో చర్చ సిన్‌సినాట్‌లో జరిగింది. The Campbell Farewell అనేది మరొక చర్చ. ఇది రోమన్ కేథలిక్ మతంను గురించి. అది 1837లో సిన్‌సినాట్‌లో జరిగింది. Campbell Rice Debate అనేది, Lexinton, Ky లో 1843లో జరిగింది. ఈ చర్చలో బాప్తిస్మము, మానవజాతులు, పరిశుద్ధాత్మను మున్నగున్నవి చర్చింపబడ్డాయి.

**Why Debate చర్చ ఎందుకు :**

ఒకానొకపుడు చర్చలు, సంఘంలో ప్రాముఖ్యమైనవయినట్టు ఇపుడు లేదు. అయినాగాని కొన్ని అంశాలపై చర్చించాల్సిన అవసరం ఉంది.

❖ అంశాన్ని గురించి, పాల్గొనేవారు మరింత క్షుణ్ణంగా చదవడానికి సాయపడుతుంది. యేసయ్య అన్నారు "మనుష్యుడు రొట్టె వలన మాత్రము కాదు గాని దేవుని నోట నుండి వచ్చు ప్రతి మాట వలన జీవిస్తాడని" (మత్తయి 4:4) వాక్యం చదవడం ద్వారా చర్చను కొనసాగించగలం గనుక చర్చ చదవడాన్ని ప్రోత్సహిస్తుంది.

❖ తీర్మానము యొక్క రెండు వైపుల పరిశీలించుటకు చర్చ తోడ్పడుతుంది.

❖ చర్చ పాల్గొనేవారిని "Think of their Feet" నేర్చుకోడానికి అవకాశం ఇస్తుంది. మాటల నైపుణ్యం పెంపొందించు కొనుటకు దోహదం చేస్తుంది.

❖ చక్కగా చర్చించగల వ్యక్తి ఈ క్రింది విషయాలను నేర్చుకుంటాడు.

❖ సమర్ధవంతంగా సమర్పించుటకు, వాదించుటకు సామర్థ్యం వస్తుంది.

❖ అంశంలోని అన్ని పాయింట్స్ ఎలా చదవాలనే జ్ఞానం వస్తుంది.

❖ చెప్పబడిన స్థానాన్ని ఎలా వాస్తవాలు ఋజువు చేయాలో నేర్పుతుంది.

- ❖ సరియైనదా, కాదా అనే దానిని గుర్తించు సామర్థ్యం వస్తుంది.
- ❖ తప్పుడు అభిప్రాయాలను గుర్తించే సామర్థ్యం వస్తుంది.
- ❖ సత్యమును గురించిన అభిప్రాయం, తప్పుడు విధానానికి వ్యతిరేకంగా వాదించే సామర్థ్యం కలుగుతుంది.
- ❖ ఈ కారణాల వల్ల యౌవన స్త్రీ, పురుషులు ఈ నైపుణ్యాలను (Skills) తప్పనిసరిగా నేర్చుకొనాలి.
- ❖ సత్యము కాపాడబడాలి (I పేతురు 3:15)
- ❖ ప్రతీ తప్పుడు మార్గమును మనము అసహ్యించుకొనాలి (కీర్త 119:104)
- ❖ మన విశ్వాసమును కాపాడుకొనుట కొరకు మనము పోరాడాలని బోధించబడ్డాము (I తిమో 6:12; యూదా 3)
- ❖ యేసు ప్రభువు చర్చలో ఆరితేరినవారు. పరిసయ్యులతోను, సద్దూకయులతోను ఆయన వాదించిన తరువాత, ఇలా చెప్పబడింది "ఆ దినము నుండి ఎవడును ఆయనను ఒక ప్రశ్నయు అడుగ తెగింపలేదు" (మత్తయి 22:46)
- ❖ పౌలు సువార్త పక్షమున వాదించుటకు నిర్ణయించాడు (ఫిలిప్పీ 1:7-16)
- ❖ దమస్కులోనున్న యూదులను కలవరపరచుచు గ్రీకులతో తర్కించుచు వచ్చాడు (అపొ.కా. 9:22-29)
- ❖ పౌలు ఏథెన్సులో నున్నపుడు, సమాజ మందిరములలో యూదులతోను, భక్తిపరులైన వారితోను ప్రతి దినమున సంతవీధిలో తన్ను కలిసికొను వారితోను తర్కించుచు వచ్చెను (అపొ.కా. 17:17)
- ❖ ఎఫెసులో నున్నపుడు పౌలు యూదులతో తర్కించెను (అపొ.కా. 18:19)
- ❖ తర్కము లేదా చర్చ అనేది ఆయా ఆత్మలు నమ్మకమైనవో కావో పరీక్షించుటకు ఒక మార్గము (I యోహాను 4:1; మత్తయి 7:15-16; అపొ.కా. 17:11).

### చర్చ (Debate) తప్పుడు మార్గము The Wrong Way :

చర్చను సరియైన విధానంలో కొనసాగించడం లేని కారణంగా బహుశా అది తన ప్రాతినిధ్యాన్ని కోల్పోయి ఉండవచ్చు. చర్చలో సాధారణంగా జరిగే కొన్ని తప్పు విషయాలు ఈ క్రింద ఇవ్వబడినవి.

- ❖ కఠినమైన, మంచివికాని పదాలు వాడడం.
- ❖ వ్యతిరేకంగా వాదించే వాని పైకి నీ వాదనను వ్యక్తిగతంగా మరల్చడం.
- ❖ ఒక అంశం గురించి చర్చిస్తున్నాం గాని వ్యక్తిని గురించి కాదనే విషయం మరచిపోవడం.

### సరియైన విధానంలో వాదించడం (Debate the Right Way):

వాదన అనేది సరియైన రీతిలో జరిగితే దాని వల్ల ప్రయోజనం కలుగుతుంది. చర్చలో సరిగా వాడగలిగే విధానం ఈ క్రింద ఈయబడింది.

- ❖ నీవు వాదించే అంశాన్ని గురించి మంచిగా, చెడుగా కూడా చాలా క్షుణ్ణంగా పరిశోధన చేయి.
- ❖ నీ వాదనకు చట్టబద్ధమైన బలం ఉండేలా చూడు. ఉదాహరణలు, జ్ఞానము, విజ్ఞులు అభిప్రాయాలు ఉపయోగించు.
- ❖ నీ చర్చ అనేది బైబిలు సత్యము–తప్పుపై ఆధారపడిందైతే నీ అంశాన్ని గురించిన ప్రతి బైబిలు రిఫరెన్సును చదువు.

**ముగింపు Conclusion :**

మన ప్రభువు వాదించారు, ఆయన శిష్యులు వాదించారు. పునరుద్ధరణ ఉద్యమానికి బాధ్యులైనవారు వాదించారు. వాదన అనేది సువార్త సత్యానికి మనసును తెరుస్తుంది. ప్రస్తుత సమాజంలో అవుసరమైన మార్పులను నడుపుతుంది. వాదించేవానిలో విలువైన స్కిల్స్ వృద్ధి చేస్తుంది. తద్వారా అతని జీవితకాలం వాడబడవచ్చు. ఈ రంగంలో దేవుడు నీకిచ్చిన సహజమైన తలాంతును ఉపయోగించి సమాజంలో, సంఘంలో అవుసరమైన పాత్రగా వాడబడు.

**Part 2 : Learning to Debate**

## చర్చించుటకు, నేర్చుకొనుట :

మనము ఎందుకు, చర్చించుటకు నేర్చుకొనాలో చూసాము. ఇపుడు ఏ విధంగా చర్చించాలో నేర్చుకొందాము.

Definitons :

Debate -

Resolution -

Affirmative Team -

Negative Team -

Rebuttal -

Judges -

Moderator -

Lecteron -

పాఠం - 12

# గురి ఏర్పరచుకొనుటకు నేర్చుకొనుట

***Learning to Set Goals***

గురి ఏర్పరచుకోవడం అంటే ఏమిటి? ఒక విషయాన్ని ఎలా చేయాలో లేదా ఇంకా బాగా ఎలా చేయాలో నేర్చుకోవడానికి నిర్ణయించుకోవడమే గురి. నీవు ఏదైనా ఆటను ఇపుడు ఆడే దాని కంటే ఇంకా ఎక్కువ బాగా ఆడడానికి గాను నీవు నీ సమయాన్ని దానిని ప్రాక్టీసు చేయుటకు వినియోగిస్తావు.

యేసు ప్రభువు అనేక మంచి విషయాలు చేయడానికి ఆయన శిష్యులకు బోధించారు. వారు మరల ఇతరులకు, మంచి విషయాలు చేయుటకు బోధించారు. మనము యేసుప్రభుని వెంబడించాలనుకుంటే మనం గమ్యాలు ఏర్పరచుకొనుటకు నేర్చుకొని, ఆయన మనలను చేయమని కోరుతున్న మంచి విషయాలు చేయుటకు ప్రాక్టీస్ చేయాలి.

చేయుటకు అనేక మంచి విషయాలను మీరు ఇప్పటికే నేర్చుకొన్నారు. నీవు ఒక మంచి చదువరి అయి ఉండవచ్చు. ఒక గొప్ప కళాకారి అయి ఉండవచ్చు. లేదా ఇంటి వద్ద మంచి సహకారి అయి ఉండవచ్చు. Field Book of Leadership ను ఉపయోగించి గురిని ఏర్పరచుకొనుటకు నీ టీచరు నీకు సహాయపడుతుంది. దాని ద్వారా గురిని ఏర్పరచుకొని మంచి విషయాలను చేయుటను నేర్చుకొని, చాలా కాలం క్రితం యేసు ప్రభు ఆయన శిష్యులకు మంచి చేయ నేర్పించిన విధంగా మనం కూడా చేద్దాం.

## 125 + విషయాలు చేయుటకు

ఈ Field Book of Leadership లో ఈ భాగము నీవు గురిని ఏర్పరచుకొనుటకు దాని ప్రకారం ముందుకు పోవుటకు ఏర్పరచబడినది. చేయడానికి కొన్ని విషయాల పట్టీ ఈయబడినది. గాని నీవు, నీ తల్లిదండ్రులు, నీ టీచరు కూడా ఇంకా కొన్ని విషయాలు ఈ పట్టీకి చేర్చ వలసి ఉంది.

చేయుటకు 125 + లో నీవు వృద్ధి చెందుటకు సహాయపడు ఐదు రంగాలు ఉన్నాయి.

**జ్ఞానము (Knowledge); సేవ (Service); వ్యక్తపరచుట (Communication); బాధ్యత (Responsibility); మరియు నాయకత్వము (Leadership).**

**జ్ఞానము Knowledge** – ఈ భాగములోని విషయాలను పూర్తి చేయుట ద్వారా నీవు బైబిలును నేర్చుకొని అది బోధించే దానిని ఎలా అనుసరించాలో నేర్చుకుంటావు.

**సేవ Service** – ఈ భాగములోని విషయాలను పూర్తి చేయుట ద్వారా యేసు ప్రభువు తన శిష్యుల పాదాలు

కడుగుట ద్వారా ఇతరులకు ఎలా సేవ చేసారో నీవు కూడా ఇతరులకు సేవ చేయ నేర్చుకుంటావు. ఇతరులను గురించి జాగ్రత్త తీసికొనడంలో ఉన్న ఆనందాన్ని నేర్చుకుంటావు.

**వ్యక్తపరచుట Communication** – ఈ భాగంలోని విషయాలను ముగించుట ద్వారా నీ తలంపులు, నీ స్పందనలు ఎలా వ్యక్తపరచాలో నేర్చుకుంటావు. యేసు ప్రభువు చక్కగా వ్యక్తపరచేవారు. ఆయన ఉపమానాలు చెప్పి, వాటి భావాన్ని చక్కగా వివరించేవారు.

**బాధ్యత Responsibility** – ఈ భాగంలోని విషయాలను ముగించడం ద్వారా ఇతరులు ఆధారపడగలిగే ఒక వ్యక్తిగా వుండుటకు నీవు నేర్చుకొనగలవు. యేసు ప్రభువు బాధ్యత గల వ్యక్తి. ఆయన యందు విశ్వాసముంచి, విధేయత చూపిన వారికి నిత్యజీవము నిచ్చుటకై తన ప్రాణమునిచ్చుటకు భూమికి వచ్చారు. బాధ్యత కలిగి ఉండడం అంటే నీవు చేయు పనులను నీవు నియంత్రణ కలిగి ఉండాలని అర్థం చేసికోవడం. నీవు చేసిన పనులు అవి మంచివయినా, చెడ్డవయినా వాటికి నీవు బాధ్యుడవు అని అర్థం చేసికోవడం.

**నాయకత్వం Leadership** – యేసు ప్రభువు ఎప్పటకీ గొప్ప నాయకుడు. నీవు కూడా గొప్ప నాయకుడవు కావచ్చు. నీవు యౌవనుడవు అయినంత మాత్రాన నాయకుడవు కాలేవని కాదు. ఇతరులకు దేవుని వాక్యం చదివి వినిపించుటను నీవు నేర్చు కొనవచ్చు. ఆకలితో ఉన్నవారికి ఆహారం తీసికొనిపోవచ్చు. నీ స్నేహితులు నీతో సంఘానికి వచ్చులాగున వారిని అడుగవచ్చు. ఇతరుల కొరకు నీవు చేయుటకు అనేక మంచి విషయాలున్నాయి. నీవు యేసు ప్రభుని ప్రేమిస్తున్నావని వాటి ద్వారా వారికి చూపవచ్చు. ఇతరుల కొరకు నీవు ఆ పనులు చేయుటలో నీ టీచరు నీకు సహాయపడతారు. అది నీవు ఒక నాయకుడవని తెలుపుతుంది.

## గురిని ఏర్పరచుకొనుట Goal Setting :

- ❖ నీ గురిని వ్రాసుకో లేదా నీ టీచరుగాని, తల్లి / తండ్రి గాని దానిని నీ కొరకు వ్రాయమను.
- ❖ అర్థం చేసికొనులాగున దానిని చేయి. ఎలాగంటే : ఈ రోజు నేను రోగుల యొక్క జాబితాను తయారు చేస్తాను (లేదా నా కొరకు ఎవరో ఒకరు ఆ పని చేస్తారు). నేను వారి కొరకు కార్డులు తయారు చేస్తాను.
- ❖ నీవు ప్రతిరోజు తప్పక చూచే స్థలం. ఉదా: ఇంటిలోని ఫ్రిజ్ మీదగాని, నీ గదిలో బోర్డు మీద గాని దానిని ఉంచు.
- ❖ నీ గురి విషయంలో ఏమేమి చేసావో తరగతిలో మాట్లాడుటకు ప్రతీ వారము సిద్ధముగా ఉండు.
- ❖ నీ గురిని ఏవిధంగా ముగించవచ్చో నీ టీచరు నీవు ఒక ప్లాన్ ఇవ్వగలరు.
- ❖ ఎవరో చేస్తారు అని ఎపుడు చెప్పకు. 'ఎవరో' ఎప్పుడూ రారు.
- ❖ నీ గురిని చేరుటకు ఒక నెల, ఒక రోజు నిర్ణయించుకో.
- ❖ నీ గురిని చేరుటకు ఇంకా ఎక్కువ సమయం పడితే నిరుత్సాహపడవద్దు.
- ❖ అది వ్రాయబడిన రీతిగా, నీ గురిని చేరుటకు నీకు కష్టమనిపిస్తే మార్చుకొనుటకు ఇష్టపడు.
- ❖ నీ గురిని చేరుటకు ప్రతిరోజూ పని చేయి.

# 2వ భాగము

## గురిని ఏర్పరచుకొనుట వివరణ :

లూకా 14:28 “మీలో ఎవడైనను ఒక గోపురమును కట్టింపగోరిన యెడల దానిని కొనసాగించుటకు కావలసినది తన యొద్ద ఉన్నదో లేదో అని కూర్చుండి తగులుబడి మొదట లెక్క చూచుకొనడా?”.

గురిని ఏర్పరచుకొనుట అంటే ఏమిటి? ఏది గురి కాదో మొదటిగా చూద్దాం. ఒక కోరిక అనేది గురి కాదు. నీవు పొడవుగా ఉండాలని, అందంగా, తెలివిగా ఉండాలని కోరతావు. గాని నీవు పొడవుగా, అందంగా, తెలివిగా ఉండడానికి ఏమైనా చేయగలవా? చేయలేవు. దానిని దేవుడే చేయగలరు. పొడవుగా అవ్వాలని ఆశ గల ఒక అబ్బాయి ఉన్నాడు. అతడు ప్రతీ గది ద్వారం దగ్గర ఆగి దానిపై కమ్మిని పట్టుకొని పైకి ఎగిరేవాడు. ఇలా చేయడం ద్వారా తాను పొడవు అవుతానని ఆశ పడి చేసేవాడుగాని ఏమి ప్రయోజనం లేకపోయింది. గనుక కోరిక అనేది గురి కాదు.

ఏదో మంచి జరగాలనే ఆశ కూడా గురి కాదు. ఈ సం॥ము నీ పాఠశాలలో ఒక మంచి టీచరు రావాలని నిరీక్షణ కలిగి ఉంటావు. నీవు బాస్కెట్‌బాల్ లేక సాకర్ టీమ్ చేయాలని ఆశిస్తావు. గాని ఆశ అనేది గురిని ఏర్పరచుకొనుట కాదు. ఒక వ్యక్తి తన కుమారులకు ఎపుడూ చెబుతూ ఉండేవాడు. "Hope is not a Plan" అని. గనుక ఆశ అనేది గురి కాదు.

డిక్షనరీ ప్రకారం "Goal is the purpose for which an action is started". నీవు ఒక గురి వైపు ఒక బాణం సంధిస్తే అపుడు నీ ఉద్దేశ్యం లేదా నీ గురి గమ్యాన్ని చేధించడమే. నీవు బాణం వేయడం అనేది చర్య.

నీవు ఇంకా యౌవనుడుగా ఉన్నపుడు గురిని ఏర్పరచుకొనుటకు నేర్చుకోవడం మంచిది. నీవు ఒక గొప్ప నాయకుడు కావాలనుకుంటే నీవు గురిని ఏర్పరచుకొని దాని ప్రకారం అనుసరించాలి. ఎంత పెందలకడ అయితే అంత మంచిది.

కనుక గమ్యాలు ఏర్పరచుకొనడం అవుసరం అని తెలిసికొన్నావు. ఎలా ఏర్పరచుకొనాలో నేర్చుకోవాలి. దీని విషయమై లూకా 14వ అధ్యాయం నుండి ఆలోచన చేద్దాం. ఇక్కడే మన theme Verse ఉంది. నీవు లూకా 14:25-33 వరకు చదివితే యేసు ప్రభువుకు గురిని ఏర్పరచుకోవడంలో నమ్మిక ఉందని నీవు చెప్పగలవు. గనుక మనం ఈ వచనాలను చదివి దాని నుండి ఏమి నేర్చుకొనగలమో చూద్దాం.

“బహు జన సమూహములు ఆయనతో కూడా వెళ్లుచున్నపుడు ఆయన వారి తట్టు తిరిగి ఎవడైనను నా యొద్దకు వచ్చి తన తండ్రిని, తల్లిని, భార్యను, పిల్లలను, అన్నదమ్ములను, అక్క చెల్లెంద్రను, తన ప్రాణమును సహా ద్వేషింపకుంటే వాడు నా శిష్యుడు కానేరడు. మరియు ఎవడైనను తన సిలువను మోసికొని నన్ను వెంబడింపని యెడల వాడు నా శిష్యుడు కానేరడు. మీలో ఎవడైనను ఒక గోపురము కట్టింపగోరిన యెడల దానిని కొనసాగించుటకు కావలసినది తన యొద్ద ఉన్నదో లేదో అని కూర్చుండి తగులుబడి మొదట లెక్కచూచుకొనడా? చూచుకొనని యెడల అతడు దాని పునాది వేసి ఒక వేళ దానిని కొనసాగింప లేకపోయినందున చూచువారందరు ఈ మనుష్యుడు కట్ట మొదలుపెట్టెను గాని కొనసాగింప లేకపోయెనని అతని చూచి యెగతాళి చేయసాగుదురు. మరియు ఏ రాజైనను మరియొక రాజుతో యుద్ధము చేయబోవునపుడు తన మీదకి ఇరువది వేల మందితో వచ్చువానిని పదివేల మందితో ఎదిరింప శక్తి తనకు కలదో లేదో అని కూర్చుండి మొదట ఆలోచించడా? శక్తి లేని యెడల అతడింకను దూరమున ఉన్నపుడే రాయబారము

పంపి సమాధానము చేసికొన చూచును గదా! ఆ ప్రకారమే మీలో తనకు కలిగినదంతయు విడిచిపెట్టనివాడు నా శిష్యుడు కానేరడు!

ఇది అర్థం చేసికొనులాగున ఒకో వచనం విడదీయుదాం. 25వ వచనంలో ఒక పెద్ద జనసమూహం యేసు ప్రభువును వెంబడిస్తున్నట్టు చూసాం. ప్రముఖులైన వారిని సమూహం వెంబడిస్తుంది కదా! ఇక్కడ అలాగే జరుగుతుంది. యేసు ప్రభువు చేసిన అద్భుతాలను గురించి ప్రజలు విన్నారు. వారు ఒక అద్భుతం చూడాలని ప్రజలు ఆశించరా?

వీరిలో కొందరు నిజముగా యేసు ప్రభువు నందు విశ్వాసముంచారు. కొందరు ఉంచలేదు. యేసు ప్రభు వారి వైపు తిరిగి ఇలా చెప్పారు "ఎవడైనను నా యొద్దకు వచ్చి తన తండ్రిని, తల్లిని, భార్యను, పిల్లలను, అన్నదమ్ములను, అక్క చెల్లెంద్రను, తన ప్రాణమును సహా ద్వేషింపకుంటే వాడు నా శిష్యుడు కానేరడు. మరియు ఎవడైనను తన సిలువను మోసికొని నన్ను వెంబడింపని యెడల వాడు నా శిష్యుడు కానేరడు". ఇది ఏదో విషయం గమనించు.

వారు తమ కుటుంబాలను అసహ్యించుకొనాలని యేసు ప్రభు అసలు ఉద్దేశ్యం కాదు. ఆయన ఉద్దేశ్యమేమంటే వారు ఏం చేస్తున్నారో దానిని గురించి వారు ఆలోచన చేయాలి అని. ఆయన శిలువపైన ఘోర మరణం చెందబోతున్నారని యేసు ప్రభునకు తెలుసు. ఆయనను గురించి తన అనుచరులు అనేక కష్టాలు అనుభవించాలని చివరకు చంపబడవచ్చునని తెలుసు. వారు గనుక ఆయనను చివరి వరకు అనగా చంపబడవలసి వచ్చినా గాని వెంబడించగలిగితే వారు తమ తమ కుటుంబాలను ప్రేమించిన దాని కంటే ఎక్కువగా తనను ప్రేమించవలసి ఉంటుందని ఆయనకు తెలుసు.

తమ సిలువనెత్తుకొనడం అనడంలో అది ఆయన ఉద్దేశ్యం. అది సమర్పణతో కూడినది. తనను వెంబడించడం అంత తేలిక కాదని వారు తెలిసికొనవలెనని యేసు ప్రభు అభిప్రాయం. అద్భుతాలు చూడడం కంటె, మృతుడైనవాడు తిరిగి లేవడం కంటే లేదా కొన్ని చేపల నుండి కొన్ని రొట్టెల నుండి 5000 మందిని తృప్తిపరచినదాని కంటే ఎక్కువైనది. బహుశ వారిలో చాలా మందికి ఇది సరదాగా ఉండవచ్చు లేదా భోజనం కోసం కావచ్చు. ఆయన కోసం మరణించడానికి వారికి తలంపు లేదు. అందుకే వారిని ఆలోచించుకోమన్నారు.

ఆయన వారికి ఇంకా ఇలా చెప్పారు "మీలో ఎవడైనను ఒక గోపురము కట్టింపగోరిన యెడల దానిని కొనసాగించుటకు కావలసినది తన యొద్ద ఉన్నదో లేదో అని కూర్చుండి తగులుబడి మొదట లెక్క చూచుకొనడా? చూచుకొనని యెడల అతడు దాని పునాది వేసి, ఒక వేళ దానిని కొనసాగింప లేకపోయినందున, చూచువారందరు – ఈ మనుష్యుడు కట్టమొదలుపెట్టెను గాని కొనసాగింప లేకపోయెనని అతని చూచి ఎగతాళి చేయసాగుదురు" (లూకా 14:28,29,30). గురిని నిర్ణయించుకొనే దానిని గురించి యేసు ప్రభువు వారికి బోధిస్తున్నారు.

వారు నిర్ణయించుకొనే ముందు దాని ఖరీదు లేదా ఖర్చును గురించి ముందుగా ఆలోచన చేయాలని ఆయన ఉద్దేశ్యం. సగమే కట్టబడిన ఇంటిని నీవు ఎపుడైనా చూసావా? అలాంటివి ఉంటే దారినపోయే వారికి అది వింతగా అనిపిస్తుంది గానీ ఆ భవనాన్ని పూర్తి చేయలేకపోయిన వ్యక్తికి అది బాధాకరంగా ఉంటుంది.

గనుక గురి అనేది "The purpose for which an action is started" . దేనికొరకైతే చర్య ప్రారంభించబడిందో దాని ఉద్దేశ్యమే గురి.

మనము గురి నిర్ణయించుకోవడానికి ముందుగా కొన్ని విషయాలను గురించి ఆలోచన చేద్దాం. మొదటిగా ఆలోచించవలసిన ప్రాముఖ్యమైన విషయము నీ వయస్సు. ఎదిగిన వ్యక్తిగా నీ తండ్రి గురి లేదా గమ్యాలు వయసులో నున్న నీ గమ్యాల కంటే తేడాగా ఉంటవి. నీవు చేయదగిన వాటిపై ఆధారపడి నీ గురి ఉండాలి.

ఉదాహరణకు చదవడం రాని నాలుగు సంవత్సరాల బాలుడు బైబిలును ఒక సంవత్సరంలో పూర్తి చేయాలని గురి పెట్టుకోవడం హాస్యాస్పదంగా ఉంటుంది. అతడు సరిగా చదవలేడు. అయినా అలాంటి గురి పెట్టుకోవడం మంచిది కాదు. పదవ తరగతి వారు తేలికగా సంవత్సరంలో బైబిలును పూర్తి చేయగలడు. గనుక అది గురి పెట్టుకోవడం పదవ తరగతి వాడికి సరయైన విధానం.

Field Book of Leadership యొక్క ఉద్దేశ్యము నీవు మంచి బైబిలు విద్యార్థి అవుటకు, క్రీస్తు ప్రభునకు, ఇతరులకు నీవు సేవ చేయాలి అని. నీవు గురిని ఏర్పరచుకొనుటలో నీకు సహాయపడాలి అని. నీ గురిని నిర్ణయించుకొనుటకు ఆ ఆది సిద్ధాంతాలు అనుసరించవచ్చు. నీవు ఒక మంచి సాకర్ ఆటగాడివి కావచ్చు. నీ పాఠశాలలో మంచి విద్యార్థివి కావచ్చు. ఇంకా నీవు పని చేసే ఏ రంగంలోనయినా మంచిగా రాణించవచ్చు. ఈ క్రింది విధంగా నీ గురి నిర్ణయాలు తీసుకో.

**రూల్ – 1 :**

నీ గమ్యాలు నీకు అందుబాటులో ఉండేవే ఏర్పరచుకోవాలి. 4 సం॥ల బాలుడు బైబిలు పఠనం అంశం గుర్తుంచుకో. అది జరిగే పని కాదు.

**రూల్ – 2 :**

నీ గురిని, నీ మనసును రేపే స్థలంలో ఉంచుకో. నీ జ్ఞాపకాన్ని రేపే స్థలంలో ఉంచు. చాలా మంది యౌవనులకు నీ పడక గదిలోని అద్దం లేదా నీ రిఫ్రిజిరేటర్ తలుపుపై మంచి స్థలం. నీవు నీ గురిని ప్రతిరోజూ చూచే విధంగా జాగ్రత్తపడు.

**రూల్ – 3 :**

కొద్ది కాలంలోనే నీ గురిని చేరుకొనే వ్యవధి పెట్టుకో. నీ గురిని సాధించుటకు 5,10 సం॥లు కాలం పట్టే సమయవస్తాది గాని ప్రస్తుతానికి నీ గురి మాత్రం ఈ వారం, ఈ నెల, వచ్చే నెల, ఆరు నెలలో, ఒక సంవత్సరంలో అని ఉండాలి.

**రూల్ – 4 :**

నీ గురితో కొనసాగులాగున ఒక చార్ట్ తయారుచేసుకో. సృజనాత్మకంగా నీ చార్ట్‌ను తయారుచేసికొని అందరు దానిని చూసి నీతో దానిని చర్చించగలిగేలా ఉండే స్థలంలో ఉంచు.

**రూల్ – 5 :**

నీ గోల్స్‌ను ఏర్పరచుకొని వాటిని ఖచ్చితంగా పాటించు. కొందరు గోల్స్‌ను గురించి, అవి ఎంత ప్రాముఖ్యమైనవో ననే దానిని గురించి అసలు ఆలోచన చేయరు. నీవు సరియైన గోల్‌ను ఏర్పరచుకుంటే నీ వ్యక్తిగత జీవితంలో ఎంతో సాధించగలవు. అంతే కాదు. ప్రభువు కొరకు కూడా బాగా పనిచేయగలవు. వాటిని ఏర్పరచుకో. వాటిని అనుసరించుటకు కట్టుబడి ఉండు.

**ముగింపు Conclusion :**

గురిని చూడకుండ ఎవరు కూడా గోల్‌ను కొట్టలేరు. నీవు కూడా అలాంటిది చేయలేవు. అయినప్పటికి నీవు సరియైన

విధానంలో గురిని ఏర్పరచుకొనుటను నేర్చుకొనినట్లయిన, ఇది నిన్ను సాంఘికంగా, వైజ్ఞానికంగా, ఆత్మీయంగా నీ జీవితంలో ఇది నిన్ను ఎంత దూరం తీసుకుపోతుందో నీవు ఆశ్చర్యపోతావు. వెళ్లి అట్టి గమ్యాలను ఏర్పరచుకో. Go Set Those Goals.

## నా వ్యక్తిగత గోల్ ప్లానింగ్ గైడ్ My Personal Goal Planning Guide :

1) నేను పూర్తి చేయుటకు నిర్ణయించుకొనినది ఇది :

2) పైన చెప్పబడిన గురిని నేను ఈ విధంగా పూర్తిచేయుదును :

3) పైన చెప్పబడిన గురిని సాధించే తేదీ ఇది :

4) పైన చెప్పబడిన గురిని సాధించుటలో నేను కొన్ని సవాళ్లు, సమస్యలు, ఆటంకాలు ఎదురొన్నవచ్చు.

5) నా గురిని చేరుటలో ఉపయోగపడే కొన్ని ఆధారాలు, నేను గుర్తుంచుకొని వాటిని ఉపయోగించగలవి :

పాఠం - 13

# బైబిలు చరిత్ర

| కాలము Period | నిడివి (Length), ముఖ్యమైన వ్యక్తి | ప్రతీ కాలము వాక్య భాగము |
|---|---|---|
| జలప్రళయ పూర్వము<br>సృష్టి ఆది నుండి ప్రళయం వరకు | 16,56 సం॥లు<br>ఆదాము | ఆదికాం<br>1-5 అ॥లు |
| జలప్రళయం తరువాత<br>ప్రళయం నుండి అబ్రహాము పిలుపు వరకు | 427 సం॥లు<br>నోవహు | ఆదికాం<br>6-11 |
| పితరుల కాలం – అబ్రహాము పిలుపు నుండి<br>ఐగుప్తు దాసత్వం వరకు | 215 సం॥లు<br>అబ్రహాము | ఆదికాం<br>12-45 |
| ఐగుప్తునకు రాక నుండి నిర్గమము వరకు<br>ఐగుప్తు దాసత్వము | 215 సం॥లు<br>యోసేపు | ఆదికా 42 నుండి<br>నిర్గమ 11 వరకు |
| నిర్గమము నుండి యోర్దాను దాటు వరకు<br>అరణ్యములో తిరుగులాడుట | 40 సం॥లు<br>మోషే | నిర్గమ 12 నుండి<br>ద్వితి 34 వరకు |
| కనానును జయించి యోర్దానును దాటిన నాటి నుండి<br>ఇశ్రాయేలు న్యాయాధిపతుల వరకు | 51 సం॥లు<br>యెహోషువ | యెహోషువ<br>1-24 |
| న్యాయాధిపతుల ఆరంభం నుండి రాజ్యము వరకు<br>ఇశ్రాయేలు న్యాయాధిపతులు | 305 సం॥లు<br>సమూయేలు | న్యాయాధిపతులు 1 నుండి<br>I సమూయేలు 8 వరకు |
| ప్రారంభం నుండి విభజన వరకు సంయుక్త<br>రాజ్యము | 120 సం॥లు<br>దావీదు | I సమూ 9 నుండి<br>I రాజు 11 వరకు |
| విభజన నుండి ఇశ్రాయేలు పతనం వరకు<br>విడిపోయిన రాజ్యము | 253 సం॥లు<br>ఏలియా | I రాజు 12 నుండి<br>II రాజులు 20 వరకు |
| ఇశ్రాయేలు పతనం నుండి యూదా పతనం వరకు<br>యూదా రాజ్యము | 135 సం॥లు<br>యోషియా | II రాజులు<br>21-25 |
| యూదా పతనం నుండి యెరూషలేమునకు<br>తిరిగి వచ్చు వరకు | 50 సం॥లు<br>దానియేలు | II రాజులు 25:8-21<br>దానియేలు 1-8 |
| యూదులు తిరిగి రాక నుండి పాత నిబంధన<br>అంతం వరకు యూదుల పునరుద్ధరణ | 92 సం॥లు<br>ఎజ్రా | ఎజ్రా, నెహెమ్యా, హగ్గయి,<br>జకర్యా గ్రంథాలు |
| పాత నిబంధన ముగింపు నుండి నూతన నిబంధన<br>ప్రారంభం వరకు – రెండు నిబంధనల మధ్య కాలం | 400 సం॥లు<br>యూదాన్, మెకాబియస్ | చారిత్రక ఆధారం మాత్రం<br>వాక్య భాగం లేదు. |
| జననం నుండి ఆరోహణం వరకు<br>క్రీస్తు ప్రభు జీవితం | 34 సం॥లు<br>యేసు ప్రభు | మత్తయి, మార్కు, లూకా,<br>యోహాను సువార్తలు |
| ఆరోహణం నుండి క్రొత్త నిబంధన<br>చరిత్ర ముగింపు వరకు సంఘము | 70 సం॥లు<br>పౌలు | అపొస్తులుల కార్యాలు,<br>ప్రకటన గ్రంథం |

పాఠం - 14

# సంఘ చరిత్ర ఔట్ లైన్

***Outline of Church History***

(**ఉపాధ్యాయులకు ఒక మాట :** ఈ క్రింది ఇవ్వబడిన విషయాలు కేవలం Out LIne గనుక, దీనికి సంబంధించిన ఇతర విషయాలను కూడా చూడడం వలన సహాయకారిగా ఉంటుంది.)

**ఉద్దేశ్యము :** మనము ఎలాగు (How)?, మనము ఎందుకు (Why)?, మనము ఏమిటి (What)? అనేవి విద్యార్థి అర్థం చేసికొని వృద్ధి చెందుటకు.

**పద్ధతి :** విద్యార్థి తప్పక నేర్చుకొనవలసింది : 1) మొదటి శతాబ్దము సంఘము యొక్క గుణ లక్షణాలు (Characterstics). 2) సిద్ధాంతాల నుండి విడిపోవడం. 3) బైబిలు ఒక్కటినే వాడడం యొక్క ప్రాధాన్యతను చూపే లేఖనాలు. 4) పునరుద్ధరణ నాయకుల యొక్క పని, ఉద్దేశ్యము.

## I. సంఘమునకు క్రొత్త నిబంధన విధానము :

**A. స్థాపకుడు (Founder) – మత్తయి 16:18**

**B. ప్రారంభము (Beginning) – అపొస్తుల కార్యములు 2**

**C. ఒకడు క్రైస్తవుడు ఎలా కాగలడు? తద్వారా సభ్యుడు ఎలా కాగలడు?**

**D. ఆర్గనైజేషన్ (Organisation)**

1. ఒకో సంఘము స్వాతంత్ర్యమైంది (క్రైస్తవ గుంపు).
2. ప్రతి సంఘము పెద్దలు (Elders), పరిచారికలు (Deacons) I తిమో 3:1–7
    - a) పెద్దల పని – అపొ॥కా॥లు 20:28
    - b) పరిచారికుల పని (Deacons) సహాయపడుటకు, సేవ చేయుట I తిమో 3:8–10

**E. ఆరాధన (Worship)**

1. పాటలు – ఎఫెసి 5:19
2. ప్రార్ధనలు – అపొ॥కా 12:5

3. ఇచ్చుట – I కొరింథు 6:12

4. ప్రభువు రాత్రి భోజనం – అపొ॥కా 20:7, I కొరింథు 11

5. పఠనము – అపొ॥కా 20:7

## II. పద్ధతి నుండి వేరుపడుట (Departures from the Pattern) :

### A. మొదటిగా వేరుపడడం అనేది Organisation లోనే

1. క్రీ॥శ॥ 150 నాటికి సంఘంలోని ఒక పెద్ద మిగిలినవారి కంటె ఎక్కువ అధికారం చెలాయించడం ప్రారంభమైంది. అలాంటి వారిని "బిషప్"లు అన్నారు.
2. క్రమేపి ఇతరసంఘాల "బిషప్" లందరు కలిసికొని సంఘాలకు విధి విధానాలు రూపొందించారు.
3. 4వ శతాబ్దం నాటికి, స్థానిక నాయకుల కంటె బిషప్‌లకే ఎక్కువ అధికారం ఉంది.
4. క్రీ॥శ॥ 606 నాటికి రోమ్ బిషప్ సంఘానికి (నాయకుడు) శిరస్సు అయ్యాడు. రోమన్ కాథలిక్ సంఘం ప్రారంభమైన కాలం ఇది.

### B. సిద్ధాంతాలు విస్తరించడం Doctional Developments :

1. 3వ శతాబ్దంలో ఆది పాపము అనే సిద్ధాంతము కొద్ది మంది మాత్రమే (Advocate) చేసారు.
2. దీని నుండి పసి పిల్లల బాప్తిస్మము 3వ శతాబ్దం మధ్యలో వచ్చింది.
3. ఇదే సమయంలో ముంచడం బాప్తిస్మము బదులు చిలకరింపు బాప్తిస్మము కూడా ఆచరణలో ఉంది.
4. 325లో ఈస్టరు అధికారపూర్వకంగా అంగీకరించబడింది.
5. 4వ శతాబ్దంలో పాటలకు క్వయిర్‌లు వాడుకలో ఉన్నాయి.
6. చాలా సంఘాల నాయకులు వ్యతిరేకిస్తున్నా గాని 5వ శతాబ్దంలో Mechanical Music ప్రారంభమైంది.

## III. సంస్కరణ (The Reformation) :

### A. మార్టిన్ లూథర్ అనేక సంస్కరణలకు పేరుపొందినవాడు.

**ఈ వ్యక్తులు సంఘం యొక్క చెడు అలవాట్లను ఖండితంగా వ్యతిరేకించి వాటిని సంస్కరించుటకు పూనుకున్నారు.**

1. రోమన్ కాథోలిక్‌ను వ్యతిరేకించి వారు బోధిస్తున్నట్టు రక్షణ క్రియల వల్ల కాదు గాని, రక్షణ విశ్వాసం ద్వారా కలుగుతుంది అని లూథర్ వక్కాణించాడు.
2. ప్రతి విశ్వాసి యొక్క యాజకత్వము, లేఖనముల యొక్క ఔన్నత్యము, వ్యక్తిగత అనువాద హక్కు అను వాటిని అతడు వక్కాణించాడు.

**B.** **అతని కృషి వలే లూథరన్ సంఘం ఏర్పడింది. వారు కేల్విన్ఇజమ్‌ను నమ్ముతారు. (Total depravity, Predestination, unconditional election, limited atonement and impossibility of apostasy).**

**C.** **హెన్రి 8th పోప్‌పై తిరుగబడడం ద్వారా 1534లో The Church of England ప్రారంభమైంది. పోప్‌ను గుర్తించడం మినహా మిగిలిన విషయాలన్నిటిలో అది రోమన్ కాథోలిక్ సిద్ధాంతాలు, ఆచారాలనే అనుసరించింది.**

**D.** **1572లో ఇంగ్లాండ్‌లో ప్రెస్ బిటేరియన్ సంఘం ప్రారంభమైంది. వారు కాల్విన్ఇజమ్‌ను అంగీకరించారు గాని Church of England అది సత్యాన్ని తిరస్కరించారు.**

**E.** **1641 నాటికి బాప్టిస్టులు ఏర్పడ్డారు.**

1. వారు బాప్తిస్మమును వక్కాణించారు.

2. వారు కాల్విన్ఇజమ్‌కు కు, "Free Will" కు మధ్య విడిపోయారు.

**F.** **జాన్ వెస్లి, చార్లెస్ వెస్లీల కృషి వల్ల మెథడిస్ట్‌లు వచ్చారు. వారు Church of England లోని నులివెచ్చని స్థితిని వ్యతిరేకించారు.**

1. వారు Church of England యొక్క సేవకులను ఆర్డైన్ చేసే హక్కును వ్యతిరేకించినాగాని ఆ సంఘంలోని అనేక విషయాలను అనుసరించారు.

2. వెస్లీలు Church of England ను విడిచిపెట్టలేదు.

**G.** **పరిశుద్ధత (Holines) లేదా పెంతుకోస్తు ఉద్యమము 1900 మొదటి దశలో ప్రారంభమయింది.**

## IV. పునరుద్ధరణ (The Restoration) :

**A.** **ఈ దేశానికి మొదటిగా వచ్చి స్థిరపడినవారు, వారితో పాటు వారి వివిధ మతాలను తీసుకువచ్చారు.**

**B.** **దేవుడు మత విభేదాల వల్ల ఆనందించరు అని దేశము యొక్క వేరు వేరు ప్రాంతాలలోని వేరు వేరు వ్యక్తులు తెలిపారు. బైబిలును బాగా అధ్యయనం చేసిన తరువాత మానవకల్పితమైన సిద్ధాంతాలను, పేర్లను, జాతులను వదిలి వేసి బైబిలు ద్వారా మాత్రమే నడిపింపబడాలని నిర్ణయించారు.**

**C.** 19వ శతాబ్ది ప్రారంభంలో ఈ ఉద్యమము బాగా ప్రసిద్ధి చెంది గొప్ప మతపరమైన ఉజ్జీవమును తెచ్చింది.

**D.** **ఈ దినాలలో క్రీస్తు సంఘాలు కొనసాగుతున్నవి అంటే కేవలం బైబిలుకు ప్రాముఖ్యత ఇయ్యడం వల్లనే. మొదటి శతాబ్దంలో బోధించిన బోధనే చెప్పుట మన ఉద్దేశ్యము. తద్వారా ప్రజలను క్రైస్తవులను చేయుటయే.**

**E.** **మత శాఖలు కాకుండా ఉండడం అంటే బైబిలు ఏమి చెబుతుందో దాని ద్వారా నడిపింపబడడమేగాని సంఘం బోధించే దానిపైకాదు.**

1. వేరు వేరు విత్తనాలు చల్లినపుడు ఏమి వస్తుందో లూకా 8:11ని చర్చించు.

2. విత్తనం ఏంటో చర్చించు.

పాఠం - 15

# క్రొత్త నిబంధనలో క్రీస్తు ప్రభువు - ఆయన సంఘము

***Christ and His Church in the New Testament***

క్రైస్తవునికి క్రీస్తు ప్రభువు. ఆయన సంఘమును గురించి అర్థం చేసికొనడం చాలా ప్రాముఖ్యం. చాలాసార్లు బాప్తిస్మము తీసికొనినవారు (క్రీస్తులోనికి) వారు ఎందుకు బాప్తిస్మము తీసికొన్నారో తెలియని స్థితిలో ఉంటారు.

ప్రభువు యొక్క శరీరములో సభ్యుడుగా ఉండుడమంటే ఏమిటో అర్థం చేసికొనుటకు ఈ పాఠం సహాయపడుతుంది.

"మీరు విశ్వాసము గలవారైయున్నారో లేదో మిమ్మును మీరే శోధించుకొని చూచుకొనుడి; మిమ్మును మీరే పరీక్షించుకొనుడి. మీరు భ్రష్టులు కాని యెడల యేసుక్రీస్తు మీలో నున్నాడని మిమ్మును గూర్చి మీరే యెరుగరా?" ............ మీరు అనర్హులు (II కొరిం 13:5).

**బైబిలులో సంఘము**

## వ్యవస్థాపకుడు - క్రీస్తు ప్రభువు

- ❖ ఆయన కొనుక్కున్న వ్యక్తి (అపొ॥కా॥ 20:28)
- ❖ ఆయన నిర్మాణకుడు (మత్తయి 16:18)
- ❖ ఆయన శిరస్సు (ఎఫెసి 5:23)
- ❖ ఆయన ధర్మశాస్త్రాన్నిచ్చినవారు ( ? )
- ❖ ఆయన రక్షకుడు (ఎఫెసి 5:23-27)

**నీ సంఘము యొక్క పునాది క్రీస్తుప్రభులోనా లేక మానవునిలోనా?**

## పుట్టుక : -33 క్రీ॥శ॥ యెరుషలేములో

- ❖ సంఘ నిర్మాణకుని, తనలో బంధించాలని, పాతాళము ప్రయత్నించి (Hades) విఫలమైన తరువాత (మత్తయి 16:18; అపోకా 2:31)
- ❖ అపొస్తులులు జీవించయుండగా (మార్కు 9:1)

- పరిశుద్ధాత్మ దేవుడు, శక్తి వచ్చినపుడు (మార్కు 9:1) (అపోకా 1:8; 2:1-4)
- దేవుని వాక్యము యెరూషలేమునకు బయలు వెళ్లినపుడు (యెష 2:2,3; లూకా 24:49)
- రక్షింపబడినవారు సంఘమునకు చేర్చబడినపుడు (అపొ॥కా 2:47)

**మీ సంఘము పెంతుకోస్తు దినాన యెరూషలేములో స్థాపింపబడిందా? క్రీ॥శ॥ 33లో స్థాపించబడిందా?**

**పదవులు (Designation by Apolostic Authority)**

**అపొస్తులుల అధికారంతో పదవులు :**

**క్రీస్తు ప్రభువు ఇలా పిలిచారు :**

- నా సంఘము (మత్త 16:18)
- నా రాజ్యము (లూకా 22:29-30; యోహా 18:36)
- పరలోక రాజ్యము (మత్త 16:19; కొలస్స 1:13)
- దేవుని రాజ్యము (యోహా 3:5; లూకా 22:16)

**మీ సంఘము ఏమని పిలువబడుతున్నది?**

**బైబిలులోని సంఘము ఏమని పిలువబడినదంటే :**

- సంఘము (కొలస్స 1:18; ఎఫె 1:22; 3:10; 5:23-32)
- ప్రభువు (దేవుని) సంఘము (అపొ॥కా॥ 20:28) The Church of the Lord
- దేవుని సంఘము (I కొరిం 1:2; గలతీ 1:13)
- క్రీస్తు సంఘములు - ఏకవచనంగా క్రీస్తు సంఘము (రోమా 16:16)
- దేవుని ఇల్లు (I తిమో 3:15)
- దేవుని ఇంటివారు (ఎఫెసి 2:19)
- దేవుని రాజ్యము (అపొ॥కా 28:23,31)
- తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్యము (కొలస్స 1:13)
- నిశ్చలమైన రాజ్యము (హెబ్రీ 12:28)

**బైబిలులోని సంఘము యొక్క సభ్యులు ఎవరనగా :**

- సువార్తను వినినవారు (రోమా 10:17; అపొ॥కా 18:8)
- సువార్తను నమ్మినవారు (అపొ॥కా 18:8; I కొరిం 1:2)

- వారి పాపముల నిమిత్తము పశ్చాత్తాప పడినవారు (అపో 2:38; 17:30)
- యేసు ప్రభుని ఒప్పుకొనినవారు (మత్తయి 10:32; అపో॥కా 8:32; రోమా 10:10)

**బాప్తిస్మము పొందినవారు :**

- పాతిపెట్టబడుట (రోమా 6:4; కొలస్సీ 2:12)
- నీటిలో బాప్తిస్మము (అపో॥కా 8:36-39; 10:47,48)
- పాపములు కడిగివేసికొనుటకు (అపో॥కా 22:16)
- పాప క్షమాపణ నిమిత్తము (అపో॥కా 2:38)
- రక్షింపబడుటకు (I పేతురు 3:21))
- క్రీస్తులోనికి (గలతీ 3:27)
- శరీరములోనికి అనగా సంఘములోనికి (I కొరింధి 12:13)

**ఈ షరతులన్ని నెరవేర్చావా?**

**బైబిలులోని సంఘము యొక్క సభ్యులు ఆత్మతోను, సత్యముతోను ఆరాధిస్తారు. అంతే కాకుండా ఈ క్రిందివి జరుగుతవి :**

- రొట్టె విరుచుట (I కొరిం 10:16; 11:20-30; అపో॥కా 20:7)
- పాటలు పాడుట (ఎఫెసి 5:18-19; కొలస్సి 3:16)
- ప్రార్థించుట (అపో 2:42; I థెస్స 5:17, 25)
- ఇచ్చుట (I కొరిం 16:1-2; 2 కొరిం 9:7)
- బోధించుట (అపోకా 2:42; మత్త 28:20)

**మీ సంఘము కేవలం ఈ ప్రకారమే ఆరాధిస్తుందా?**

**బైబిలులోని సంఘము యొక్క పని : ఆత్మల రక్షణ**

- సువార్తను ప్రకటించుట (I థెస్స 1:8; అపో॥కా॥ 8:1-4; ఎఫెసి 3:10)
- సంఘంలోని బీదలకు సహాయపడుట (అపో॥కా 6:1-7; I యోహా 3:17-18; మత్తయి 25:31-46)
- దానంతటవే క్షేమాభివృద్ధి చెందుట (ఎఫెసి 4:11-16; హెబ్రీ 3:13)

**మీ సంఘము దేవుని పని కొరకు పనిచేస్తుందా లేక మనుష్యుల కొరకా?**

**బైబిలులోని సంఘము యొక్క సిద్ధాంతము : క్రొత్త నిబంధన :**

- ❖ చట్టమునిచ్చినవారు క్రీస్తు ప్రభువే (హెబ్రీ 1:1,2; ఎఫెసి 5:24; 2 యోహా 9:10; హెబ్రీ 9:15, 16)
- ❖ పరిశుద్ధాత్మ దేవుడు బయలుపరుస్తారు (I కొరిం 2:13; ఎఫె 3:1-16)
- ❖ అపొస్తులుల బోధలు దాని మాన్యుల్ (అ।కా 2:42; ఎఫె 2:20; యూదా 17)

**మీ సంఘము యొక్క సిద్ధాంతము ప్రభువు యొక్క నిబంధనయేనా?**

**బైబిలులోని సంఘము యొక్క నిర్మాణము : సంఘపరమైంది (Conjugations)**

- ❖ ప్రతి ఇతర స్థానిక సంఘాల నుండి స్వాతంత్ర్యమైంది.
- ❖ క్రీస్తు ప్రభువు క్రింద స్వయంపాలన, పరలోక బిషప్ (అపో 14:23; I పేతు 5:4; 2:25; ఫిలిప్పీ 1:1)
- ❖ బిషప్‌లతో (పెద్దలు, పాస్టర్‌లు, ప్రెస్‌బెటర్స్) వారు పోషించి, పాలించి, చక్కదిద్దుతారు వారి మధ్యనున్న మందను
(అపో 20:17,28; I పేతు 5:2-4; I తిమో 3:8-13)
- ❖ పనిచేయుటకు డీకన్‌లు (I తిమో 3:8-13)
- ❖ మిగిలిన విషయాలన్నీ చూచుకొనుటకు చేయుటకు సభ్యులు (I కొరి 12:24-27)

**స్థానిక సంఘము కంటే మీ సంఘము ఏదైనా గొప్ప నిర్మాణం కలిగి ఉందా?**

**బైబిలులోని సంఘము దయ (Grace) చూపుట ద్వారా శక్తివంతమైంది. దయ-దేవుని నిత్య ప్రేమ.**

- ❖ గొఱ్ఱె పిల్ల శరీరమును బల్యర్పణకు ఇస్తుంది (హెబ్రీ 9:26-28).
- ❖ గొఱ్ఱె పిల్ల రక్తము విమోచన కొరకు ఇస్తుంది (హెబ్రీ 9:12).
- ❖ విజ్ఞాపన చేయుటకై ప్రధాన యాజకుని ఇస్తుంది (హెబ్రీ 7:21-28).
- ❖ ప్రవక్తను బోధించుటకు ఇస్తుంది (హెబ్రీ 1:1,2; అపో 3:22,23).
- ❖ పాలించుటకు రాజునిస్తుంది (I తిమో 6:15; I కొరిం 15:24-26).
- ❖ బహుమానమిచ్చుటకు న్యాయాధిపతినిస్తుంది (మత్త 25:31-46; అపో 17:30-31)
- ❖ పరలోక నిరీక్షణ నిస్తుంది (I కొరి 15:19; I పేతురు 1:3-5).

**మీ సంఘం సహాయం కొరకు పరలోకం వైపు చూస్తుందా?**

**బైబిలులోని సంఘము యొక్క గమ్యం : నిత్యమైన పరలోక రాజ్యము.**

- పరలోక జ్ఞానముతో అది ఉద్దేశించబడింది (ఎఫెసి 3:10,11)
- పరలోక ప్రేమతో అది కొనబడింది (ఎఫెసి 5:25; అపొకా॥ 20:28)
- పరలోకము యొక్క కృప వల్ల అది కొనసాగుతుంది (రోమా 5:2; ఎఫె 1:7; హెబ్రీ 4:16)
- అది పరలోక మహిమను నిరీక్షిస్తుంది (2 తిమో 2:10; హెబ్రీ 2:10; I పేతురు 5:1-10).
- పరలోక రాజ్యము కొరకు అది నిలుస్తుంది (I థెస్స 4:17; I కొరిం 15:24)
- పరలోక మహిమలో అది విశ్రాంతి ననుభవిస్తుంది (హెబ్రీ 8:4-11; ప్రకటన 21:1-4; 22:1-7).

**ఇది నీ సంఘము యొక్క గమ్యమా?**

**బైబిలులోని సంఘము ఐక్యత కొరకు ప్రయాస పడుతుంది. వాక్యానుసారంగా మరియు మతశాఖలగా కాకుండా.**

- రక్షకుడు దాని కొరకు ప్రార్థించారు (యోహా 17:20,21).
- అపొస్తలులు దాని కొరకు వేడుకొన్నారు (I కొరిం 1:10)
- దాని ప్రణాళికను అపొస్తులులు సమర్పించారు (ఎఫెసి 4:4-6)
- ఒక శరీరము - అవయవాలలో ఐక్యత
- ఒక్క ఆత్మ - ప్రాణంలో ఐక్యత
- ఒక్క నిరీక్షణ - నమ్మకత్వంలో ఐక్యత
- ఒక్క ప్రభువు - అధికారంలో ఐక్యత
- ఒక్క విశ్వాసం - ప్రకటనలో ఏకత్వం
- ఒక్క బాప్తిస్మము - ఆచరణలో ఏకత్వం
- ప్రజలకు సంబంధించి - విశ్వాసులు
- చర్యకు సంబంధించి - ఒక సమాధి
- డిజైన్‌కు సంబంధించి - రక్షణ
- ఒకే దేవుడు - ఆరాధనలో ఏకత్వం
- నమ్మకస్థులైనవారు దానిని కొనసాగిస్తారు (ఎఫెసి 4:1-3)

**నీ సంఘము వాక్యానుసారమైందా? మతశాఖ కానిదా?**

**బైబిలులోని సంఘమునకు చెందుటకు ఎవరు ఆహ్వానింపబడతారు? అన్ని జాతులు.**

- ❖ దాని పిలుపునకు ఇచ్చిన ఆజ్ఞ ప్రపంచ వ్యాప్తమైంది (మత్త 28:18-20)
- ❖ దాని పరిధి ప్రతి జాతి, రంగు, భాషతో కూడినది (మార్కు 16:15,16)
- ❖ దాని ఆహ్వానం అందరికి (ప్రకట 22:17)
- ❖ దాని కాల పరిధి నిరంతరం (I కొరిం 15:23-26)
- ❖ దాని సహవాసం విధేయుల కొరకే (I యోహాను 1:7)
- ❖ దాని మేలులు నిత్యం (2 పేతురు 1:10,11; ప్రక 22:2)

**అన్ని జాతులలో రక్షింపబడినవారిని మీ సంఘం చేర్చుకుంటుందా?**

**బైబిలులోని సంఘము యొక్క వర్తమానమేమిటి? సువార్త నమ్మదానికి సత్యాలు :**

- ❖ క్రీస్తు ప్రభుని మరణం (I కొరిం 15:1-3)
- ❖ క్రీస్తు ప్రభుని పాతిపెట్టడం (I కొరి 15:4)
- ❖ క్రీస్తు ప్రభుని పునరుద్ధానము దాని ఋజువు (I కొరిం 15:4-9)

**విధేయత చూపుటకు ఆజ్ఞలు :**

- ❖ క్రీస్తు ప్రభువు నందు విశ్వసించు (మార్కు 16:16; అపోకా 16:31)
- ❖ పాపము గూర్చి పశ్చాత్తాప పడు (అపో 17:31, 2:38)
- ❖ బాప్తిస్మము పొందు (మార్కు 16:16; అపో 2:38; 22,16; I పేతు 3:21)

**అనుభవించడానికి వాగ్ధానాలు :**

- ❖ పాప క్షమాపణ (అపో 2:38; 3:19)
- ❖ పరిశుద్ధాత్మ అను వరము (అపో 2:38; 5:32)
- ❖ నిత్య జీవము (ప్రకటన 2:10; 22:14)

**మీ సంఘము స్వచ్ఛమైన సువార్తను ప్రకటిస్తుందా?**

**బైబిలులోని సంఘ ప్రభుత్వము : పూర్తి Monarchy (absolute monarchy)**

- ❖ పరలోకంలో దాని శిరస్సు (ఎఫెసి 1:19-21; 4:8-10)
- ❖ దాని శాసనము పరలోకము నుండి వచ్చినది (ఎఫెసి 1:22; 4:11-16; రోమా 8:2)

- ❖ పరలోకం క్రింద పనిచేస్తుంది (ఎఫెసి 5:23,24)
- ❖ దాని ఆరాధన పరలోకవైపు చేస్తుంది (యోహాను 4:24)

**నీ సంఘము యొక్క ప్రభుత్వము పరలోకం నుండా లేక మానవుని నుండా?**

## బైబిలు నందలి సంఘము దేనికి కట్టుబడి ఉంది (devoted to)?

## క్రీస్తు ప్రభు మాటకు :

- ❖ అది నిత్యము నిలచి ఉండే మాట (మత్తయి 24:35; I పేతురు 1:25)
- ❖ దైవావేశము వలన కలిగినది (II తిమో 3:16; I కొరిం 2:13)
- ❖ జీవింపచేసే మాట (మత్తయి 4:4)
- ❖ సత్యమైన మాట (కీర్తన 119:160)
- ❖ రక్షించుమాట (యాకోబు 1:21)
- ❖ పరిపూర్ణమైనది (II తిమో 3:16)
- ❖ ప్రయోజనకరమైనది (II తిమో 3:17)
- ❖ శక్తివంతమైన మాటగా (హెబ్రీ 4:12; రోమా 1:16)
- ❖ ఆదరణనిచ్చే వాక్యంగా (I థెస్స 4:14-18)
- ❖ క్రీస్తు ప్రభుకు మాదిరి కరముగా (2 పేతురు 2:21)
- ❖ ఆయన కుటుంబము వైపు (లూకా 2:51; యోహాను 19:26,27)
- ❖ తన పరలోకపు తండ్రి వైపు (యోహాను 5:30; 6:38; 8:29; లూకా 22:42)
- ❖ మానవ ప్రభుత్వం వైపు (మత్త 22:15-22)
- ❖ ఆయన శత్రువుల యెడల (మత్తయి 5:43-48; లూకా 23:84)
- ❖ తప్పిపోయిన మానవులపట్ల (మత్తయి 18:11; లూకా 15)
- ❖ సంఘము పట్ల కూడా (ఎఫెసి 5:25)

**నీ సంఘము దేవుని మాటకు కట్టుబడి ఉండి క్రీస్తు ప్రభుకు మాదిరిగా ఉందా?**

## క్రీస్తు సంఘమును ప్రేమించి దాని కొరకు తనను తాను అప్పగించుకొనెను (ఎఫె 5:23)

- ❖ క్రైస్తవులందరు ఒకటిగా ఉండాలని క్రీస్తు ప్రభు ప్రార్థించారు (యోహాను 17:21)
- ❖ వారి మధ్య ఎలాంటి భేదాలు ఉండకూడదని పౌలు వేడుకొన్నాడు (I కొరిం 1:10)

**బైబిలులోని సంఘముతో మీ సంఘం ఏరకంగా పోల్చదగును?**

పాఠం - 16

# క్రొత్త నిబంధన ఆరాధన

***New Testament Worship***

క్రైస్తవుడు క్రీస్తు ప్రభు కొరకు నియమించబడిన ఒక సైనికుడు. మొదటిసారిగా సైనికుడు ఆతని సమయాన్ని సైనికునిగా సిద్ధపడడానికి గడుపుతాడు. ఇది "బూట్ కేంప్"లో ఉంటుంది. క్రైస్తవ్యాన్ని గురించి సామాన్య విషయాలు చెప్పగల క్రైస్తవుల నెంతమందిని నీవు ఎరుగుదువు? క్రీస్తు ప్రభు కొరకు నీవు సైనికుడవు కాబోతుంటే సైనికుడు ధరించుకోవలసిన జ్ఞానముతో నీవు సిద్ధపడి ఉండాలి. నీవు ఈ సత్యాలను నేర్చుకుంటే అపుడు నీవు ఇతరులకు సువార్తను అందించుటకు సిద్ధపడి ఉంటావు.

**నీవు క్రీస్తు ప్రభు కొరకు ఒక సైనికుడవా? కాదా?**

**ఈ సత్యాలను ఎలా నేర్చుకోవాలో అనే దానికి కొన్ని సలహాలు :**

- "బైబిలు బూట్ కేంప్" కలిగి ఉండు. దానిలో నమోదయిన ప్రతివారికి లామినేట్ చేయబడిన కార్డులు ఇస్తారు. ఈ కార్డులు ఒకటి లేక రెండు విద్యార్థికి ఇంటికి పంపుతారు. ఇవి ఇంటి వద్ద కంఠస్తం చేయాలి. కార్డులో తప్పనిసరిగా ఐటెమ్ చూపించాలి. ఉదా : ప్రభు రాత్రి భోజనం. దీనికి సంబంధించిన వాక్య భాగాలు ఎక్కడ ఉన్నవి అనే విషయాలు.

- బైబిల్ బూట్ కేంప్ ఒడంబడిక షీట్‌ను విద్యార్థితో సంతకం చేయించు. ఈ క్వార్టర్‌లో బూట్ కేంప్‌లో పాల్గొంటున్న విద్యార్థులను సంఘంలో ప్రకటించు. విద్యార్థులు తమకివ్వబడిన కార్డులలోని కంఠత వాక్యాలు నేర్చుకోవలెనని, ప్రతి వారం వారి అభివృద్ధి బైబిల్ బూట్ కేంప్ తరగతిలో పోస్టర్ పై చూపబడుతుంది అని వారి తల్లిదండ్రులకు వివరించు.

- ఇంకా వారిని ప్రోత్సహించడానికై ప్రతివారం ఒక సెక్షన్ పూర్తి చేసిన విద్యార్థి బులెటిన్‌లో లిస్ట్ చేయబడాలి. ఉదా: జాన్, జోన్స్, ప్రభు రాత్రి భోజనం, ఇవ్వడం, పాడటం మొదలైనవి.

- క్వార్టర్ చివరిలో బైబిల్ బూట్ కేంప్ గ్రాడ్యుయేట్స్‌ను గౌరవిస్తూ ఒక సహవాస కూడిక ఏర్పరచు.

**ఆరాధన అంశాలు :**

- ప్రభు రాత్రి భోజనం (మత్త 26:26-29; అపొ॥కా 20:7)
- ఇచ్చుట (I కొరింధి 16:1-2)

- పాడుట (ఎఫెసి 5:19; కొలస్సి 3:16)
- ప్రార్థించుట (అపొ॥కా॥ 12:5)
- బోధించుట (అపొ॥కా॥ 20:7)

**రక్షణ ప్రణాళిక Plant of Salvation :**

- వినుట (రోమా 10:17)
- విశ్వసించుట (మార్కు 16:16)
- పశ్చాత్తాపపడుట (అపొ॥కా॥ 2:38)
- ఒప్పుకొనుట (రోమా 10:9-10)
- బాప్తిస్మము పొందుట (అపొ॥కా 2:38)

**మార్పు చెందిన ఉదాహరణలు :**

- పెంతుకోస్తు (అపొ॥కా 2)
- ఐతియోపీయుడు (అపొ॥కా 8:26-39)
- సౌలు (అపొ॥కా 9:1-18; 22:16)
- కొర్నేలీ (అపొ॥కా 10)
- లూదియ (అపొ॥కా 16:14,15)

పాఠం - 17

# సహవాస గుంపులు

***Fellowship Groups***

**కుటుంబ దృక్పథం A Family Concept :**

కొన్ని సంఘాలు సమయానుకూలంగా కలిసికొనే సహవాస గుంపులు ఎందుకు ఉన్నాయి అని ఎపుడయినా నీవు ఆలోచిం చావా? రకరకాల కారణాలతో చాల సంఘాలు వీటిని కొనసాగిస్తారు. ఈ ఉద్దేశ్యాన్ని, కారణాలను ఈ పాఠంలో చూద్దాం.

మనుష్యులు ఒకరికొకరు వేరయినట్లే ప్రభువు శరీరములోని సంఘాలన్నీ వేరు వేరు. కొన్ని సంఘాలు చాల పెద్దవి. అందుచే ఒకరినొకరు తెలిసికొనడం చాలా కష్టం. వారి మందను గురించిన జాగ్రత్తను తీసికొనడం సంఘ నాయకత్వ బాధ్యత. సభ్యులు కూడా ఒకరికొకరు బాధ్యత కలిగి ఉండాలి. కొన్ని సంఘాలు వేరు వేరు గుంపులుగా ఏర్పడితే బాగుంటుందని తలంచాయి (వీటికి వేరు వేరు పేర్లు). అలాంటి గుంపుగా ఏర్పడడం ఒక పెద్ద సంఘానికి ఒకరినొకరు తెలిసికొని సహకరించు కొనడానికి ప్రయోజనకరంగా ఉంటుంది. సహవాస గుంపులు లేని సంఘాలు కూడా ఇలాంటి అవుసరతలు వేరే విధంగా తీర్చవచ్చు.

సంఘానికి ఒక ప్రత్యేకమైన బంధం (Bond) ఉండాలి. మన సోదరి, సోదరులు ప్రభువు నందు ఒక పెద్ద కుటుంబం. అది తండ్రి– కుమారులు సంబంధం లాంటిది. ఆనందదాయక కుటుంబం. ఇది అనురాగాన్ని, ఆధారపడడాన్ని, బాంధవ్యాన్ని మరియు చెందుటను సూచిస్తుంది. సంఘంతో ఇలాంటి సంబంధం ఏర్పడితే ఈ క్రింది Sentiments తరచు జరుగుతాయి.

❖ నాకొక స్థలం ఉంది. నేను వెళ్లకపోతే దాని నుండి నేను తప్పిపోతాను.

❖ నేను అవుసరమౌతాను. నేను లెక్కిస్తాను.

❖ నేను గాయపడితే ఎవరో ఒకరు గాయపడతారు.

సంఘ కుటుంబంలో భాగంగా ఉండడం వల్ల అనేకమైన లాభాలున్నాయి. సంఘం గనుక దేవుడు ఉద్దేశించినట్లు ఆప్యాయత, బాధ్యత గలది అయితే సంఘంలో భాగంగా ఉండడం “భూలోకంలో స్వర్గం” లా ఉంటుంది.

**ఒక సంఘానికి వెళ్లినపుడు వ్యక్తిగత సంబంధం లేకపోతే తరుచు ఈ క్రింది అభిప్రాయాలు కలుగవచ్చు :**

❖ వారు నన్ను ఎరుగరు, గనుక నేను ఏడ్చినపుడు వారు ఏడువరు. నేను ఆనందించినపుడు వారు ఆనందించరు.

❖ నేను అక్కడకు ఆరు నెలల నుండి వెళ్తున్నాను గాని నన్ను వ్యక్తిగతంగా తెలిసికోడానికి ఎవరూ ప్రయత్నం చేయలేదు.

**సంఘమనే కుటుంబం గురించి బైబిలు ఏమి చెబుతుంది?**

**సంఘము ఒక కుటుంబంగా చెప్పడంలో ఉన్న దాని విశేషమేమిటి? (I తిమో 3:15)**

❖ మీకు తండ్రినై యుందును. మీరు నాకు కుమారులును, కుమార్తెలు నైయుందురు.

❖ మనము పిల్లలము అయితే వారసులం (రోమా 8:17)

❖ మనము కూడా ఒకరినొకరు అంతే బాధ్యతతో ఉండాలి (I కొరిం 12:25)

**సరియైన సంబంధాలు కలిగిన సంఘ కుటుంబానికి మనము చెందినపుడు మనము వీటిని అనుభవిస్తాము:**

❖ ఆప్యాయత, బంధం, భద్రత

❖ పంచుకొనుట, సంబంధం

❖ సహాయము, జీవించడానికి ఒక కారణం. నేను మరొకరికి అవుసరమౌతాను అనే భావన.

❖ బాధ్యత, I belong, ప్రేమ.

**సరియైన సంబంధాలు లేని సంఘ కుటుంబానికి మనం చెందితే మనం ఈ క్రింది వాటిని అనుభవంగా తెలిసికొంటాం :**

❖ అసూయ

❖ స్వంత ఇష్టం

❖ నిర్లక్ష్యం

❖ సంఘ కుటుంబానికి చెందిన వారి పట్ల కాక బయట వారి పట్ల దయ చూపడం.

❖ అదుపులో లేని కోపం

**పెద్ద సంఘ కుటుంబాలలో సహవాస గుంపులు కలగి ఉండుట ఈ క్రింది లాభాలు కలుగుతాయి :**

❖ మానవత్వము సహజంగా సబ్-గ్రూప్స్, సహవాస గ్రూప్స్‌గా ఏర్పడి Open Communications కి బంధానికి సహాయపడతాయి.

❖ కొందరిని వ్యక్తిగతంగా ఎరిగి బంధం ఏర్పరుస్తాయి.

❖ వ్యక్తులు కేవలం సభ్యులే గాక సంఘానికి వారి అవుసరత ఉంది అని తలంచడానికి ఈ Fellowship Groups దోహదపడతవి.

ఒక సంఘం, సహవాస గుంపు కలిగి ఉండాలని నిశ్చయించుకొనినపుడు ఆ గ్రూప్ Sub-Culture లోకి జారిపోకుండా జాగ్రత్తపడాలి. ఇలాంటివి జరుగకుండా తగ్గించడానికి ఒక మార్గం ఏమంటే సహవాస గుంపు సభ్యులను 6 నెలల నుండి 12 నెలలలోపు మారుస్తూ ఉండాలి. సహవాస గుంపు యొక్క ఉద్దేశ్యం బంధం. సభ్యులందరి మధ్య బంధం. సహవాసం గల సంఘం కొరకు కేవలం ఒకే ప్రత్యేకమైన గుంపు కాక సభ్యులందరు.

**క్రీస్తు ప్రభువు నందు మన సహోదరులు, సహోదరీలకు సరియైన శ్రద్ధ, పోషణ (Proper Care and Feeding of our Brothers and Sisters in Christ) :**

యువ క్రైస్తవుడుగా నీవు మన సహోదరుల పట్ల ఎలా ప్రవర్తించాలో, ఎలా ప్రవర్తించకూడదో నేర్చుకోవడం ప్రాముఖ్యం. నూతన క్రైస్తవులంగా మనము సరియైన ప్రవర్తనను నేర్చుకుంటే చిరకాలము నిలచి ఉంటే బంధాలు, బాంధవ్యాలు మనము సృష్టించగలము.

**ఒకరికొకరం కొన్ని చేయకూడదు అని బైబిలు కొన్ని చెబుతుంది. వాటిలో కొన్ని :**

- ఒక సహోదరునికి విరోధముగా మాటలాడకుడి (యాకోబు 4:11).
- ఒకరికొకరు అన్యాయము చేయకుడి (అపొ॥కా 7:26).
- ఒకరినొకరు తీర్పు తీర్చకుడి (రోమా 14:13)
- ఒకనినొకడు కరచుకొని భక్షించకూడదు (గలతీ 5:15)
- ఒకనికి విరుద్ధంగ మరొకడు సణుగుకొనకూడదు (యాకోబు 5:9)
- ఒకని నొకడు అబద్ధమాడకూడదు (కొలస్సి 3:9)

**అదేవిధంగా ఒకనినొకరు ఏమి చేసికొనవలెనో అని కూడా బైబిలు చెబుతుంది :**

- ఒకని యెడల ఒకడు ప్రేమ కలిగియుండాలి (యోహాను 13:34)
- ఒకని నొకడు గొప్పగా యెంచుకోవాలి (రోమా 12:10)
- ఒకని నొకడు క్షేమాభివృద్ధి కలుగజేసికొనాలి (రోమా 14:19)
- ఒకని యెడల ఒకడు దయ కలిగిఉండాలి (ఎఫెసి 4:32)
- ఒకని యెడల మరొకడు యేక భావము గలవారై యుండాలి (రోమా 15:5)
- ఒకని కొకరు బుద్ధి చెప్పుకొనాలి (రోమా 15:14)
- ఒకని కొకరు వందనము చేసికొనాలి (రోమా 16:16)
- ఒకని కొకడు దాసులైయుండుడి (గలతీ 5:13)

- ఒకని భారములు ఒకరు ప్రేమతో భరించాలి (గలతీ 6:2; ఎఫెసి 4:2)
- ఒకని కొకడు లోబడి యుండుడి (ఎఫెసి 5:21)
- ఒకని నొకడు బోధించుడి (కొలస్సి 3:16)
- మనమందరము ఒకరి నొకరము క్షమించుకొనాలి.
- ఒకని యెడల ఒకడు ప్రేమలో అభివృద్ధి చెంది, వర్ధిల్లాలి (I థెస్స 3:12)
- ఒకని నొకరు ఆదరించుకొనాలి (I థెస్స 4:18)
- ఒకని కొకడు ఉపచారము చేసికొనాలి (I పేతురు 4:9)
- ఒకనితో నొకడు సహవాసము కలిగియుండుడి (I యోహాను 1:7)
- మనము ఒకరికొరకు ఒకరము ప్రార్ధన చేయాలి (యాకోబు 5:16)
- ఒకనినొకడు హెచ్చరించుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెను (హెబ్రీ 10:24)
- ఒకని యెడల మరొకరు ఒకేరకమైన జాగ్రత్త (Care) కలిగిఉండాలి (I కొరిం 12:25)

**చర్చ Discussion :**

**ఈ క్రింది Statement తో మనం ఏం చేయగలమో చర్చించు :**

**"The whole is the Sum of its Parts"**

సంఘంలో విశాల దృక్పథం యొక్క ఆవశ్యకత గురించి చర్చించు. ఎఫెసి 4వ అధ్యాయము శరీరమంతటికి ప్రతీ భాగము యొక్క అవసరమును సూచిస్తుంది. ఏ భాగం పని అది చేయడం వల్ల శరీరమంతా వృద్ధి చెందుతుంది.

మత్తయి 25:40 యొక్క ప్రభావం మనం చూసిన ఒకరినొకరు అనుదానిపై యేసు ప్రభువు ఈ మాటలు ఈ బాంధవ్యాన్ని ఎలా ప్రభావితం చేసింది : “మిక్కిలి అల్పులైన ఈ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక, నాకు చేసితిరి”.

సంఘములో నేను ఎవరో ఒకరితో ప్రవర్తించు విధానము వాస్తవానికి నేను యేసు ప్రభువును Treat చేస్తున్న విధానము.

**ముగింపు :** క్రైస్తవ్యము అనేది ఇతరుల కేంద్రీకృతమైంది. ఒకనినొకరు అను విధానాలను మనము గ్రహించి సంబంధాలను ఏర్పరచుకొని సంఘమంతటిని కొనసాగించుకొనడం అవుసరం. ‘నాకు’ ఏది మంచిది అనే దానిపై మన జీవన విధానం ఆధారపడి ఉండాలని ఆధునిక సమాజం మనకు బోధిస్తుంది. క్రీస్తు ప్రభువు బోధ అది కాదు. సంఘంలో అది ఆయన చిత్తము. మన చిత్తము కాదు. ఎవరి ఇష్టాన్ని (చిత్తాన్ని) నీవు అనుసరిస్తున్నావు?

పాఠం - 18

# స్థానిక సంఘంలో నడిపించుట

ఈ పాఠంలో మనము సహవాస గుంపులను గురించి చర్చించుచూ ఉండగా, సంఘాన్ని దేవుడు భూలోకంలో పరలోకంగా ఉద్దేశించారు. అందువల్ల మన సభ్యులకు సంఘాన్ని గురించిన సరియైన దృక్పథం ఉండడం ప్రాముఖ్యం. అంతేకాదు మన నాయకులు కూడా బాగా చేయాలి. ఒక సంఘానికి నాయకత్వ సమస్య ఉంటే దానితో పాటు సభ్యుల సమస్య, సంఘ సమస్య కూడా ఉంటుంది. ఈ పాఠము సంఘంలో నాయకత్వము ఏమిటో అర్థం అవుటకు సహాయపడుతుంది. ప్రతీ నాయకత్వ సమస్యను మనం చెప్పలేము గాని, స్థానిక సంఘంలో సహజంగా ఉండే వాటిని చూద్దాం.

- ❖ వాక్యానుసారంగా ప్రాముఖ్యతకంటే పేరు పొందినదానిని ఎన్నుకొనుట.
- ❖ నాయకుల యొక్క పనిభారము.
- ❖ నాయకుల యొక్క ఊహాజనిత తలంపులు : అంతా తెలిసికొనాలి, అంతా పరిష్కరించాలి, అంతా ఊహించాలి అనేవి.
- ❖ సభ్యుల వృధా అయిన తలాంతులు.
- ❖ సభ్యులు పాల్గొనలేకపోవడం
- ❖ సంఖ్యా వృద్ధి లేకపోవడం.
- ❖ ఆధ్యాత్మిక వృద్ధి లేకపోవడం.
- ❖ భావ వ్యక్తీకరణ లేకపోవడం.
- ❖ సమయపాలన లేకపోవడం.
- ❖ సరి అయిన నాయకత్వమును గురించి అవగాహన లేకపోవడం, తప్పుడు దృక్పధం.
- ❖ స్వయం ప్రోత్సాహం లేకపోవడం.
- ❖ ధైర్యం లేకపోవడం.
- ❖ సేవకుడు కాదు స్వయం సేవకుడు.

❖ ఉత్సాహం లేకపోవడం.

❖ సంఘంలో ఫలానా స్థానం, ఫలానా ఉద్యోగం అనే ఆశ.

❖ Being perfect

## ఫిలిప్పీ 2:1-8 వరకు మనకు నాయకత్వాన్ని గురించిన గొప్ప పాఠం చెబుతుంది :

"క్రీస్తు యేసునకు కలిగిన యీ మనసును మీరును కలిగియుండుడి". ఈ వాక్యాన్ని బాగా పరిశీలించుదాము. "కావున క్రీస్తు నందు ఏ హెచ్చరికయైనను, ప్రేమ వలన ఆదరణయైనను, ఆత్మ యందు ఏ సహవాసమైనను, ఏ దయారసమైనను, వాత్సల్యమైనను ఉన్న యెడల మీరు ఏక మనస్కులగునట్లుగా ఏక ప్రేమ కలిగి ఏక భావము గలవారుగా ఉండి ఒక్క దాని యందే మనస్సుంచుచు నా సంతోషమును సంపూర్ణము చేయుడి. కక్షచేతనైనను, వృధాతిశయము చేతనైనను ఏమియు చేయక, వినయమైన మనస్సు గలవారై యొకని నొకడు తన కంటె యోగ్యుడని యెంచుచు, మీలో ప్రతీ వాడును తన సొంత కార్యములను మాత్రమేగాక, యితరుల కార్యములను కూడ చూడవలెను. క్రీస్తు యేసునకు కలిగిన ఈ మనస్సును మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవారై యుండి దేవునితో సమానముగా నుండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని, మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్ను తాను తగ్గించుకొనెను.

ఈ లేఖనముల నుండి మనము చాలా పాఠాలు పొందగలము. గాని క్రీస్తులో ఉండడం, సంఘంలో ఉండడం అను విధంగా విభజించి చూద్దాం. మొదటిగా మనము ప్రేమ ఇచ్చు సౌఖ్యాన్ని పొందుతాము. ఆత్మ యొక్క సహవాసాన్ని, ప్రేమను, దయను పొందుతాము. పొందుటకు అవి అద్భుతమైన వరాలు కావా? ఏదయినాగాని ఇది రెండు విధాల ఉ ంది. మనం ఎలా ప్రేమింపబడాలనుకుంటున్నామో అలానే మనము మన సహోదర సహోదరీలను ప్రేమించాలి. మనం ఎలా సహవాసం కావాలనుకుంటున్నామో అలానే ఇతరులతో సహవాసం చేయాలి. మన అనురాగాన్ని, దయను ఇతరులకు ఇవ్వాలి. మనం తప్పు చేసినప్పుడు మనం క్షమింపబడాలి అనుకుంటాం. ఒక సహోదరుడు లేదా సహోదరి క్షమాపణ కోసం అడిగినపుడు వారు ఎన్నిసార్లు కఠినంగా తిరస్కరింపబడ్డారు? అవును. మనకు దయ కావాలి. గాని మనం కూడా దయను ఇవ్వడానికి ఇష్టపడాలి.

మనం ఏక మనసు గల వారముగా ఉండాలని చెప్పబడ్డాం. అంటే ఐక్యత దేవుడు మనలను అనుసరించమని కోరిన విధంగా మనం దేవుని వాక్యాన్ని అనుసరిస్తూ ఉంటే మనకు ఐక్యత ఉంటుంది (దేవుని వాక్యానికి విరుద్ధంగా ఉన్న వాటిని విడువమని కాదు). అనేకసార్లు సంఘ వాదోపవాదాలు వాక్యానుసారంగా ఉండకపోయినా స్వయం కేంద్రీకృతమైన గర్వంపై ఆధారపడి ఉంటవి. ఇది క్రీస్తు యేసు మనసు కాదు.

ఈ లేఖనం ఇంకా ఏమి చెబుతుందంటే ఏ పనైనా స్వార్ధంతో లేక మోసపూరిత తలంపులతో చేయకూడదు. తగ్గింపుతో అనగా దీనత్వంతో చేయాలి. తనను మంచివానిగా కనపరచుకొనుటకు పనిచేయు మనుష్యుడు యేసుక్రీస్తు మనసును చూపుట లేదు గాని అతనిని చూపుకుంటున్నాడు. ఇతరులు మంచివారుగా కనబడునట్లు చేయాలి మనం వారి మంచిని కోరాలి.

గనుక క్రీస్తు ప్రభువు దేవునితో సమానులైనప్పటికి భూమికి వచ్చి దీనత్వంతో దేవుని చిత్తానికి లోబడ్డారు. శిలువ వేయబడు నంతగా ఆయన తనను తాను తగ్గించుకున్నారు. ఆయన అంతగా చేయనక్కరలేదు. గాని చేయడానికి

ఇష్టపడ్డారు. దానిని ఆయన మన కోసం చేసారు.

మన దైనందిన జీవితంలో, ఇతర క్రైస్తవులతో మన నడవడిక విషయంలో మనం ఏవిధంగా క్రీస్తు ప్రభువు మనసును కలిగి ఉండగలము? సంఘ నాయకత్వానికి పైన చెప్పిన సమస్యలేమైన వచ్చినపుడు వారు క్రీస్తు ప్రభువు మనసు కలిగి ఉంటారా?

## నాయకత్వ సమస్యలకు పరిష్కారములు : Solutions

నాయకత్వ సమస్యలకు ఎపుడూ పరిష్కారాలుంటవి. ఉన్న సామాన్య సమస్యలను చూడు. తరగతిగా Communication Problems ని చర్చించు. ఉదా : "నాయకుల పనిభారము" (Work Load). ఈ సమస్య Communication సమస్యగా ఎలా పరిగణించగలం? ఆ సమస్యను పరిష్కరించే మంచి పద్ధతి ఏది?

గలతీ 6:1–5 "సహోదరులారా, ఒకడు ఏ తప్పిదములో నైనను చిక్కుకొనిన యెడల ఆత్మ సంబంధులైన మీలో ప్రతివాడు, తానును శోధింపబడుదునేమోనని తన విషయమై చూచుకొనుచు, సాత్వీకమైన మనసుతో అట్టివానిని మంచి దారికి తీసికొని రావలెను. ఒకని భారము నొకడు భరించి, యీలాగు క్రీస్తు నియమమును పూర్తిగా నెరవేర్చుడి. ఎవడైనను వట్టివాడైయుండి, తాను ఎన్నికైనవాడనని ఎంచుకొనిన యెడల తన్ను తానే మోసపరచుకొనెను. ప్రతీవాడును తాను చేయు పనిని పరీక్షించి చూచుకొనవలెను. అప్పుడు ఇతరుని బట్టి కాక తనను బట్టియే అతనికి అతిశయము కలుగును. ప్రతీవాడు తన బరువు తానే భరించుకొనవలెను గదా.

ఈ వాక్య భాగమును తేలికైన భాషలోనికి విభజించుదాము. ఒక సహోదరుడు గాని, సహోదరి గాని తప్పు కలిగి ఉంటే అట్టి వారికి సహాయపడాలనుకొనేవారు సౌమ్యంగా చేయాలి. ఎందుకంటే మనం కూడా తప్పులు కలిగిఉన్నాము. మనము కూడ శోధింపబడవచ్చు అని గమనించాలి. మనము ఒకరి భారములు ఒకరం భరించి క్రీస్తు ప్రభు నియమమును నెరవేర్చాలి. గనుక మనము ఒకరికొకరు సహాయపడుటకు ప్రయత్నించని యెడల మనము క్రీస్తు ప్రభువు యొక్క నియమమును నెరవేర్చు చున్నామా? లేదు.

మనము ఇపుడే చదివియున్న ఫిలిప్పీలోని వాక్యభాగము వలె "ఎవడైనను తాను ఫలానా అని తలంచిన యెడల, తాను ఏమీ కానపుడు అలా తలంచిన యెడల వాడు తనను తాను మోసం చేసికొనుచున్నాడు. మనము మన స్వంత పనిని పరీక్షించుకొనాలి గాని ఇతరులది కాదు. మన భారము మనమే మోసుకోవాలి అనగా మన బాధ్యతలు మనమే నిర్వర్తించు కొనాలి.

మనకు కలిగిన బంధుత్వము ప్రభువులో అది ఏదైనా గాని, తల్లి దండ్రి, బిడ్డ, స్నేహం, సోదరి సోదరుడు (ప్రభువులో) అవతలి వ్యక్తిని మనం ముందుగనే బాగా ఎరిగి ఉండాలి. మన సహోదరులతో మనం యదార్ధంగా ఉండాలి. ప్రేమగా ఉండాలి. వారిని సరిదిద్దునపుడు మనమును దయతో, కరుణతో సౌమ్యంగా ఉండాలి.

## సేవక నాయకులు (Servant Leaders) అవుసరమైన Positive లక్షణాలేమిటి? :

- మంచి సిద్ధాంతాలు అనుసరించుట కొనసాగించు.
- బైబిలు కేంద్రీకృత రాజ్యమును వెతుకువాడుగా ఉండు (మత్త 6:33).
- ప్రజల కేంద్రీకృతుడవుగా ఉండు. యేసు ప్రభు ప్రజల కోసం మరణించారు. ఇటుకల కొరకు కాదు. మనము ప్రజలను రక్షించే వ్యాపారంలో ఉన్నాము.

❖ హృదయపూర్వకంగా ప్రజలను లక్ష్యపెట్టు. తప్పు చేసిన వారి చుట్టు నీ చేతులుంచగలుగు.

❖ అందుబాటులో ఉండు. నీ గురికి కట్టుబడి ఉండు. సంఘంగా ఉండు. నేను, నాది అనువానిగా ఉండకు. బాధ్యతను వెతకి అంగీకరించు. పారదర్శకంగా ఉండు. స్వార్ధంగా ముభావంగా ఉండకు.

❖ ఇతరుల యొక్క తలాంతులు, అభిప్రాయాలు, క్రొత్త విషయాలు తెలిసికొని ఉండు. యదార్ధత కలిగి ఉండు. వివేకంగా ఉండు. వ్యక్తపరిచేవానిగా ఉండు.

❖ నీ సబ్జెక్ట్‌ను, బైబిలును చదివి పట్టు కలిగి ఉండడం ద్వారా నాయకునిగా నీవేమి చేస్తున్నావో తెలిసికో.

❖ నీ బైబిలు జ్ఞానమును నీ దైనందిన జీవితానికి అన్వయించు.

❖ ఒకరినొకరి సహకారం చూపించు.

❖ ప్రాధాన్యతను ఎలా ఎంచుకోవాలో నేర్చుకో. వెయ్యి కలలలో ప్రాధాన్యతలు ఎంచుకో.

❖ సేవ చేయుట ద్వారా నడిపించుగా కొరడా ఝుళిపించడం ద్వారా కాదు.

❖ అభిప్రాయాలను గురించి వాదానికి వెళ్లకు. ఒక అభిప్రాయ బేధం వల్ల వచ్చేదేంటి?

❖ సమర్ధవంతమైన నాయకుని యొక్క దృక్పధాలు and attributes : ఇష్టత, పాజిటివ్, ఉదారత, సహనము, ప్రేమ, దీనత్వం, తగ్గింపు, నమ్మకత్వం, సహాయపడు, సేవ చేయు, యదార్ధత, నమ్మదగిన, పారదర్శకమైన.

**చర్చ Discussion :**

## గొప్ప ఆజ్ఞ అయిన మత్తయి 28:16-20లోని క్రింది ఈయబడిన నాలుగు గురిలను చర్చించుము :

❖ క్రైస్తవుడు కాని వానిని చేరుట.

❖ చేరినవారికి బోధించి వారిని శిష్యులుగా చేయుట.

❖ క్రొత్తగా క్రైస్తవులయిన వారికి సంఘ కార్యక్రమాలలో పాల్గొనుటకు తర్ఫీదు ఇచ్చి సిద్ధపరచుట.

❖ తప్పిపోయిన వారిని చేరుటకు నూతన క్రైస్తవులను పురికొల్పు.

## నీ సంఘము యొక్క గమ్యాలను, ఉద్దేశ్యాలను చర్చించు. నీవు వాటిలో ఎంతవరకు ఇముడుతావు?

❖ తప్పిన దానిని వెదుకుట; బోధించుట.

❖ బలహీన సభ్యులను బలపరచుట.

❖ దేవుని కుటుంబంగా ఐక్యపరచుట.

❖ సాటి మానవుల అవసరతలకు పనిచేయుట.

❖ దేవుని వ్యాపారంలో స్థిరంగా ఉండు.

❖ పరలోకానికి వెళ్లడం. వెళ్తూ ఎంతమందిని బడితే అంతమందిని మనతో తీసుకెళ్లడం.

## నీ సంఘానికి అవుసరమైన ప్రధాన (Key) అంశం ఏదనుకుంటావు?

- మాకు ఇంకా ఎక్కువ పెద్దలు అవుసరం; పనివారు, సహవాస గుంపు నాయకులు కూడా కావాలి.
- ఒకరినొకరి మధ్య సంబంధం ఇంకా ఎక్కువ కావాలి.
- బైబిలుపరంగా, ఆత్మీయంగా, వ్యక్తిగతంగా వృద్ధిపై దృష్టి నుంచు.
- నూతన క్రైస్తవులు తాము ప్రేమింపబడుతున్నాము. గుర్తింపబడుతున్నాము అనే భావన వారిలో రావడం అనేది స్థానిక సంఘం యొక్క ముఖ్యమైన పాత్ర. నాయకత్వము దీని కొరకు ఏమి చేయాలని నీవనుకుంటున్నావు చర్చించు.
- నూతన క్రైస్తవుల భావాలను అణచివేయడానికి ఎవరిని అంగీకరించవచ్చు.
- ఆదివారాలలో భోజనం దగ్గర కొంత సమయం వారితో గడుపు.
- సభ్యుల యొక్క గృహాలను క్రొత్త సభ్యులను చేర్చుకొనుటకు "Welcome Home" పరిచర్య జరిగించు.
- ఇది మీ ఇల్లు, మీ సంఘం, మీ కుటుంబం అనే భావన కలిగి వాటిని పంచుకో.
- వారికి సరిపడినంత సమాచారం ఇచ్చుట ద్వారా వారు సరియైన నిర్ణయం తీసికుంటారు.
- ప్రత్యేక అవుసరతలు పెద్దవారిని గురించినవి ఉంటే వారికి తెలిపి సహాయపడుటలో వారిని మమేకం కానీయి.
- ఏది నిన్ను అవుసరంగా చేసిందో నిర్ణయించి దానిని నీ చుట్టు నున్నవారికి అన్వయించు.
- క్రైస్తవ్యుడు అవ్వడంలోని ఔత్సుకతను తమ స్నేహితులకు తెలియజేయుటకు ప్రోత్సహించి వారిని సంఘానికి ఆహ్వానించు.

## నీ సంఘ నాయకత్వము సభ్యులను చురుకైన పనులు చేయుటకు తర్ఫీదు ఇచ్చే మార్గాలు చర్చించి వ్రాయి :

- అభిప్రాయాలను, సమస్యలను మంచిగా వినేవాడుగా ఉండి గుర్తించినవాటిని పరిష్కరించడానికి సహాయపడు.
- ప్రతివానిలోని తలాంతులను గుర్తించి వాడు. ప్రతీవారికి ఏదో ఒక పని ఉండేలాగున చూడు.
- I కొరింథు 12:18 ఇలా చెబుతుంది “అయితే దేవుడు అవయవములలో ప్రతీ దానిని తన చిత్త ప్రకారము శరీరములో నుంచెను”. ప్రతివానికి చేయడానికి ఏదో ఒకటి ఉంది.
- నీవు ఏ సేవ అయితే చేస్తున్నావో అది గొప్ప ఆజ్ఞను నెరవేర్చేదిగా ఉండునట్లు చూసుకో.

**ముగింపు Conclusion :**

సంఘము దేవుని కుటుంబము అయినట్లయితే మనము ఇక్కడ ఈ భూమి మీద దానిని కొనసాగించలేకపోతుంటే పరలోకంలో ఎలా చేయగలం? సమాధానం చాలా సామాన్యమైంది. అది దేవుని వాక్యంలో ఉంది.


సంఘంలో చేయడానికి ప్రతి ఒక్కరికి పని ఉంది. పరలోకంకి వెళ్లడానికి ప్రతి ఒక్కరు వారి వారి పని చేయాలి. నీ పని ఏమిటో కనుక్కో. దానిని “క్రీస్తు ప్రభువు యొక్క మనసుతో చేయి”!.

పాఠం - 19

# బైబిలులోని నాయకత్వ చర్య

***Leadership Action in the Bible***

| | | |
|---|---|---|
| 1. | I తిమోతి 4:12 | నాయకత్వమునకు హెచ్చరికలు. |
| 2. | మత్తయి 5:13-16 | నడిపించుటకు బాధ్యత. |
| 3. | యెహోషువ 24:15 | నాయకునిగా యెహోషువ నిర్ణయం. |
| 4. | గలతి 2:3-5, 11 | నాయకునిగా పౌలు యొక్క నిర్ణయం. |
| 5. | అపొ॥కా 5:26-29 | నాయకునిగా పేతురు నిర్ణయం. |
| 6. | నెహెమ్యా 3:16 | నాయకుడు పని చేస్తాడు. |
| 7. | నెహెమ్యా 3:17 | నాయకుడు నిర్మిస్తాడు. |
| 8. | నెహెమ్యా 2:5 | నాయకుడు గమ్యం నిర్ణయిస్తాడు. |
| 9. | నెహెమ్యా 1:1-4 | నాయకుడు పట్టించుకుంటాడు. |
| 10. | నెహెమ్యా 1:4; 2:4,20; 4:4,9,20; 5:19; 6:9,15 | నాయకుడు దేవుని యందు నమ్మికయుంచుతాడు. |
| 11. | నెహెమ్యా 4:22-23 | నాయకుడు త్యాగము చేస్తాడు. |
| 12. | నెహెమ్యా 4:14-18 | నాయకుడు తన మార్గమున పోతాడు. |
| 13. | నెహెమ్యా 4:12-20 | నాయకుడు పోరాడుటకు సిద్ధంగా ఉంటాడు. |
| 14. | నెహెమ్యా 4:21 | నాయకుడు ఎక్కువ సమయం పని చేస్తాడు. |
| 15. | నెహెమ్యా 2:12-16 | నాయకుడు తనను తాను చూసుకుంటాడు. |
| 16. | నెహెమ్యా 6:2-3 | నాయకుడు తన పనిని విడిచిపెట్టడు. |
| 17. | నెహెమ్యా 6:11 | నాయకుడు తన స్థానము యొక్క బాధ్యత ఎరుగును. |
| 18. | నెహెమ్యా 6:15 | ఒక మంచి నాయకుడు విజయవంతుడౌతాడు. |



# ఎదిగే క్రైస్తవుని కొరకు మరి కొంత అధ్యయనము

*Further Study for the Growing Christian*



# ఉపన్యాసాలు / పాఠాలు

***Speeches / Lessons***

నీవేమి కావాలనుకుంటున్నావో నీకు తెలుసా? కొందరు పిల్లలు అంటారు “నేను ఒక అగ్నిమాపక సిబ్బందిని కావాలి” అని. లేదా ఒక రక్షకభటుడను లేదా ఒక వైద్యుడను లేదా ఒక వైమానిక చోదకుడను లేదా ఒక బోధకుడను లేదా ఒక ప్రెసిడెంట్‌ను కావాలి” అని. గాని కొన్ని సార్లు మనం చిన్న వయసులో ఉన్నపుడు అనుకున్నదానికి, నిర్ణయించుకున్నదానికి దేవునికి మన యెడల ఉద్దేశ్యానికి తేడా వస్తుంది. ఈ పాఠం యొక్క ఉద్దేశ్యమేమంటే మనంతట మనంగా దేవుడు మనల్ని ఏమి కావాలని కోరుతున్నారో తెలిసికొనుటలో సహాయపడుటకు.

చాలా రద్దీగా ఉండే బాటకు సమీపంగా ఒక పెద్ద అడవి మొదటిలో మూడు చెట్లు నివసిస్తూ ఉన్నాయి. ఒక ఉదయ కాలంలో ఆ మూడు చెట్లు సూర్యకాంతిని ఆనందించి అవి పెద్దగా ఎదిగాక ఏమి కావాలనుకుంటున్నాయో దానిని గురించి మాట్లాడుకుంటున్నాయి.

మొదటి చిన్న చెట్టు ఇలా చెప్పింది – “నేను బాగా ఎదిగి పెద్ద చెట్టును అయ్యాక, నేను చెక్కలుగా కోయబడి ఒక రాజుగారి అంతఃపురంలో ఒక చిన్న పసిబిడ్డను నాలో ఉంచుకొనే అందమైన ఉయ్యాల వలె చేయబడాలని కోరుతున్నాను” అంది.

రెండవ చెట్టు చెప్పింది – “నేను బాగా ఎదిగి పెద్ద వృక్షం అయ్యాక, నేను చెక్కలుగా కోయబడి, ఏడు సముద్రాలలో తేలుతూ, ప్రముఖులను తీసుకెళ్తూ, విలువైన వస్తు సామాగ్రిని, బంగారు, వెండి, వజ్రాలు, వైఢూర్యాలు ఇంకా అతి ఖరీదైన, విలువైన కళాఖండాలు మోసుకొనిపోయే ఒక పెద్ద ఓడగా చేయబడాలని ఆశిస్తున్నా” అంది.

మూడవ చిన్న చెట్టు చెప్పింది – “నేను ఎప్పటికి కోయబడాలని ఇష్టపడను. అడవిలోని అన్ని చెట్ల కంటె ఎత్తుగా నిలువబడి దేవుని మహిమ పరచాలనేది నా ఆశ” అంది.

ఈ చిన్న చెట్లు జీవితంలో తాము ఏమి ఉద్దేశించుకున్నారో దానిని గురించి వారు ఇలా మాట్లాడుకొని చాల సంవత్సరాలు అయిపోయింది. ఆ చెట్లు గాలికి అటు ఇటు కదిలి వాటి వేర్లు భూమికి బాగా దిగిపోయాయి. సంవత్సరాలు గడిచిపోయాయి. ఆ మూడు చెట్లు పెద్ద పెద్ద వృక్షాలు అయిపోయినవి.

ఒకరోజు ఉదయాన్నే అడవి చివరిలో ఒక ఒక ట్రక్కు ఆగి ఉండుట చూచి ఈ చెట్లు ఆశ్చర్యపోయాయి. గొడ్డళ్లతోను, రంపాలతోను మనుష్యులు ట్రక్కు నుండి క్రిందికి దిగారు.

మొదటి చెట్టు చెప్పింది – “ఈరోజు నాకు సుదినం. నేను కోయబడి ఒక అందమైన ఊయ్యాల లాగ తయారుచేయబడి

రాజు అంతఃపురంలో ఉంచబడతాను”. ఆ మనుష్యులు మొదటి చెట్టు దగ్గరకు వెళ్లి దానిని నరికి క్రిందికి వేసారు. ఆ చెట్టును చెక్కలుగా చేసి దానికి మేకులు కొట్టి ఒక పెట్టెలాగ తయారుచేసి దానిని ఒక కంపుతో నిండిన పశువులపాకలో పెట్టారు. అందుచే ఆ కలప ఏడవడం మొదలుపెట్టింది. “పశువులు గడ్డి తినే తొట్టెలా ఉండాలని నాకు లేదు. ఒక అంతఃపురంలో ఒక ఉయ్యాల లాగ ఉండాలని నాకు ఉంది” అని అంటుంది. గాని అది ఎలా ఉండాలనుకుంటుందో అలా ఉండడానికి మార్చడానికి అవకాశం లేదు. మొదటి చెట్టు ఒక ఉయ్యాల లాగ చేయబడాలని అనుకొంది గాని ఒక దాణా పెట్టె లాగ చేయబడింది. కంపుతో నిండిన పాకలో ఉంచబడింది. అపుడు ఒక రోజు ఆ దాణా పెట్టె శుభ్రం  చేయబడి దానిలో ఒక పసిబిడ్డ పడుకోబెట్ట బడ్డాడు. ఎందుకంటే ఇశ్రాయేలు దేశంలోని బెత్లెహేములోని సత్రంలో యోసేపు, మరియలకు స్థలం లేదు గనుక (లూకా 2:6-7). మొదటి చెట్టు రాజుగారి అంతఃపురంలో ఒక అందమైన ఉయ్యాల లాగ ఉండాలనే తన ఉద్దేశ్యం నెరవేరలేదని గుర్తించింది. ఒక పశువుల పాకలో దాణాతొట్టెలా ఉండే కంటే దేవుని కుమారునికి తొట్టె కావడం చాల ప్రాముఖ్యం (లూకా 2:12). గనుక ఇపుడు అడుగుతున్నా - నిన్ను గురించి దేవుని ఉద్దేశ్యమేమి? లేదా నీ యెడల దేవుని చిత్తమేమి?

తరువాత ఆ మనుష్యులు రెండవ చెట్టు వద్దకు నడిచి దానని నరికి క్రింద పడేసారు. ఈ చెట్టు చెక్కలతో ఒక చిన్న నావను తయారుచేసి దానిని గలిలయ సముద్రంలో ఉంచారు. “ఒక కంపు కొట్టే చిన్న చేపల నావ లాగ ఉండాలని నాకు లేదు. ఒక పెద్ద ఓడగా ఉండి ప్రశస్తమైన ఆభరణాలు, వెండి, బంగారు, వజ్రాలు మోసుకొని వెళ్లాలని నాకు ఉంది. ప్రపంచంలోని ప్రముఖులను తీసుకొని వెళ్లాలని నాకు ఉంది” అని ఏడుస్తూంది. “అయ్యో నా జీవితంలో నేనేమీ కావాలనుకున్నానో అది అయితే ఎంత బాగుండును” అంటుంది.

అపుడు ఒకరోజు ఒక పెద్ద సమూహపు ప్రజలు సముద్రం ఒడ్డుకు వచ్చారు (మార్కు 4). ఒక వ్యక్తి ఆ చిన్న నావలోకి వచ్చారు. అక్కడున్న ప్రజలకు బోధించడం ప్రారంభించారు. అకస్మాత్తుగా ఆ చిన్న నావ, తాను మోస్తున్నది ప్రపంచంలో అతి ప్రాముఖ్యమైన వ్యక్తి అని, ఆయన దేవుని కుమారుడు అని గుర్తించింది. ఆయన దేవుని రాజ్యమును గూర్చి బోధిస్తూ ఉండగా ఆ చిన్న నావ ఈ విషయం గుర్తించింది (మత్తయి 13:2-3).

అడవిలో అన్ని చెట్ల కంటె ఎత్తుగా నిటారుగా ఉండాలనుకున్న మూడవ చెట్టు కూడ నరికివేయబడి క్రింద పడవేయబడింది. ఇది నిరుత్సాహ పడిపోయి అంటుంది - “నిటారుగా నిలువబడి దేవునిని మహిమపరచాలనే నా ఉద్దేశ్యం ఎప్పటికీ పోయింది” అని. తాను ఇక ఎన్నటికి నిటారుగా నిలువబడి దేవునిని మహిమపరచలేను అనుకుంటుంది ఈ మూడవ చెట్టు.

గాని యెరూషలేములో ఒక మనుష్యుడు చెట్టుకు వ్రేలాడదీయబడాలని శిక్ష విధించబడ్డాడు (అపొ॥కా 5:30).

ఒక రోమా సైనికుడు ఆ చెట్టును తీసికొని దాని నుండి ఒక శిలువను తయారుచేసాడు. ఆపుడు ఆ చెట్టు ఇలా అరుస్తుంది- “నాకు ఎవరిని చంపడం ఇష్టం లేదు”. గాని యేసయ్య ఆ చెట్టు పైన, ఏ చెట్టయితే నిటారుగా నిలువబడి దేవునిని మహిమ పరచాలనుకుందో ఆ చెట్టు పైన శిలువ వేయబడ్డారు. ఆ చెట్టుపైన యేసయ్య మన పాపాన్ని మోసి నిత్య నిరీక్షణ సాధ్యం చేసారు (I పేతురు 2:24).

3వ చెట్టు ఉద్దేశ్యము ఆ అడవి మొదటిలో నిటారుగా నిలువబడి దేవుని మహిమ పరచాలని. గాని ఒక బహిరంగ బాటలో, యూదా రాజ్యంలో ఆ చెట్టు నిలువబడాలని దేవుని ఉద్దేశ్యం. ఈ చెట్టు ఒక మరణ సాధనముగా మారి తన కుమారుని పైకి ఎత్తుట ద్వారా ప్రపంచాన్ని రక్షించుటకు వాడబడాలని దేవుని ఉద్దేశ్యము. ఈ చెట్టుకు ఒక సూచన పట్టీ, హెబ్రీ, గ్రీకు, లాటిన్ భాషలలో ఇలా ఉంది - “యూదుల రాజు ఈయన” (లూకా 23:38). అన్ని చెట్ల కంటె

పొడవుగా ఈ చెట్టు (శిలువ రూపంలో) నిలువబడింది. పౌలుతో పాటు మిలియన్లు శిలువ యందు అతిశయపడుతున్నారు (గలతీ 6:14).

ఇపుడు నీవు ఏమి కావలెననుకుంటున్నావో ఆ ఉద్దేశ్యము గురించి? జీవితంలో నీ ఉద్దేశ్యమేమిటి? మానవ సంబంధమైనది సాధించి స్వయం అతిశయమా? లేక దేవుని చిత్తానికి లోబడి ఆయన విధానంలో ఆయనను మహిమపరచడమా?

**Acrostic Lesssons :**

ఏక్రోస్టిక్ అనేది ఒక పద్యము. లేదా కొన్ని పదాలు కలిగిన వరుస పంక్తులు. సాధారణంగా ప్రతి పంక్తిలోని మొదటి అక్షరంతో వరుసగా చేర్చితే ఒక పేరు గాని, ఒక మోటో గాని, ఒక వర్తమానం గాని తయారవుతుంది. ఈ పాఠలోనివి సిద్ధపడడానికిగాను ఈ క్రింది విషయాలు కూడా ఉండాలి. ప్రతీ మాట వివరించాలి (define). ఒకో మాటకు 2 లేక 3 లేఖనాలు వాడాలి. వ్యక్తిగతమైన అనుభవం ద్వారా మరియు బైబిలు కథ ద్వారా ప్రతీ మాట యొక్క భావము ఉండాలి.

ప్రతీ పాయింట్‌కి సమానంగా సమయం ఇవ్వు. (ఉదా : 9 నిమిషాల ఉపన్యాసం 60 సెకండ్ల కంటె తక్కువ సమయం తీసుకుంటుంది. మాటలో 9 అక్షరాలు ఉంటే పరిచయానికి, ముగింపునకు సమయం ఆదా అవుతుంది. దృశ్య సాధనంగా తెల్లబోర్డు ఉపయోగించుట ద్వారా, నీవు ఒక పాయింట్ నుండి మరొక పాయింట్‌కి వెళ్తున్నపుడు నీ ప్రేక్షకులు తేలికగా నిన్ను అనుసరించగలరు.

**క్రైస్తవ లక్షణాలు Christian Qualities :**

**C**are - శ్రద్ధ

**H**onest - **నమ్మకము**

**R**everent - **గౌరవము**

**I**mportant - **ప్రాముఖ్యము**

**S**anctified - **పరిశుద్ధపరచబడి**

**T**rust Worthy - **విశ్వసించదగిన**

**I**ndustious - **కష్టించి పనిచేయగల**

**A**ffable - **స్నేహపరమైన**

**N**ice - **చక్కని**

**What Christ Can be to you క్రీస్తు ప్రభువు నీకేమి కావలెను :**

**C**onqueror - **జయశీలి**

**H**ealer - **స్వస్థపరచువాడు**

**R**edeemer - **విమోచకుడు**

**I**ntersessor - **విజ్ఞాపనకర్త**

**S**on - **కుమారుడు**

**T**eacher - **ఉపాధ్యాయుడు**

**Leader Action నాయకుని చర్య : (క్రింది మాదిరి చూడు)**

| | | |
|---|---|---|
| **L**earn | - | **నేర్చుకొను** |
| **E**nvision | - | **దర్శనం** |
| **A**ccomplish | - | **నెరవేర్చు** |
| **D**evote | - | **సమర్పణ** |
| **E**ndure | - | **సహించు** |
| **R**ead | - | **చదువు** |
| **S**erve | - | **సేవించు** |

**How Leaders Help Others : నాయకులు ఇతరులకు ఎలా సహాయపడతారు?**

| | | |
|---|---|---|
| **L**isten | - | **వినుట** |
| **E**nthuse | - | **ఆతురము** |
| **A**ct | - | **చర్య** |
| **D**elegate | - | **బదలాయించు** |
| **E**ducate | - | **చదివించు** |
| **R**eward | - | **బహుమతి** |
| **S**acrifice | - | **త్యాగము** |

**గొప్ప నాయకులు :**

**Learn నేర్చుకో :**

గతంలోని గొప్ప నాయకులను ఒకసారి చూస్తే వారు బాగానే నేర్చుకొనిన వ్యక్తులని తెలుస్తుంది. నేర్చుకొనుట అనేది చదువుకొనుట ద్వారా గాని, వ్యక్తిగతంగా నేర్చుకొనుట ద్వారా గాని వస్తుంది. ఏది ఏమైనాగాని ఈ నాయకులు జ్ఞానం కొరకు దాహం గలవారు.

**మోషే :**

ఉదాహరణకి మోషే గొప్ప నాయకుడు మరియు చాలా విద్యావంతుడు కూడా. “మోషే ఐగుప్తీయుల సకల విద్యలను అభ్యసించి మాటల యందును, కార్యముల యందును ప్రవీణుడై యుండెను” (అపొ॥కా 7:22).

**పౌలు :**

పౌలు ఒక గొప్ప నాయకుడు మరియు విద్యావంతుడు. ఫేస్తు అను అధికారి పౌలు యొక్క విద్యను గురించి మంచిగా లేని మాటను మాట్లాడాడు. “నీవు వెఱ్ఱివాడవు. అతి విద్య వలన నీకు వెఱ్ఱి పట్టినది” అంటూ ఫేస్తు పౌలును గురించి చెడుగా మాట్లాడాడు (అపొ॥కా 26:24). దానిని పౌలు తిరస్కరించాడు. ఏమైనా గాని పౌలు గొప్ప విద్యావేత్త.

**తిమోతి :**

తిమోతి గొప్ప శక్తి గల యువ నాయకుడు మాత్రమేగాక ఆధ్యాత్మిక విద్యనభ్యసించినవాడు. పౌలు తిమోతితో చెబుతున్నాడు

– క్రీస్తు యేసు నందుంచవలసిన విశ్వాసము ద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తి గల పరిశుద్ధ లేఖనములను బాల్యము నుండి నీవెరుగుదువు గనుక, నీవు నేర్చుకొనినది రూఢియని తెలిసికొన్నవి యెవరి వలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలిసికొని, వాటి యందు నిలుకడగా ఉండుము" అని.

## యేసు ప్రభువు :

యేసు ప్రభువు ప్రపంచము యొక్క అతి గొప్ప నాయకుడు. ఆయన జ్ఞానము పుస్తక జ్ఞానము కంటే అధికమైంది. ఆయన తాను అనుభవించిన శ్రమల ద్వారా విధేయతను నేర్చుకొన్నారు (హెబ్రీ 5:8). యేసు ప్రభువు విధేయతను నేర్చుకొన్నారు. ఎందుకంటే ఆయన సరియైన దృక్పథాలు నేర్చుకొన్నారు గనుక. దృక్పథాలు (Attitude) నేర్చుకోవడం అనేది పుస్తక అధ్యయనము లానే ముఖ్యమైంది.

అధికారులకు లోబడి ఉండే దృక్పథాన్ని నీవు నేర్చుకున్నావా? కృతజ్ఞత కలిగి ఉండే దృక్పథాన్ని నీవు సంపాదించావా? క్షమించగలిగే దృక్పథం నీకుందా? ఇతరులను ప్రేమించే విషయం ఏమిటి? యేసు ప్రభు ప్రజలను చేర్చుకున్నారు. వారికి బోధించారు. తద్వారా వారికి రక్షింపబడే జ్ఞానం కలిగింది. నాయకులు తమ జ్ఞానాన్ని ఇతరులతో పంచుకుంటారు.

## దర్శనం లేదా కల Envision :

దీని భావము కల – అంటే భవిష్యత్‌లో దానిని గురించి చూడడం. కలలు కనేవాడు దర్శనం కలిగి ఉంటాడు. అందుచే అసాధ్యమైన దానిని చూచుటకు శక్తిని పొందుతాడు. నాయకుడు సమూహానికి ఆవలివైపున చూస్తాడు. ప్రస్తుత దినం లేక సంవత్సరము ఆవలిని చూస్తాడు. నాయకుడు భవిష్యత్‌ను, అభివృద్ధిని సాధ్యపరచే పథకాల ద్వారా చూస్తాడు. ప్రజలు ఒకే గమ్యం కోసం పనిచేస్తున్నట్టు నాయకుడు చూస్తాడు.

ఒక పని ఏవిధంగా చేయాలో ఆలోచిస్తాడుగాని జయాన్ని ఆటంకపరిచే సమస్యల గురించి ఆలోచించడు. నాయకుడు తన దృక్పథం వల్ల రానైయున్న సమస్యలు చూస్తాడు వాటిని ఎలా విడిపించుకోవాలో మార్గాలు వెదుకుతాడు. సమస్యను పరిష్కరించే ఈ స్వభావం మంచిది. మంచిగా ఆలోచించేవారు పనులు ఎలా జరగాలి అని ఆలోచన చేస్తారు. గాని, పనులు జరుగకపోవ డానికి కారణాలు ఊహించరు. దర్శనము అనేది నాయకుని యొక్క అతి ప్రాముఖ్యమైన లక్షణము లేదా సామర్థ్యము.

## నెరవేర్చు – Accomplish :

నాయకుని నెరవేర్పు. దీని భావమేమంటే నాయకులు తమ పనిని విజయవంతమైన ముగింపునకు తెచ్చారు అని. కోరిన ఫలితం రావాలని నాయకులు పని నిర్వర్తిస్తారు.

వాస్తవానికి ఒక గురి నిర్దేశించకుండా పని అయిపోయింది అనే తలంపు అర్థం లేనిది. అందువల్ల నాయకులు ఒక ప్రత్యేక మైన గురి కలిగి పనిచేస్తారు. గనుక నాయకులు ఎక్కువ పని ముగిస్తారు లేదా నెరవేరుస్తారు. గమ్యం అనేది ప్రత్యేకమైనది.

**ఉదా :** మేక్‌కి ఒక గురి ఉంది. అతని గురి ఏమంటే ఈ సంవత్సరం చాలా ఉపన్యాసాలు ఇవ్వాలని. అలాంటి గురి సామాన్యమైంది. ఉదా : చాలా ఉపన్యాసాలు అనే దాని భావన ఏం చేస్తుంది? ఈ గురి ప్రత్యేకమైంది లేదా స్పష్టమైంది కాదు అందువల్ల సరిగా అనుసరించలేరు. మరొక రకంగా చూస్తే మార్కునకు ఈ సంవత్సరము 50 ఉపన్యాసాలు సంఘ గ్రూప్‌లకు, బైబిల్ తరగతులకు ఇవ్వాలని ఒక గురి ఉంది. మార్కు ఆదివారం ఉదయాలు, బుధవారం

రాత్రులు తమ స్థానిక సంఘంలో మాట్లాడవలసి ఉంది. మార్కు యొక్క గురి ఖచ్చితమైంది. తన గురిని సకాలంలో చేరుకొనుటకు గాను ఒక ప్రోగ్రామ్ కూడా తయారుచేయబడింది.

1969లో రిచర్డ్ ఆల్ట్‌మేన్, లేడ్ & లీడర్స్ మొదటి టీమ్‌లో సభ్యుడు. గమ్యం ఏర్పరచుకొనే రోజున సంవత్సరంలో 50 ఉపన్యాసాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. రిచర్డ్ ఆయన గురిని చేరుకున్నారు. చాలా మంది లేడ్స్ రిచర్డ్ రికార్డును బద్ధలు చేయాలని గురిపెట్టుకున్నారు. ఈ రికార్డు బ్రద్ధలు అవుతుంది గాని దానికి ఒక ప్రత్యేకమైన గురి ఉన్నతమైన నిర్వహణ కావాలి.

ఉన్నతమైనది సాధించాలనే కోరిక గలవారు నాయకులు. సాధించడం అంటే ఒకో మెట్టు సమర్ధవంతంగా వేస్తూ గమ్యాన్ని చేరుకోవడం. ఒక గురిని చేరుకోవడానికి సం॥లోని 365 రోజులు వాడుకొనడం ద్వారా పూర్తి నెరవేర్పు అనేది జరుగుతుంది.

గురి ఏర్పరచుకోవడం అనేది నాయకుల యొక్క సహజ అలవాటు. గురి అనేది హేతువు కలిగి ఉండాలి. ఒక యోగ్యమైన పని కొరకు ఎల్లప్పుడు గురి ఏర్పరచుకో.

**Devote – ఇవ్వు, సమర్పించు :**

Leader అనే మాట Spelling లో "D" అక్షరం మధ్యగా ఉంది. గనుక మనం నాయకత్వము యొక్క ప్రాధాన్యతను గురించి మాట్లాడుదాం. ఆత్మీయమైన నాయకత్వము సమర్పణ కలిగిన నాయకునిపై ఆధారపడి ఉంది. చరిత్రలో ఒకసారి ఒక సమర్పణ (Devote) గల నాయకుడు ప్రపంచాన్నే రక్షించాడు. ఈ డివోట్ నాయకుడు నోవహు. ఇతడు నమ్మకంగా దేవుని సేవించాడు. ప్రభువు యొక్క ఆజ్ఞలనన్ని టికి విధేయుడైనాడు. నాయకుని హృదయాంతరంగంలో లోతైన సమర్పణ అనేది నాయకత్వానికి అవుసరం. నిజమైన సమర్పణ (Devotion) తో నాయకుడు ఒక పనికి అంకితమయినవాడు. నాయకుని తనను తాను ఇచ్చుకొనేలా, తన సమయాన్ని, ధనాన్ని, శక్తి, హృదయాన్ని, ఆత్మను ఇతరులను నడిపించుటకు కారణమయ్యేది సమర్పణ (Devotion) శక్తి.

మోషే, అబ్రహాము, యిర్మియా, దానియేలు, పౌలు అనువారు సమర్పణ గల నాయకులకు ఉదాహరణలు (Devoted Leaders). ఈ దినం మనకు ఏమి కావాలనంటే దేవునికి సమర్పణ గల (Devotion to God) నాయకులు.

**Endure – సహించు :**

క్రీస్తు యేసు యొక్క మంచి సైనికుని వలె శ్రమను అనుభవించు అని పౌలు యౌవన నాయకుడైన తిమోతికి చెబుతున్నాడు. II తిమోతి 2:3 నమ్మకంగా ప్రభువును సేవించుటకుగాను గొప్ప ఒత్తిడిని అనుభవించిన మంచి నాయకునిగా పౌలు మంచి ఉదాహరణ. ఇతర నాయకులు కూడా కష్టాలు, నిరుత్సాహాలు, ఒంటరితనం, హింస ఇంకా ఇతర సమస్యలు అనుభవించారు. ఆనందము కంటే అభివృద్ధి ప్రాముఖ్యమైంది గనుక నాయకులు అనుభవిస్తారు. లేదా సహిస్తారు. నాయకులు వదిలివేసేవారు కారు. నాయకులు పనులు ప్రారంభించడమే గాక వాటిని ముగిస్తారు. నాయకులు చివరి వరకు సహించుకుంటారు. యౌవన నాయకులు వారు ప్రారంభించిన ప్రణాళికను ముగిస్తారు. ఉదా : నీవు పాఠశాల బ్యాండ్‌లో వాడబడుతున్నట్లయితే సంవత్స రాంతము వరకు దానికి కట్టుబడి ఉండు. నీవు ప్రారంభించిన దానిని ముగించుటకు ఒక అలవాటు చేసుకో.

పాత నిబంధనలో ఓపికతో గొప్ప సమస్యలను సహించిన యోబును గురించి చదువుతాము. అతడు విశ్వాస జీవితాన్ని జీవించాడు. యాకోబు అంటాడు – "శోధన సహించువాడు ధన్యుడు" అని (యాకోబు 1:12). పౌలు అంటున్నాడు

– "స్థిరులను, కదలనివారును, ప్రభువు కార్యాభివృద్ధి యందు ఎప్పటికిని ఆసక్తులునై యుండుడి" (I కొరింథి 15:58)

### చదువు – Read :

నాయకులు చదవరులు. నాయకత్వ అభివృద్ధికి ఏది అవుసరమో అది ఎరిగినవారు. హారి ట్రూమెన్‌గారు కళాశాలకు వెళ్లలేదు, గాని ఆయన 3,000 పుస్తకాలు చదివారు. ట్రూమెన్‌గారు అమెరికన్ ప్రెసిడెంట్ కావడానికి ఎలా సిద్ధపడ్డారు? చదివి! జిమ్మి కార్టర్ ప్రెసిడెంట్‌గా సిద్ధపడడానికి ఒక ప్రధాన అంశం చదువు. చాలా మంది ప్రెసిడెంట్ కావాలనుకుంటారు. సెనేటర్ మొండేల్, జిమ్మి కార్టర్ వైస్ ప్రెసిడెంట్ (Running Mate) ఇతరులందరి మీద ఎన్నుకోబడడానికి వారందరు మంచిగా పలుకబడి ఉన్నా గాని మొండేల్ ఎన్నుకోబడడానికి కారణం ఏంటి?

మొండేల్ ఇలా చెబుతున్నాడు – "నేను కార్టర్ వద్దకు వెళ్లక ముందు కాన్ఫరెన్స్‌కు అవుసరమైన నాకు దొరికిన పుస్తకాలను, వ్రాత ప్రతులను బాగా చదివాను". చదువడం ద్వారా తాను ఎటువంటి వ్యక్తిని కలుసుకుంటున్నాను తెలిసికొని సిద్ధపడి మొండేల్, కార్టర్‌తో సమర్ధవంతంగా సంభాషించగలిగారు.

ఇతరులు ఏమి నేర్చుకున్నారో అనే దానికి చదువు ద్వారం తెరుస్తుంది. చదువు బ్రతికినవారి నుండి, చనిపోయినవారి నుండి కలిగి జ్ఞానము. వ్రాయుట వల్ల వాస్తవాలు, కథలు, ఫిలాసఫీస్, ముందు తెలిపినవి, స్థలాల బొమ్మలు, ప్రజలు, వారి చరిత్ర భద్రపరచబడుతుంది.

నాగరికతల, సంస్కృతుల, మతాల, రాజకీయాల జ్ఞానము కేవలం చదువుట ద్వారానే లభిస్తుంది.

చాలా జ్ఞానము అనేది కేవలం చదువుట ద్వారానే పొందవచ్చు. ఉదా : ఈ దినాన మానవుని పట్ల దేవుని చిత్తమేదో తెలిసికొనే ఒకే ఒక మార్గము. ఏమి వ్రాసి ఉంచబడిందో అనేది తెలిసికొనడం ద్వారా, మొదటి శతాబ్దపు క్రైస్తవులు చదువుటకు ప్రోత్సహింపబడిరి. పౌలు అంటున్నాడు "సహోదరులందరికిని యీ పత్రిక చదివి వినిపించవలెనని ప్రభువు పేర మీకు ఆన బెట్టుచున్నాను" (I థెస్సలోని 5:27). చదువుట ద్వారా ఏమి వ్రాయబడిందో వెదుకుట ద్వార ఘనత వస్తుంది. "వీరు థెస్సలోని కలో యున్నవారి కంటె ఘనులై యుండిరి. గనుక ఆసక్తితో వాక్యమును అంగీకరించి పౌలును, సీలయు చెప్పిన సంగతులు ఆలాగున్నవో లేవో అని ప్రతి దినము లేఖనములను పరిశోధించుచు వచ్చిరి" (అపొ॥కా 17:11).

నాయకులు చదువరులు అని గుర్తుంచుకో. ఇది మతంలో, విద్యాభ్యాసంలో, పరిశ్రమలో, ప్రభుత్వంలోనూ వాస్తవం.

### Serve – సేవ చేయి :

క్రైస్తవ నాయకులు దేవుండ్లు కాదు గాని దేవుని చిత్తాన్ని చేసేవారు. క్రైస్తవ నాయకులు ప్రభువులు కాదు గాని సేవకులు. ఈ ఉద్దేశ్యముతోనే క్రీస్తు ప్రభు కొరకు నాయకులు ఇతరులను నాయకుడైన ప్రభువు, రాజునొద్దకు నడుపుతారు.

### దేవుని వాక్యము ఎటువంటిది? – (What the word God is Like) :

అనేక విషయాలను తెలియచేసే చాలా వస్తువులతో దేవుని వాక్యం పోల్చబడింది. దీనిలోని ఒకో అంశం ఒకో వస్తువు (Object) వల్ల వివరింపబడింది. నీ Object ను నీ సమయం వచ్చేంతవరకు భద్రపరచి నీ పాఠంలో వాడు. ప్రతీ Object ను దాని లక్షణాలను దేవుని వాక్య లక్షణాలతో పోల్చు. (దీనిలోని కొన్ని అంశాలు Gus Nicholas, Sermon Outline నుండి).

**I. అగ్ని – నా మాట అగ్నివంటిది కాదా? ....... (యిర్మీయా 23:29)**

**A.** అగ్నికి కరిగించే శక్తి ఉంది. అలానే దేవుని వాక్యం కూడా.

**B.** అగ్నికి శుద్ధి చేసే శక్తి కూడా ఉంది. అలానే దేవుని వాక్యం కూడా (I పేతురు 22:22–24)

**II. సుత్తి – బండను బద్ధలు చేయు సుత్తి వంటిది కాదా? (యిర్మీయా 23:29–30)**

**A.** సుత్తి బండలను పగులగొడుతుంది. రంధ్రాలు చేస్తుంది.

**B.** అలానే దేవుని వాక్యము సత్యము అనే దానిని దిగగొట్టి గుండెను పగులగొడుతుంది.

**III. A.** దీపము – నీ వాక్యము నా పాదములకు దీపమును, నా త్రోవకు వెలుగునై యున్నది (Psalm 119:105)

**B.** సువార్త ప్రకాశము – దేవుని స్వరూపియై యున్న క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము (II కొరింధు 4:4)

**C.** తిన్నని, ఇరుకు మార్గమున ప్రకాశించును – జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆదారి సంకుచితమునై యున్నది. దాని కనుగొనువారు కొందరే (మత్తయి 7:14).

**IV వర్షము మరియు హిమము (మంచు) :** వర్షమును హిమమును ఆకాశము నుండి వచ్చి అక్కడికి ఏలాగు మరలక భూమిని తడిపి ...... ఆలాగే నా నోట నుండి వచ్చు వచనమును ఉండును (యెషయా 55:10–11)

**A.** వర్షము, హిమము (ఆకాశము నుండి) పరలోకము నుండి ఏలాగు వచ్చునో ఆలాగే దేవుని మాట కూడ పరలోకము నుండి వచ్చును.

**B.** వర్షము, హిమము తిరిగి నూతనపరచి (Refresh) శుభ్రపరచునో అలాగే దేవుని మాట కూడా ఉత్తేజపరచి శుభ్రపరచును.

**V రొట్టె :**

**A.** ఆధ్యాత్మికమైన ఆహారము – మనుష్యుడు రొట్టె వలన మాత్రము కాదు గాని దేవుని నోట నుండి వచ్చు ప్రతీ మాట వలన జీవించును (మత్తయి 4:4).

**B.** పాలు – క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారై నిర్మలమైన వాక్యమను పాల వలన రక్షణ విషయములో ఎదుగు నిమిత్తము ఆ పాలను ఆపేక్షించుడి (I పేతురు 2:2).

**C.** మీరు పాలు త్రాగవలసినవారే గాని బలమైన ఆహారము తినగలవాడు కాదు. మరియు పాలు త్రాగు ప్రతివాడును శిశువే గనుక నీతి వాక్య విషయములో అనుభవము లేనివారైయున్నారు (హెబ్రీ 5:12:14).

**VI వైద్యపరమైన మందు :**

**A.** స్వస్థపరచే శక్తి – ఆయన తన వాక్కును పంపి వారిని బాగు చేసెను. ఆయన వారు పడిన గుంటలో నుండి వారిని విడిపించెను (Psalm 107:20)

**B.** వైద్యుడు – అందుకు యేసు – రోగులకే గాని ఆరోగ్యము గలవారికి వైద్యుడక్కరలేదు (లూకా 5:31).

**C.** సువార్త టానిక్ – ద్వేషము స్థానంలో ప్రేమ; భయం స్థానంలో భద్రత, అవిశ్వాస స్థానంలో విశ్వాసము, బలహీనతలో బలము, దుఃఖంలో ఆనందం.

**VII ఖడ్గము :**

**A.** ఎఫెసి 6:17 – రక్షణయను శిరస్త్రాణమును, దేవుని వాక్యమను ఆత్మఖడ్గమును ధరించుకొనుడి.

**B.** 2 కొరింధి 10:4 – మా యుద్ధోపకరణములు శరీర సంబంధమైనవి కాదుగాని దేవుని యెదుట దుర్గములను పడద్రోయ జాలినంత బలము కలవై యున్నవి.

**C.** హెబ్రి 4:12 – ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలము గలదై యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను, కీళ్లను మూలుగును. విభజించునంత మట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది.

**VIII అద్దము :**

**A.** యాకోబు 1:21-25 – అందుచేత సమస్త కల్మషమును, విఙ్ఞవీగుచున్న దుష్టత్వమును మాని లోపల నాటబడి మీ ఆత్మలను రక్షించుటకు శక్తిగల వాక్యమును సాత్వీకముతో అంగీకరించుడి. మీరు వినువారు మాత్రమైయుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ వాక్య ప్రకారము ప్రవర్తించు వారునై యుండుడి. ఎవడైనను వాక్యమును వినువాడైయుండి దాని ప్రకారము ప్రవర్తింపని వాడైతే, వాడు అద్దములో తన సహజ ముఖమును చూచుకొను మనుష్యుని పోలియున్నాడు. వాడు తన్ను చూచుకొని అవతలికి పోయి వాడెట్టివాడో వెంటనే మరచిపోవును గదా. అయితే స్వాతంత్ర్యము నిచ్చు సంపూర్ణమైన నియమములో తేరి చూచి నిలుకడగా ఉండువాడెవడో వాడు విని మరచువాడు గాక, క్రియను చేయు వాడైయుండి తన క్రియలో ధన్యుడగును.

**B.** 2 కొరింధి 3:18 – మనమందరమును ముసుగు లేని ముఖముతో ప్రభువు యొక్క మహిమను అద్దము వలె ప్రతిఫలింపజేయుచు, మహిమ నుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మ చేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము.

**IX విత్తనము – లూకా 8:11 ఈ ఉపమాన భావమేమనగా, విత్తనము దేవుని వాక్యము**

**A.** విత్తనము ఎదిగి దానికున్న అవకాశాన్ని బట్టి ఫలించును.

**B.** దేవుని వాక్యము ప్రజలు మంచి, యదార్థమైన హృదయంతో ఎదుగునట్లు చేయుము.

# చేయుటకు 125 + పనులు

లేడ్స్ టు లీడర్స్ విషయంలో చేయుటకు 125 + పనులు అనునది పోటీ లేని సందర్భం. అభివృద్ధికి సంబంధించిన 5 విషయాలలో ఈ సందర్భం కన్పిస్తుంది. జ్ఞానము, సేవ, భావ వ్యక్తీకరణ, బాధ్యత మరియు వెంబడించడం / నడిపించడం అనునవి. ప్రతి గమ్యంకి కొంత విలువ ఉంది. ఈ విలువ సందర్భాన్ని బట్టి మారుతూ ఉంటుంది. విద్యార్థులు అర్హులు, మంచిగా చేసేవారై ఉండు లాగున చూడు. వృద్ధి చెందే భాగంలో విద్యార్థులు ఎన్ని పాయింట్స్ సంపాదించాలో వారు గమ్యం ఏర్పరచుకొనాలి. (ఉదా : ఒక సం॥లో 1,000 పాయింట్స్ అయితే 5 వృద్ధి భాగాలలో ఒకో దానిలో 200 పాయింట్స్ పొందాలి. ఈ గమ్యం పొందడానికి నెలకి 100 పాయింట్స్ చొప్పున 10 నెలలు చేయాలి. ఈ పాయింట్స్ పద్ధతి వల్ల ఒకడు పరలోకానికి చేరడు. ఇవి కేవలం విద్యార్థి యొక్క అభివృద్ధిని అంచనా వేయడానికి వారికి ఒక సవాలు. విద్యార్థులు దీని మీద వ్యక్తిగతంగా చేయొచ్చు. కుటుంబంతో కలిసి లేక మెంటర్‌తో కలిసి గ్రూప్‌గా కూడ చేయవచ్చు. మంచి సమరయుడు, శతాధిపతి లాంటి అంశాలు కూడా సందర్భంలో లెక్కించవచ్చు.

**జ్ఞానము (Knowledge)**

1. నాయక ప్రమాణములు వాటి అర్థాలు కంఠత (25 పాయింట్స్).

2. బైబిలులో చెప్పబడిన మంచి నాయకులను గురించి వారి జీవిత కథలను నేర్చుకొనుట (15 పాయింట్స్).

    - ❖ నోవహు – ఒక నిర్మాణకుడు (ఆది 6 అధ్యాయం)
    - ❖ అబ్రహాము – హెబ్రీ జాతి స్థాపకుడు (ఆది 12 అధ్యాయం)
    - ❖ మోషే – శాశనపతి, యూదా ప్రజలకు శాసశాధిపతి (యోహాను 1:17)
    - ❖ యిత్రో – నిర్గమ 4:18; 18:1-12.
    - ❖ యోసేపు – ఆది 37, 39-47.
    - ❖ యెహోషువ – యెహోషువ 1-24 అ॥లు
    - ❖ సమూయేలు – I సమూయేలు 1-16 అ॥లు
    - ❖ ఏలియా – I రాజులు 17-21, II రాజులు 1-2:1

- యోషియా - II రాజులు 22-23:30; II దిన వృత్తాంతాలు 34-35
- నెహెమ్యా - నెహెమ్యా 1-13
- దానియేలు - దానియేలు 1-12
- అంద్రేయ - మార్కు 13:3; యోహాను 1:35-45
- పేతురు - మత్తయి 4:18-20
- యేసు ప్రభువు - సువార్తలు
- పౌలు - అపొ॥ కార్య 9, 13, 22, 26 అధ్యాయాలు
- బర్నబాస్ - అపొ॥కార్య 4:36-37; 9:27; 11:19-30; 13:2-14.

3. మంచి పౌరుని యొక్క పది లక్షణాలు నేర్చుకొనుట (10 పాయింట్స్).

- సత్యమును ప్రేమించుట
- సత్యమును చెప్పుట
- వ్యక్తిగతంగా బాధ్యత స్వీకరించుట
- నిష్కల్మషమైన మనసు (Fair Mind)
- ఆర్థికపరమైన బాధ్యతలను అంగీకరించుట
- సాంఘికపరమైన ఒత్తిడికి (Obligation) అంగీకరించుట
- అన్ని జాతుల వారి పట్ల గౌరవం
- నమ్మకమైన జీవితం
- ఇతరులకు సేవ చేయడంలో ఆసక్తి
- దయను ప్రేమించడం (Love Mercy)
- న్యాయాన్ని అన్వేషించడం.

4. బైబిలులో చెప్పబడిన పది మంది చెడ్డ నాయకులు - వారి కథలు నేర్చుకో (15 పాయింట్స్)

- ఫరో - నిర్గమ 3:10; 4:21-6; 7:10-32
- నాదాబు - లేవి 10
- అబీహు - లేవి 10
- ఆకాను - యెహోషువ 7
- ఆహాబు - I రాజులు 16:28-32; II రాజులు 9

- ❖ యెజెబెలు – I రాజులు 16:30; 18:24; 21:1–23
- ❖ యూదా – లూకా 6:16; 22:1–6
- ❖ దేమా – కొలస్సి 4:14; ఫిలిమోను 24; II తిమోతి 4:10
- ❖ కంచరివాడైన అలెక్సంద్రు – II తిమోతి 4:14, 15
- ❖ ధియొత్రేఫే – III యోహాను 9:10

5. క్రింద నున్న పట్టీ నుండి చెడ్డ నాయకుని యొక్క పది లక్షణాలు చూడు (20 పాయింట్స్).

- ❖ స్వార్థం
- ❖ ముక్కోపి
- ❖ అపనమ్మకం
- ❖ భవిష్యత్ మీద నమ్మికలేకపోవడం (Pessimism)
- ❖ అసూయ
- ❖ పగ
- ❖ బిడియం
- ❖ భయం
- ❖ గర్వం
- ❖ వేషధారణ
- ❖ అమాయకత్వం
- ❖ డబ్బు కోసం, అధికారం కోసం, శరీరం కోసం కాంక్ష

6. క్రైస్తవ నాయకుని యొక్క పది లక్షణాలు (25 పాయింట్స్)

- ❖ మానవుల యెడల సున్నితత్వము
- ❖ అందరి యెడల గౌరవం
- ❖ అధికారుల పట్ల గౌరవం
- ❖ దర్శనం
- ❖ క్రీస్తు ప్రభువులో విశ్వాసం
- ❖ దేవుని మాటగా బైబిలు నందు నమ్మకం
- ❖ బాధ్యత గల మనసు

- ప్రజలందరి యెడల ప్రేమ
- మతాసక్తి
- నమ్మకత్వము

7. ఒకనిని పతనం చేసే 12 సత్యాలు తెలిసికో (15 పాయింట్స్)

- తెలియని తత్వము (ignorance)
- భవిష్యత్‌పై నమ్మికలేకపోవడం (Pessimism)
- అంధత్వము
- గర్వము
- సహనం లేకపోవడం
- గురిలేకపోవడం
- Incompatibility
- ఈర్ష
- స్వంత మహిమ
- అజాగ్రత్త
- గాలికబుర్లు (Gossip)
- వేషధారణ

8. ఒక నిర్మాణకుని పది లక్షణాలు నేర్చుకో (20 పాయింట్స్)

- కల – గమ్యం ఏర్పరచుకో
- దర్శనం
- పథకాలు
- సృష్టించే లక్షణం (Creativity)
- నష్టాన్ని ఎంచడం
- జ్ఞానం
- తెలివి
- వివేచన
- సహనం

❖ గోజాడు

9. ఒకేసారి 100 వచనాలను కంఠత నేర్చుకొని Centurion of Scripture అనే బంగారు పతకమును పొందు (100 పాయింట్స్)

10. Bible Knowledge పతకము పొందు (100 పాయింట్స్) నాయకత్వ పతకాలు అనే అంశం చూడు

11. "సంఘ చరిత్ర" పాఠాలు పూర్తి చేయి (100 పాయింట్స్)

12. ఒక ఉపన్యాసాన్ని రకరకాల విధానాలలో ఎలా రూపొందించాలో నేర్చుకో (100 పాయింట్స్)

13. లేఖనాలు కంఠస్తం చేయి (వచనం, అధ్యాయం, పుస్తకం, ప్రసంగం). కొన్ని సలహాలు క్రింద ఇవ్వబడ్డాయి. ఎక్కువ వాక్య భాగాలను కంఠస్తం చేయడానికి విద్యార్థులను ప్రోత్సహించు (వచనంకి 5 పాయింట్లు)

❖ యెహోషువ 1:6

❖ యెహోషువ 24:15

❖ I సమూయేలు 17:45

❖ మత్తయి 5:16

❖ I కొరింథి 4: 16

14. బైబిలు రిఫరెన్స్ పుస్తకాలు, ఆన్‌లైన్ బైబిలు వివరాలు ఎలా ఉపయోగించాలో నేర్చుకో (100 పాయింట్స్). ఒక పెద్ద ఎవరైన వర్క్‌షాపును సంఘ లైబ్రరీలోని విద్యార్థులతో నిర్వర్తిస్తే మంచిది. ఒక మాటను, ఒక అంశాన్ని లేదా ఒక వచనాన్ని ఈ ఆధారాలన్నీ ఉపయోగించి పూర్తిగా చదువు. నీవు నేర్చుకొనిన దానికి నోట్స్ రాసుకో, ఏ పుస్తకాలు వాడాలో రాసుకో. నీవు వ్రాసుకొనిన నోట్స్ ఒక నాయకుడు, బోధకుడు లేదా పెద్ద ఎవరైనా దానిని పునః పరిశీలించాలి (Reviewed).

❖ బైబిలు డిక్షనరి – పదాలకు, పేర్లకు అర్థాలు ఇస్తుంది.

❖ బైబిలు నిఘంటువు (Concordance) అదే మాటతో ఉన్న పాసేజ్‌లన్ని ఇస్తుంది.

❖ బైబిలు ఎన్‌సైక్లోపీడియా – ఉదా : International Standard Bible Encyclopedia – ఉద్దేశాలను, అభిప్రాయాలను, చరిత్రను తెలుపుతుంది.

❖ బైబిలు వ్యాఖ్యానము (Commentary) ఒక అంశం గురించి ఒక వ్యక్తి యొక్క వివరణ ఇస్తుంది.

❖ బైబిలు కథల పుస్తకము – కథను సామాన్యమైన మాటలతో తేలికైన రూపంలో ఇస్తుంది.

❖ బైబిలు అట్లాస్ – పరిసరాలను, భూభాగాలను, స్థలాల ప్రాధాన్యతను తెలుపుతుంది.

❖ బైబిలు పురుషులు, స్త్రీలు – వ్యక్తిగతమైన కథలు, వారి చరిత్ర ఇస్తుంది.

15. ఒక వ్యక్తిగతమైన ఫైల్‌ను ఏర్పరచుకో (10 పాయింట్స్)

16. పని చేసే స్థలాలను దర్శించి జరిగే విధానం మీద, ఫలితం మీద నోట్స్ తీసుకో. నీవు చూచిన దానిని గురించి నీ నాయకునికి మాటల్లోనే రిపోర్ట్ ఇవ్వు. నాయకుడు అడిగితే తరగతికి కూడ రిపోర్ట్ ఇవ్వు (30 పాయింట్స్).

17. ప్రేక్షకులకు లేదా నీ తరగతికి ఇచ్చిన ఉపన్యాసాలను విను. విపులంగా నోట్స్ వ్రాసుకో. నీవు చూచిన దానిని గురించి, వినిన, నేర్చుకొనిన దానిని గురించి నీ ఉపాధ్యాయునికి చెప్పు. ఈ ఉపన్యాసాలు, పౌర నాయకులు, అధికారులు అయి ఉంటే బాగుంటుంది. (15 పాయింట్స్ Internet; 30 పాయింట్స్ Live Audience)

18. పట్టణ కౌన్సిల్ మీటింగ్‌కి హాజరై అక్కడ జరిగిన పనులు మీద, చర్చల మీద నోట్స్ రాసుకో. నీవు వినిన, చూచిన, నేర్చుకొనిన దానిని గురించి నీ ఉపాధ్యాయునికి చెప్పు (25 పాయింట్స్).

19. ఒక పుస్తక విక్రయశాలను గాని, గ్రంథాలయాన్ని గాని లేదా మినిష్టరు ఆఫీసునుగాని దర్శించి పుస్తకాలు ఎలా కూర్చబడ్డాయో (Filed), విభజించబడ్డాయో (Categorized) దానిపై నోట్స్ తీసుకో. ఒక ప్రత్యేకమైన అవసరతకు పుస్తకంలోని విషయాన్ని ఎలా అంచనా వేయాలో తెలిసికో. ఒక పుస్తకం ఇంకా ముద్రణలో ఉండగా ప్రత్యేకమైన దాని ప్రతిని ఎలా పొందగలవో తెలిసికో (25 పాయింట్స్).

20. బైబిల్ బౌల్ కోసం చదవు, ఉత్సాహంగా పాల్గొ (గంటకి 30 పాయింట్స్).

21. సంఘము పాటను, సంగీతాన్ని కంఠస్థం చేయి. దానిని నడిపించగలిగి ఉండు. నాయకుడు దీనిని గమనించాలి (10 పాయింట్స్).

**సేవ (Service)**

22. కుటుంబమునకుగాని మరే ఇతర వ్యక్తికి గాని పదిరోజులు ప్రతిదినము బైబిలును చదువు (25 పాయింట్స్).

23. ఆరాధనకు, బైబిలు పఠనమునకు 10 మందిని ఆహ్వానించు (30 పాయింట్స్).

24. నీ సంఘమును గురించి తెలిపే పత్రాలు (Fliers) లేక బైబిలు కరపత్రాలు పది మందికి పంచు (50 పాయింట్స్).

25. మంచి పౌరుని 10 బాధ్యతలను చేయి (100 పాయింట్స్). నీవు చేసిన ప్రత్యేకమైన ఆ పనిని విద్యార్థులు పెద్ద నాయకులకు చెబుతారు. వారు దానికి పాయింట్స్ వేస్తారు. చేసిన ఒకో పనికి 10 పాయింట్స్

- ❖ గృహంలో క్షేమమును కాపాడుట. ఇది ఎందుకు ముఖ్యమో వివరించు నీవేమి చేసావో తెలుపు.
- ❖ బహిరంగ క్షేమాన్ని ప్రోత్సహించు. ఇది ఎలా, ఎక్కడ చేయాలో చెప్పు.
- ❖ ఉదారమైన మనసుతో సహాయపడు Walk - a - thons.
- ❖ పాఠశాల యొక్క లేదా ఇతర ఆస్తులు ధ్వంసం చేయడం గురించి రిపోర్టు చేయి.
- ❖ స్నేహితులు ప్రమాదకర అలవాట్లు ఆపులాగున సహాయపడు.
- ❖ వ్యక్తులు షాప్‌లలో నుండి ఎత్తుకుపోయే నేరాలు మానులాగున సహాయపడు.

- ❖ పాఠశాలలో, సంఘంలో మంచి ప్రవర్తన గల నాయకుడుగా ఉండు.
- ❖ చెత్త ఏరి వేయి.
- ❖ నీ దేశాన్ని ఉత్తేజపరచు ప్రజాస్వామ్యాన్ని కొనసాగించు.
- ❖ నీవు అడిగి తెచ్చిన వస్తువులను తిరిగి ఇచ్చివేయి.

26. రెండవ మైలు సేవ అవార్డు – సంపాదన (100 పాయింట్స్). Leadership Award పట్టీ చూడు.

27. వాలంటీర్ స్పిరిట్ అవార్డు (100 పాయింట్స్). Leadership Award చూడు

28. లేడ్స్ టు లీడర్స్ పట్ల ఒక సరియైన తలంపు ఏర్పరచుకొని దానిని లెక్కించుటకు పెద్దలైన నాయకులకు ఇచ్చి దానిని జాతీయ సేవా సంస్థకు పంపుట (25 పాయింట్స్).

29. నెలకొకసారి ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్స్ దర్శించుట (50 పాయింట్స్).

30. ఒక నెల ప్రభు రాత్రి భోజనం సిద్ధపరచడం. ఈ విషయంలో తర్ఫీదుకు గాను ఒక అనుభవమున్న వ్యక్తితో కలిసి విద్యార్థులు పని చేయవచ్చును (50 పాయింట్స్).

31. నెలకొకవారం Shut-in గృహాన్ని, విధవరాలిని, వృద్ధులను లేదా సంఘానికి క్రొత్తగా వస్తున్నవారిని దర్శించుట. వీరు నీకు బాగా పరిచయమున్న వారు కాకూడదు. వారి అవసరతను బట్టి వారికి సేవ చేయి. ఈ పనిలో పెద్దల యొక్క పర్యవేక్షణ కావాలి (75 పాయింట్స్)

32. ఆరాధనకు హాజరు కాలేని ఒక క్రైస్తవుని వద్ద జరిగే ఆరాధనలో పాల్గొనుట లేదా ఆరాధన యొక్క డి.వి.డి. గాని, సి.డి. గాని అందించుట లేదా ఫోను ద్వారా చదువుట. ఉదా : బైబిలు నుండి ఒక అధ్యాయము చదువుట. (30 పాయింట్స్).

33. ఒక కాలేజి వ్యక్తికిగాని, మిషనరీల పిల్లలకు గాని లేదా అనాథ పిల్లలకుగాని ఉత్తరాల ద్వారా ఇ–మెయిల్స్ ద్వారా వారి స్నేహాన్ని పెంచుకొనుట.

34. ఒక నెలకు ప్రతివారము ఒక కార్డు లేదా ఉత్తరం పంపించుట (10 పాయింట్స్)

- ❖ జన్మదినాలకు
- ❖ కోలుకొనుటకు
- ❖ సానుభూతి తెలుపుటకు
- ❖ అభినందన
- ❖ కృతజ్ఞత / పెద్దలు
- ❖ సంవత్సర శుభాకాంక్షలు (Anniversaries)
- ❖ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు
- ❖ హాజరు కార్డులు, మేము నిన్ను మిస్ అయ్యాము (We missed you)

- ❖ ప్రశంస (ఉత్తరం) లేఖ / తల్లిదండ్రులకు
- ❖ కార్డులు, లేఖలు – మిషనరీలకు, సైనికదళంలో వారికి, బాలల గృహంలో వారికి, తాత్కాలికంగా స్వంత గ్రామాల నుండి దూరంగా ఉండి పని చేస్తున్నవారికి లేదా ఇంటి నుండి దూరంగా ఉన్న కాలేజి విద్యార్థులకు.

35. ఇంటిలోగాని, హాస్పిటల్‌లోగాని జబ్బుగా ఉన్న వ్యక్తితో కూర్చొనుట (గంటకు 20 పాయింట్స్)

36. చర్చిలో నర్సరీని చూచుట (ఒకో సర్వీస్‌కి 10 పాయింట్స్)

37. ఏదైనా చర్చి పని ఉన్న లేదా వ్యక్తిగత పనులలో ఉన్న వారి కోసం బేబి-సిట్టింగ్ వాలంటీర్‌గా చేయుట. దీనికి డబ్బు తీసుకుంటుంటే పాయింట్స్ లేవు (గంటకు 20 పాయింట్స్).

38. ప్రత్యేక అవసరతలో ఉన్నవారికి, Special Olympics లో సహాయపడుట. పనిని బట్టి పెద్దలైన నాయకులు పాయింట్స్‌ని నిర్ణయిస్తారు (20–100 పాయింట్స్.

39. వృద్ధుల తోటపని, ఇంటిపని లేదా విధవరాండ్రు, అంగహీనుల పని చేసిపెట్టుట. ఈ పని వివరాలు పెద్దలకిస్తే వారు పాయింట్స్ ఇస్తారు (100 పాయింట్స్)

40. చర్చి భవనం, గ్రౌండ్ శుభ్రం చేసే పనిలో సహాయం. పెద్ద నాయకులు పాయింట్స్ ఇస్తారు (20–100 పాయింట్స్).

41. కమ్యూనిటీలోని దేశ సంబంధ వేడుకలలో పాల్గొనుట. పెద్ద నాయకులకు రిపోర్టు ఇస్తే 20–100 పాయింట్స్ ఇస్తారు.

42. నీ కుటుంబం కోసం Home Improvement Idea ను తయారుచేసి కొనసాగించు. నీ నాయకునికి రిపోర్టు ఇవ్వు. చేసిన పనిని బట్టి పెద్ద నాయకులు 20–100 పాయింట్స్ ఇస్తారు.

43. World Bible School లో పాల్గొనుట (గంటకు 30 పాయింట్స్).

44. విరామ బైబిలు పాఠశాలలో ఏదైనా ఒక ప్రత్యేకమైన పనిని స్వచ్ఛందంగా చేయి. ఇది పిలవడం కావచ్చు. వారి రాకపోకలు కావచ్చు. ఉపాధ్యాయిలకు సహాయం కావచ్చు. దృశ్యాలు (Visual)సిద్ధపరచడం కావచ్చు. అల్పాహారం, శుభ్రపరచడం etc., కావచ్చు. వి.బి.యస్.తో ప్రతిరోజూ నీ ఒప్పందం నెరవేర్చు (20–100 పాయింట్స్) పెద్ద నాయకులు ఇస్తారు.

45. ప్రజలను సువార్త సమావేశానికి హాజరు కమ్మని ఆహ్వానించే కార్డ్స్ పోస్టు చేయి స్వచ్ఛందంగా. ఫోన్ కాల్ చేయి లేక కరపత్రికలు పంచు. చేసిన దానిని బట్టి పాయింట్స్ ఉంటవి. పెద్దలకు రిపోర్ట్ ఇవ్వాలి (10–100 పాయింట్స్).

**భావ వ్యక్తీకరణ (Communication)**

46. ఒక జన్మదిన వేడుకను నడిపించడంలో పాల్గొను. నీ మంచితనం, ప్రేమ, దయ వారికి అందించు (వ్యక్తపరచు) 20 పాయింట్స్.

47. తల్లిదండ్రుల అభినందనసభ నిర్వర్తించడంలో పాల్గొను (20–100 పాయింట్స్)

48. ఉపాధ్యాయుడు / నాయకుడు అభినందనసభలో పాల్గొనుట (20–100 పాయింట్స్)

49. సంఘంలో 60 సం॥లు దాటిన వయోవృద్ధుల అభినందనసభలో పాల్గొను. పెద్దలైన నాయకులు పని తీరున బట్టి 20-100 పాయింట్స్ ఇస్తారు.

50. మైక్రోఫోన్ గురించి తెలిసిన వ్యక్తితో పది నిమిషాలు తర్ఫీదు.

51. ఈ క్రింది అంశంపై ఒక ప్రసంగం తయారుచేసి నేర్చుకో.

**లోకమునకు దేవుని అద్వితీయ బహుమానం – ("God's Supreme Complement to the World")** 25 పాయింట్స్

52. అనుభవం కోసం ప్రజలకు లేడ్స్ / లీడర్స్ ప్రొజెక్ట్ తెలపకోడం కోసం సాధ్యమైనన్ని స్థలాలలో మాట్లాడు (ఒకో స్థలానికి 25 పాయింట్స్)

53. మూడు నుండి ఆరు నిమిషాలు నిడివి గల ఒక ప్రసంగం సిద్ధం చేసి చెప్పు (10 పాయింట్స్)

54. యౌవనస్థులచే నిర్వహింపబడుచున్న ఒక సువార్త కూడికలో పాల్గొను. కూడికలకు సంబంధించిన ప్రణాళిక, ప్రకటన, అంశం, ఉపన్యాసకుడు ఎవరు? అనే ఎంపిక, హాజరు, కూడిక స్థలమును శుభ్రపరచుట, సందర్శకులను ఆహ్వానించుట మొ॥పనులు యౌవనులే చేయాలి (20-150 పాయింట్స్).

55. "తల్లిదండ్రులకు అవిధేయులగుటకు శోధింపబడుట" అనే పాఠం పిల్లలకు బోధించుట (25 పాయింట్స్).

56. "ప్రపంచంలో అతి ప్రాముఖ్యమైన స్త్రీ" అను దాని మీద పాఠం బోధించు (25 పాయింట్స్).

57. నాయకత్వ బహుమతులు (Leadership Awards) ఒకో అవార్డుపై ఒకో పాఠం బోధించు. Field Book of Leadership లో ఇవ్వబడిన సమాచారాన్ని ఉపయోగించు. (15 పాయింట్స్).

58. టెలిఫోన్ మర్యాదలపై ఒక వీడియోను పరిశీలించు. (టెలిఫోన్ కంపెనీ నుండి పొందవచ్చు). ఒక నెల ప్రతిరోజు ఆ మర్యాదలను పాటించు (75 పాయింట్స్).

59. Family Relationship Award ఒక నెలలో సంపాదించు (100 పాయింట్స్) (Leadership Awards చూడు)

60. ఒక సమస్యను పరిష్కరిస్తున్న టీమ్‌కు సమస్య పరిష్కరించుటకు సహాయపడు. ఉదా: ముగ్గురు కలిసి తల్లిదండ్రులు – పిల్లల సమస్యను ఎలా పరిష్కరించాలో చర్చించవచ్చు. (15 పాయింట్స్).

61. ఒక మంచి శ్రోత వీటిని చేస్తాడు ("A good Listener does these things") అనే దానిపై ఒక ఉపన్యాసం సిద్ధపరచి చెప్పు (30 పాయింట్స్).

62. "Most Speeches in a day" రే రెడ్‌మెన్ యొక్క 26 సెట్‌ను బ్రద్దలగొట్టు (200 పాయింట్స్).

63. టి.వి. రేడియో task show లో పాల్గొను (30 పాయింట్స్).

64. గాలి కబుర్లు, అబద్ధాలు, సణుగుడు, వ్యర్థమైన సంభాషణ, దేవుని నామమును వ్యర్థముగా ఉపయోగించుట, పుకార్లు, ముఖస్తుతి లాంటి వాటిని గురించి "నాలుక యొక్క పాపములు" అను అంశంతో ఒక పాఠం సిద్ధపరచు (ఒకో దానికి 15 పాయింట్స్).

65. నీవు పట్టించుకొనే ఒక ప్రజాశ్రేయస్సు అంశంపై ఒక వార్తాపత్రిక సంపాదకునకు ఉత్తరం వ్రాయి. నీ వాక్ స్వేచ్ఛను వాడు (30 పాయింట్స్).

66. "All Events" క్యాలెండర్‌ను కొనసాగించడంలో ఓ సంఘానికి సహాయపడు (30 పాయింట్స్).

67. అపొస్తులుల కార్యములు 2వ అధ్యాయము సామర్ధ్యంతో, గంభీరంగా, తేలికగా బయటకు చదవడానికి నేర్చుకో. ఒక తరగతికిగాని, ప్రేక్షకులకుగాని చదివి వినిపించు (30 పాయింట్స్)

68. ఒక సంవత్సరానికి నీ స్వంత Scrap Book తయారుచేసుకో. సాధ్యమైనంత వరకు నీ పనిపాట్లన్నింటిని దానిలో చేర్చు. ఫోటోలు, నీవు చేసిన పని యొక్క వ్రాత ప్రతులు అయితే బాగుంటాయి. ఇది నీ జీవితంలో అతి ప్రాముఖ్యమైన డాక్యుమెంట్ అవుతుంది. దాని వల్ల నీకు ఉద్యోగము రావచ్చు, కాలేజిలో చదవడానికి స్కాలర్‌షిప్ రావచ్చు. (ప్రతి వారం పనికి 10 పాయింట్స్. సం॥కి 520 పాయింట్స్).

69. "Most Speeches in a Year" 50 Richard Altman రికార్డ్‌ని బ్రద్దలగొట్టు (150 పాయింట్స్).

70. వ్యక్తుల యొక్క అవసరతను తీర్చులాగున వ్యక్తిగత బైబిలు అధ్యయనం నడుపు. ప్రతి అధ్యయనం 30 నిమిషాలు తక్కువ కాకూడదు (50 పాయింట్స్).

71. ఒక తరగతిలో బోధించుటకు గాను సరియైన దృశ్యాలతో (Visuals) ఒక బైబిలు ప్రసంగాన్ని సిద్ధం చేయి (40 పాయింట్స్)

72. బయటకు చదివేటపుడు అనుసరించే సిద్ధాంతాలను చదివి అభ్యసించు. ఇది పెద్దల అజమాయిషీలో జరగాలి. ఒక నెలకు అభ్యసించు (50 పాయింట్స్).

73. పెద్దల అజమాయిషీలో Public Speaking Techniques అనే పాఠం చదువు (50 పాయింట్స్)

74. వృద్ధులు, ఆసుపత్రులలో ఉన్నవారి కొరకు ఇంటిలో Devotions ను జరిపించు. (ఒకో దానికి 25 పాయింట్స్).

75. తరగతిలో ప్రార్ధన చదువు. ప్రభు రాత్రి భోజనం కొరకు, ఆరాధన ప్రారంభం కొరకు ప్రార్ధనలు వ్రాయి. అలానే ఆరాధన కొరకు, ముగింపు కొరకు, రోగుల కొరకు, దుఃఖితుల కొరకు ప్రత్యేక ప్రార్ధన వ్రాయి. స్త్రీలు, స్త్రీ ప్రేక్షకులకు సరిపడే ప్రార్ధన వ్రాయాలి. వీటిలో రోగుల కొరకు ప్రార్ధన, హోమ్ జీవితం, దేవునికి స్తుతి ఇంకా ప్రత్యేక విషయాలుంటే అవి చేర్చాలి (ఒకో దానికి 25 పాయింట్స్).

76. ఒక నెల వరకు విస్తారమైన ప్రార్ధనావసరతల పట్టీ తయారుచేయి. ఆ పట్టీని అనుదిన ప్రార్ధనలో వాడు. ఉపాధ్యాయుడు ఈ పట్టీని వారమున కొకసారి పరిశీలించాలి. నీవు తయారుచేసిన పట్టీలో కుటుంబంలోని వారు, స్నేహితులు, సంఘ సభ్యులు, మిషనరీలు తప్పనిసరిగా ఉండాలి. ప్రత్యేకమైన పేర్లు, ప్రత్యేక అవసరతలు వాడు (నెలకు 75 పాయింట్స్).

77. కుటుంబం కొరకు లేదా మరే ఇతర వ్యక్తి కొరకైన ఒక రోజు కూడా తప్పిపోకుండా ఒక నెల పాటు బైబిలును చదువు. ప్రతీసారి కనీసం 25 వచనాలు చదవవలెను (నెలకు 100 పాయింట్స్).

78. నీవు ఒక క్షేమకరమైన, సరియైన కూడికలో ఉన్నపుడు ఒక పదిమందితో పరిచయం ఏర్పరచుకో. వారి పేర్లు, వారి అభిరుచులు, కుటుంబ నేపధ్యం, వారి పని పాటలు, వారి హాబీస్, మతపరమైన ఆసక్తి గురించి తెలిసికో. స్థానిక సంఘంలోని వ్యక్తులను గురించి తెలిసికొనడం ఒక మంచి ప్రారంభము. సంఘాన్ని ఇప్పటికే బాగా ఎరిగిన మిగిలినవారు, చర్చి కేంప్స్, యౌవనస్థుల దినాలు, సువార్త కూడికలు ప్రారంభించవచ్చు. ప్రతి వ్యక్తిని గురించి మాటతోగాని, వ్రాతతో గాని రిపోర్టులు ఉపాధ్యాయునకు ఇయ్యాలి (ప్రతి వ్యక్తికి 10 పాయింట్స్).

**బాధ్యత (Responsibility)**

79. ఒక నెలలో Industriousness Award పొందు (100 పాయింట్స్).

80. Peace Leadership Award in One Month (100 పాయింట్స్).

81. ఒక నెల వరకు బైబిలును క్రమముగా చదువు. రోజుకు కనీసం ఒక అధ్యాయం చదువు. ఇది విద్యార్థి యొక్క వ్యక్తిగత బైబిలు అధ్యయనము. ఇది 77 నెంబరుకు సంబంధించినది కాదు. ఇది ఒక పద్ధతి ప్రకారం, ప్రణాళికబద్ధంగా తయారు చేయబడిన బైబిలు అధ్యయనం. వ్యక్తిగత బైబిలు పఠనం పుస్తకం వెంబడి పుస్తకం చదవాలి (నెలకు 50 పాయింట్స్).

82. Lads to Leaders జాతీయ కన్వెన్షన్‌లో పాల్గొను (100 పాయింట్స్).

83. వ్యక్తిగతం నీ ఎదుగుదలను గూర్చిన చార్ట్ సిద్ధపరచు. నీ పెద్ద నాయకులకు వ్యక్తిగత వృద్ధిని గురించి తెలుపు. తద్వారా నీ అభివృద్ధిని Class Growth & Achievement Chart మీద చూపుతారు. తరగతి గది అభివృద్ధిని ఉపాధ్యాయుల గ్రాఫ్ ద్వారా లేక దృశ్యాల (Visuals) ద్వారా చూపుతారు (నెలకు 25 పాయింట్స్).

84. ఒక నెలలో Pioneer Award సంపాదించు. క్యాలెండరును కొనసాగించు (30 పాయింట్స్).

85. ఒక నెలలో Dependability Award సంపాదించు. క్యాలెండరును కొనసాగించు (50 పాయింట్స్).

86. Be a Self - Starter. నీ అలారమ్ పెట్టుకొని పెందలాడే లేచి తయారయి ఎవరు నిన్ను పిలువకముందే స్కూల్ లేదా చర్చికి ఒక నెల వరకు ఇలా వెళ్లు (50 పాయింట్స్).

87. వరుసగా, తప్పిపోకుండా 20 సంఘ ఆరాధనలకు హాజరవు (50 పాయింట్స్).

88. Social Grace Award ను సంపాదించు (75 పాయింట్స్).

89. "పెద్దల నాయకత్వం కొరకు సిద్ధపాటు" అనే అధ్యయన భాగాన్ని పూర్తి చేయి. లేడ్స్ టు లీడర్స్ పుస్తకాలు GIFTS (స్త్రీలకు), GUARD (పురుషులకు), Heading to the Office (పురుషులకు) ఇవి మంచి Material (30 పాయింట్స్).

90. మాట్లాడే trip (Speaking Trip) పై వెళ్లు లేదా ప్రయాణం వేసికొనుటలో సహాయపడు (35 పాయింట్స్).

91. తల్లిదండ్రులు ఇచ్చిన ఇంటి పనిని ఒక నెల వరకు చేయి. నీవు చేసిన పనిని తల్లి లేక తండ్రి అంగీకరించాలి. ఈ విషయంలో తల్లి లేక తండ్రి వద్ద నుండి రిపోర్ట్ రావాలి. ఇది విద్యార్థి ఇది వరకు చేసిన పని కాకూడదు (100 పాయింట్స్).

92. ఒక నెల వరకు సమయానికి పాఠశాల ఇంటి పని సిద్ధం చేయి. దీని రిపోర్ట్ ఉపాధ్యాయుడుకి ఇవ్వాలి (100 పాయింట్స్).

93. వారానికి ఐదు రోజుల చొప్పున ఒక నెల వరకు నీ పాఠశాల ఉపాధ్యాయులు చెప్పిన మూడు విషయాలు చేయి. టీచరు నుండి రిపోర్ట్ రావాలి (100 పాయింట్స్).

94. రూ. 100/–ల నుండి రూ. 200/–లు అత్యవసరం కోసం ఎపుడూ నీ వద్ద ఉంచుకో. అత్యవసరమైతేనే తప్ప దానిని వాడకు. పూర్తిగా లేని స్థితి రాదు అనే ధైర్యంతో ఉండు. ఇది 3 నెలలు చేయాలి (100 పాయింట్స్).

95. ఒక నెల నీ క్యాలెండరు తయారుచేసి నీ దినచర్య, నీ హాజరు వారంకి ఒకసారి నీ టీచరుకు తెలుపు. నీ appointments, నీ Obligations కేలండర్‌లో చూపు (50 పాయింట్స్).

96. Health Award సంపాదించు (100 పాయింట్స్). Leadership Awards చూడు.

**నాయకత్వము - వెంబడించడం Leadership and Followership**

97. Spiritual Progress Award సంపాదించు (100 పాయింట్స్).

98. నీ సంఘం కోసం, బైబిలు తరగతి కోసం క్రొత్త సభ్యులను చేర్చుకో. Lads to Leadership కోసం కూడా (25 పాయింట్స్).

99. కొందరు పీర్స్ (Peers) ను, చిన్న విద్యార్థులను పొరుగు నుండి తెచ్చి సమావేశపరచి వారిని బైబిలు అధ్యయన తరగతి తీసికో. నీవు ఏం చెప్పబోతున్నావో ముందుగా నీ పెద్ద నాయకులకు ఏమి చేసావో దానిని తరగతి తరువాత రిపోర్ట్ ఇవ్వు (విద్యార్థికి 25 పాయింట్స్ చొప్పున).

100. ఒక క్లబ్‌కు, సంస్థకు లేదా పాఠశాలలో ఒక టీమ్‌కు ఆఫీసర్ కావడం (100 పాయింట్స్).

101. స్కూల్‌లో విద్యాధికారిగా ఉండు. నీ తరగతిలో పై 10%లో ఉండడం ద్వారా మిగిలిన వారి కంటే 90% ఎక్కువ ఉపకార వేతన స్థాయిలో ఉన్నావు. ఒకో Grading Period కి పాయింట్స్ ఇవ్వబడినవి. 6 వారాలు etc., (100 పాయింట్స్).

102. పాఠశాల వద్ద విద్యార్థి ప్రభుత్వ నాయకుడుగా ఉండు (100 పాయింట్స్)

103. పాఠశాల అసెంబ్లీ కార్యక్రమాలలో నడిపించుటకు అవకాశాలు వెతుకు. ఉదా : కట్టుబడి ఉంటాను అనే ప్రమాణం (Pledge of Allegiance) నడుపడం, ఒక వక్తను పరిచయం చేయడం, ఒక సందేశాన్ని ఇవ్వడం లేదా పాటను నడపడం (50 పాయింట్స్).

104. ఒక Community Service Project ను ఏర్పరచి నడిపించు. ఉదా : విద్యార్థులు ఒక Community భవనానికి రంగులు వేయుట లేదా మంచి వాటి కొరకు ఉపయోగించి ఇంటికి రంగులు వేయుట. నిర్వాహకుడు ప్రాజెక్ట్ యొక్క బాధ్యతను అంగీకరించి Time Planning, Project నడపడంని బట్టి పాయింట్స్ వస్తాయి. ఒక పెద్ద ఎవరైన Time ను గురించి పరిశీలించాలి. వృద్ధులకు లేదా రోగులకు ఇల్లు రంగులు వేయడం, మరమ్మత్తు చేయడం చాలా అద్భుతమైన పని. స్త్రీలు కూడా ఒక కిటికీ లేదా Wash Room కు రంగులు వేయవచ్చు (50 పాయింట్స్ ఒక గంటకు).

105. ఒక Community Service Project లో పాల్గొను. ప్రత్యేకంగా కొంత సమయాన్ని కేటాయించి దానిని అంకితభావంతో చేయి (గంటకు 30 పాయింట్స్).

106. Law Enforcement Appreciation Banquet ని ప్రణాళిక చేసి నడిపించు. ప్రణాళిక సిద్ధం చేసి నడిపించే దాని మీద పాయింట్స్ ఆధారపడి ఉన్నవి (గంటకు 50 పాయింట్స్).

107. Speak - A - Thon లో పాల్గొను (ఒకో ఉపన్యాసానికి 75 పాయింట్స్).

108. ప్రాముఖ్యమైన సమాచారాన్ని చదవడానికి గాని, కంఠస్థం చేయడానికి గాని ఒక గ్రూప్‌ను నడిపించు. గ్రూప్ నాయకత్వం ప్రాముఖ్యమైంది. చాలా మందికి ప్రయోజనకరమైనది (వ్యక్తికి 20 పాయింట్స్).

109. Speak - A - Thon కి ప్రణాళిక చేసి నడిపించు. ప్రణాళికలో సమయం ఖర్చు చేసిన దానిని బట్టి నిర్వహించిన దానిని బట్టి పాయింట్స్ ఉంటవి (గంటకు 60 పాయింట్స్).

110. ప్రణాళికతో కూడిన Lads to Leaders క్వార్టర్‌లీ కూడికను గాని యౌవనస్థుల కూడికను గాని నిర్ణయించి నడిపించు. నీవు తయారుచేసిన ప్రణాళిక నీ అధ్యాపకుడు అంగీకరించాలి. కాలము నియమించి కూడిక జరిగించిన దానిని బట్టి పాయింట్స్ ఉంటవి. కూడిక తరువాత దానిని Evaluate చేసి భవిష్యత్‌లో సహాయం కొరకు ఫైల్ చేసి ఉంచు (గంటకు 60 పాయింట్స్).

111. ఒక పిక్నిక్‌కి గాని, పార్టీగాని పథకం వేసి జరిగించు. రవాణా సౌకర్యం కొరకు ఏర్పరచడం ద్వారా ఆహారం, అవుసరతలు ఇతర కార్యక్రమాల ద్వారా నేర్చుకో. నీ పథకాలేమిటో ఒక చిట్టా వ్రాసి నీ టీచరు పరిశీలనకు ఇవ్వు. ఈ పార్టీ సంఘస్థులకైనా లేదా వృద్ధులు, పెద్దవారికైనా కావచ్చు. పథకం వేయడంలో, కొనసాగించడంలో పాయింట్స్ ఉంటవి (గంటకు 50 పాయింట్స్).

112. మరొక విద్యార్థి Plan చేసి నడిపిస్తున్న వేరే పార్టీలో పాల్గొనే వ్యక్తిగా పని చేయి. ప్రత్యేకమైన బాధ్యతలు అంగీకరించి చిత్తశుద్ధితో చేయి. నడిపించగలగడం కంటే వెంబడించగలగడం కొన్నిసార్లు చాల ప్రాముఖ్యమైంది (గంటకు 30 పాయింట్స్).

113. ఒక నెల వరకు ఈ క్రింది మాటలను వాడుతూ వాటిని అలవాటు చేసుకో. వాటిని నీ సంభాషణలో వాడు. ఇవి చాలా ప్రాముఖ్యమైన నాయక మాటలు (Leaders Words).

- ❖ వందనాలు Thank you
- ❖ దయచేసి Please
- ❖ లేదు No
- ❖ గలను Can
- ❖ అయ్యా / అమ్మా Sir / Madam
- ❖ క్షమించు Sorry
- ❖ క్షమించు Forgive
- ❖ ఎపుడు? When
- ❖ సిద్ధం / ఒ.కె. Ready / O.K.
- ❖ ప్రేమ Love
- ❖ అభినందనలు Congratulations

114. స్నేహపూర్వకంగా, కలివిడిగా ఉండుటకు నేర్చుకో. ఒక సందర్శకుని లేదా సాధారణంగా నీవెపుడు వారితో గడపని వానికి వందనం చేయి. వారితో మాట్లాడు. నీతో కూర్చుడానికి, ప్రత్యేకించి బైబిలు తరగతిలో, ఆరాధనలో వారిని ఆహ్వానించు (ఒకో వ్యక్తికి 5 పాయింట్స్).

115. ప్రసంగికుడగా నీ Image ని మెరుగుపరచుకోవడానికి :

- ❖ నిన్ను పరిచయం చేసిన వ్యక్తికి ఆయన పేరుతో కృతజ్ఞత తెలుపు.

- ❖ నీ ప్రేక్షకులకు ఒక చిరునవ్వుతో గ్రీట్ చేయి. మీరు ఇక్కడ ఉన్నందుకు వందనాలు (Thank YOu) చెప్పు.
- ❖ వ్యక్తిగతమైన, సరదాగా ఉంటే Statement చేయి.
- ❖ నీ ఉపన్యాసము యొక్క శీర్షిక లేదా అంశము చెప్పి దానిని పరిచయం చేయి.
- ❖ పై విషయాలన్ని చెప్పి నీ ఉపన్యాసం ప్రారంభించు (ఒక ఉపన్యాసానికి 5 పాయింట్స్).

116. ఒక నెల వరకు సహజంగా ఈ క్రింది చర్యలను చేయి (100 పాయింట్స్).

- ❖ ఇతరులకు తలుపులు తెరువు.
- ❖ ఇతరులకు నీ కుర్చీని ఇవ్వు.
- ❖ మొదట తమ కుర్చీని ఎన్నుకోవడానికి ఇతరులకు అవకాశం ఇవ్వు.
- ❖ కన్నులు కలుపు ఇతరులతో.
- ❖ దరహాసం చేయి.
- ❖ ఏదైనా కష్టమైన దానిని చేయడానికి ముందుకు రా.
- ❖ కరచాలనం చేయి.
- ❖ చేతి సంజ్ఞలు చేయి (Hi, Hai etc.,)
- ❖ ఇతరులకు మొదట అవకాశం ఇవ్వు.
- ❖ మర్యాదపూర్వకమైన Notes. ఉదా : Thank You etc., లాంటివి వ్రాయి.
- ❖ ప్రజలతో మాట్లాడు.
- ❖ పేరులు తెలిసికొని వాటిని వాడు.
- ❖ యదార్ధంగా పొగుడు.
- ❖ ఇతరుల భావాలను గూర్చి జాగ్రత్తగా ఉండు.

117. ఒక నెలలో Citizenship Award సంపాదించు (100 పాయింట్స్)

118. ఒక నెలలో Christian Grace Award సంపాదించు (100 పాయింట్స్)

119. ఒక నెలలో Character Improvement Award సంపాదించు (100 పాయింట్స్)

120. ఒక నెలలో Friendship Award సంపాదించు (100 పాయింట్స్)

121. Summer Leadership Camp కి హాజరు అవ్వు (75 పాయింట్స్)

122. Achievement Award సంపాదించు (100 పాయింట్స్)

123. Peer Leadership Award సంపాదించు (100 పాయింట్స్)

124. టెలివిజన్ ప్రోగ్రామ్స్‌ను గురించి నీ భావాలను వ్యక్తం చేస్తూ స్థానిక / లేదా జాతీయ టి.వి. స్టేషన్‌కి, Sponsor కి వ్రాయి లేక ఈ-మెయిల్ చేయి (ఒక ఉత్తరానికి 30 పాయింట్స్).

125. టెలివిజన్ ప్రోగ్రామ్‌ను గురించి టి.వి. స్టేషన్స్‌కి, Sponsor కి ఉత్తరాలు వ్రాయిడానికి 10 మంది (విద్యార్ధులు లేదా పెద్దలు) ని నియమించు (300 పాయింట్స్).

126. ఐదు తలాంతుల సేవకుడు అవు. దానికి గాను ఈ ఐదు విషయాలలో ఒకోటి పూర్తి చేయి. మాట్లాడడం,

పాటలు నడిపించడం, ప్రార్ధన నడిపించడం, వాక్యం కంఠత చెప్పడం, బైబిలు చదవడం. ఇవన్నీ కూడా పెద్దల బైబిల్ తరగతిలో బహిరంగంగా చేయాలి. స్త్రీలు తమ స్త్రీల ప్రేక్షకులకు మాత్రమే. (ఐదు పూర్తి చేసినట్లయితే 100 పాయింట్స్).

127. గృహ వసతి లేనివారికి ఆహారం ఇచ్చుటకు స్వచ్ఛందంగా చేయి. లేదా స్త్రీల నివాసాన్ని ఒక శెలవు దినాన Better చేయి. ఇది పెద్దల ఆధ్వర్యంలో జరగాలి (200 పాయింట్స్).

128. ప్రకృతి వైపరీత్య సమయంలో తరువాత ఆహారం శుభ్రపరచడానికి, వడ్డించడానికి స్వచ్ఛందంగా చేయి. ఇది పెద్దల పర్యవేక్షణలో జరగాలి (200 పాయింట్స్).

129. సంఘంలో, బహిరంగ కూడికలలో, పాఠశాలలో, స్నేహితులు లేకుండా ఉన్నవారితో స్నేహం చేయి. వారు ఒంటరితనంతో ఉన్నపుడు నీతో వచ్చి కూర్చోమని ఆహ్వానించు. వారు ఒంటరితనంతో ఉన్నపుడు వారికి స్నేహితుడివికా (50 పాయింట్స్).

130. నీ సంఘంలో Parent's Baby Sitting Service ని ఒక రాత్రంతటికి నీవు Host చేయి. (చేసిన ప్రతి Service కి 100 పాయింట్స్). శుక్రవారం లేదా శనివారం సాయంత్రాలు, సరదాగా స్నేక్స్, భోజనం, కుటుంబ డి.వి.డి.లు మొదలగు వాటితో సరదా కార్యక్రమాలు ఏర్పరచి రాత్రంతా పిల్లలు, తల్లిదండ్రులు కల్గి ఉండులాగున ఏర్పరచు. దేనికి డబ్బు తీసకొనకూడదు.

131. నీవు మెచ్చుకొనే వృద్ధుడైన ఒక క్రైస్తవుని ఇంటర్వ్యూ చేయి. వారు క్రీస్తు ప్రభులోనికి మారిన విధం రిపోర్ట్ చేయి. తమ క్రైస్తవ జీవితంలో తమ కష్టాలను ఎలా అధిగమించారో వాటిని అడుగు. నీవు చేసిన ఇంటర్వ్యూ నీ ఉపాధ్యాయుడు పునః సమీక్షించిన తరువాత దానిని గురించి నీ తరగతిలో ఓరల్‌గా రిపోర్ట్ ఇవ్వు.

132. నీ సంఘంలోని ఒక పని వాని పనిని ఒకరోజు స్వచ్ఛందంగా చేయి. ఉదా: వార్తలు వ్రాయడం, భవనాలను శుభ్రపరచడం, బాప్తిస్మముల తొట్టె కడగడం వంటివి చేయి. రోగులను దర్శించడంలో గ్రూప్‌గా వెళ్లుటకు సంఘ నాయకత్వానికి సహాయపడు. అవసరతలో ఉన్నవారికి, వృద్ధులకు సహాయపడుటలో సంఘ నాయకత్వానికి సహాయమందించు (100 పాయింట్స్. పెద్దల అజమాయిషీ అవుసరం).

133. తరగతిలో చిన్నబిడ్డలు గల ఉపాధ్యాయునికి బైబిల్ తరగతిలో, చేతి పనులలో, స్నాక్స్‌లో, బైబిల్ పాఠాలలో స్వచ్ఛందంగా సహాయడు (50 పాయింట్స్).

134. బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు చేయుటలో వారికి గ్రేడింగ్ ఇచ్చుటలో, ఉత్తర ప్రత్యుత్తరాలు వ్రాయుటలో, నీ ఉపాధ్యాయుడు అడిగిన దేనికైనా స్వచ్ఛందంగా సహాయపడు (పాల్గొనిన ప్రతిసారి 100 పాయింట్స్).

135. నీ ఊహలను లేదా తలంపులను క్రింది చిట్టాతో చేర్చు. మీరు ఇచ్చిన ఈ సలహాల చిట్టాను వాడాలని స్థానిక సంఘం తలంపు కలిగి ఉండాలి. స్థానికంగా ఉన్న ప్రాధాన్యతలను ఈ చిట్టాలో ఎలా చేర్చాలో పెద్దలు నడిగి తెలిసికో.

**గుర్తింపు Recognition :**

పాల్గొనేవారి అభివృద్ధిని గుర్తించుటకుగాను, వ్యక్తిగతంగాను, గ్రూప్‌గాను చార్టులు తయారుచేయాలి. 500 పాయింట్స్‌కి ఒక ప్రత్యేక అవార్డు ఇవ్వాలి. ఈ గుర్తింపు అనేది సరియైన సమయంలో స్థానిక సంఘంలో జరగాలి. చేసిన పనికి, పడిన ప్రయాసకు తగినట్టుగా అర్ధవంతంగా ఉండాలి. ఈ పాయింట్స్ పరలోకానికి వెళ్లడానికి పనికి వస్తాయనే తలంపు పాల్గొనే వారికి కలుగకుండా జాగ్రత్తపడు. ఇదంతా కూడా నీవు వ్యక్తిగతంగా ఎదుగుటకు చేయగలిగినది శక్తివంచన లేకుండా చేయుటకు మాత్రమే.

# నమూనా ప్రసంగము ఔట్‌లైన్
## (పేరు)
## దేవుని కొరకు జీవించుటకు ధైర్యం కావాలి

**I. పరిచయము :**

**A. ఇంచు మించు అందరికి ధైర్యవంతుల, సాహసవంతుల కథలు ఇష్టం.**

**B. మతపరంగా సాహసవంతులు ఎక్కువ ఉండరు.**

**II. Statement Sentence : యదార్థంగా జీవించడానికి గొప్ప ధైర్యం కావాలి.**

**III. ముఖ్యమైన పాయింట్స్ :**

**A. పేతురు, యోహానులకు క్రీస్తు ప్రభువును గురించి బోధించుటకు ధైర్యమున్నది.**

1. పోలీస్ వచ్చి ఇక యేసు ప్రభుని గురించి ఏమి మాట్లాడవద్దు అని నీకు చెప్పితే నీవు ఏమి చేస్తావు?

2. పేతురు యోహానులు కొట్టబడ్డారు. యేసు ప్రభుని గురించి బోధించకూడదని భయపెట్టబడ్డారు. జైలులో పెట్టబడ్డారు.

    ఎ) "మేము మనుష్యులకు విధేయులగుట కంటె దేవునికి లోబడవలెను" అనేది వారి సమాధానము.

    బి) వారికి ప్రమాదము పొంచి ఉన్నా గాని బోధించడం కొనసాగించారు.

    సి) దేవుని యెడల వారికున్న విశ్వాసంతో పేతురు, యోహానులు మనుష్యులను తిరస్కరించి గొప్ప ధైర్యానికి మాదిరి అయ్యారు.

**B. సైఫనుకు క్షమించుటకు ధైర్యం ఉంది (అపొ॥కా 7)**

1. నీ అహం దెబ్బతిని నీవు అభద్రత చెందినపుడు నీ కంటె పెద్దవారితో పోరాడడానికి ధైర్యం సరిపోదు.

2. యదార్థంగా ఉండడానికి గొప్ప ధైర్యం కావాలి అంతే కాదు నిన్ను తప్పుగా అవమానించిన వారిని క్షమించడానికి కూడా ధైర్యం కావాలి.

3. రక్షణ అవసరమైన వారికి సైఫను యేసయ్యను గురించి బోధించాడు. గాని వారు నమ్మలేదు.

    ఎ) వారీ మాటలు విని కోపముతో మండిపడినారు.

బి) అతనిని గురించి అబద్ధ సాక్ష్యం చెప్పి అతనిపై "పండ్లు కొరికిరి" (అపొ॥కా 7:54)

సి) పట్టణము నుండి వెలుపలికి తీసికొనిపోయి రాళ్లతో కొట్టారు.

4. సైఫను, మానవాతీతమైన ధైర్యంతో – "ప్రభువా! వారి మీద ఈ పాపము మోపకుము" అని చెప్పాడు (అపొ॥కా 7:60)

**C. తన తప్పును ఒప్పుకొనుటకు పౌలుకు ధైర్యం ఉంది.**

1. నీ తప్పును ఒప్పుకోవడం అతి కష్టమైన సంగతి.

2. నీకు పౌలు కథ తెలుసు. (అప్పట్లో సౌలు) క్రైస్తవులను హింసించడానికి కంకణం కట్టుకున్నాడు.

ఎ) సైఫెను మరణాన్ని అంగీకరించి అతని చంపుతున్నవారి వస్త్రాలకు కాపలా ఉన్నాడు.

బి) సంఘాన్ని హింసించాడు. ప్రతి ఇంటిలోనికి ప్రవేశించి స్త్రీలను, పురుషులను ఈడ్చుకొని వచ్చి జైలులో పెట్టేవాడు
(అపొ॥కా 8:3). హింసించడం అంటే సభ్యులకు హాని చేస్తూ వారిని గలిబిలి చేయడం.

సి) దమస్కులో కూడా ఇలాగే హింసించడానికి అనుమతి పొందాడు.

3. దారిలో ఉండగా అతడు ప్రభువును కలిసికొని తాను ఎంత తప్పు చేస్తున్నానో అని కనుగొన్నాడు.

4. మరొక ప్రక్కకు మారడము అంటే యూదులలో తన స్థానాన్ని వదలుకోవాలి. తన కుటుంబాన్ని, స్నేహితులను వదలుకోవాలి, తన తప్పిదాలు ఒప్పుకోవాలి. ఎవరితో అయితే ఇప్పటి వరకు పోరాడాడో వారితో కలవాలి.

5. దీనికి ఎంత ధైర్యం కావాలి! ఇట్టి ధైర్యాన్ని పౌలు చూపించాడు.

## III. ముగింపు Conclusion :

ఎ)మన పొరుగువారికి యేసు ప్రభుని గురించి చెప్పుటకు ధైర్యం కలిగి ఉండాలి. పేతురు యోహానులు చేసిన దానిని మనం అంగీకరిస్తే ఖచ్చితంగా మనం "నా స్నేహితులతో మతం గురించి మాట్లాడడానికి నాకు భయం" అనకూడదు.

బి)క్రైస్తవ ప్రేమ, సహనం, క్షమ చూపుటకు మనకు ధైర్యం ఉండాలి. క్రీస్తు ప్రభు వలె ఉండుటకు మన వంతు చేయాలి. మనం సైఫెనును అతని త్యాగాన్ని తలస్తే తప్పక మనం ఇంకా మంచిగా చేయగలం.

సి)మనం తప్పు చేసినపుడు దానిని అంగీకరించుటకు ధైర్యం కలిగి ఉండాలి.

డి)క్రైస్తవుడిగా, జయించేవాడిగా ఉండు.

**మాట్లాడుటకు అభ్యాసము (Speaking Drills)**

ఆడిటోరియమ్ ఉపయోగిస్తుంటే, సాధ్యమైతే పోడియమ్ వద్దకు నడిచి వెళ్లి ఈ క్రింది మాటలలో రెండు లేక ఇంకా ఎక్కువ చెప్పు. దానిని చదవకుండ సరియైన పంథాలో చెప్పు. దానిని గట్టిగా చెప్పడానికి చూడు.

1. సంఘంలోని ప్రతీ సభ్యుడు తప్పకుండా పనివాడు.

2. ప్రార్ధన నీ జీవితాన్ని మారుస్తుంది.
ప్రార్ధన నీ జీవితాన్ని మారుస్తుంది.
ప్రార్ధన నీ జీవితాన్ని మారుస్తుంది.
ప్రార్ధన నీ జీవితాన్ని మారుస్తుంది.
ప్రార్ధన నీ జీవితాన్ని మారుస్తుంది.

3. యేసు క్రీస్తు దేవుని కుమారుడని నేను నమ్ముతున్నాను.
యేసు క్రీస్తు దేవుని కుమారుడని నేను నమ్ముతున్నాను.

4. నేను ఒక మంచి క్రైస్తవుని కాబోతున్నాను. నీవు?

5. నేడే రక్షణ దినము

6. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును.

7. వినుట వలన విశ్వాసము కలుగును. వినుట దేవుని వాక్యము వలననైనది.

**చేయవలసిన పనులు :**

# నాయకుని ప్రమాణాలు

## Leader Pledges

***By Dr. Jack Zorn***

మొత్తము ప్రోగ్రామ్ అంతటికి నాయకుని ప్రమాణాలు పునాదిరాళ్లు. విద్యార్థి యొక్క మొత్తము అభివృద్ధికి ఒక్కొక్క ప్రమాణము ఒకో విధానము. ప్రమాణాలు, వాక్య భాగాలు కంఠస్తం చేయుటకు విద్యార్థులు ప్రోత్సహింపబడాలి. తరువాత జాగ్రత్తగా అభ్యసించి ఈ సిద్ధాంతాలను వారి అనుదిన జీవితానికి అన్వయించుకోవాలి.

1. నేను దేవునికిని సమాజమునకును జవాబుదారిని (మత్తయి 22:21)
Focus : నాయకుని యొక్క సంబంధం దేవునికిని తన చుట్టు నున్న ప్రజలకును ఉండు లాగున.

2. నేను పెసిమిజమ్‌ను జయించి దేవుని యందు విశ్వాసము గల జీవితాన్ని జీవిస్తాను (ఫిలిప్పీ 4:13)
Focus : విరుద్ధమైన ప్రపంచంలో విశ్వాసము ద్వారా ఆప్టిమిస్టిక్‌గా జీవించు లాగున.

3. నా ప్రవర్తనకు నేను పూర్తిగా బాధ్యుడను (రోమా 14:12)
Focus : బాధ్యతలను అంగీకరించే అవుసరతను అర్థం చేసికొనుటకు.

4. నా ఒప్పందాలకు (బాధ్యతలకు), Obligations కు నేను బాధ్యుడను (మత్త 7:12)
Focus : మాట నిలబెట్టుకొనుటకు.

5. నా బాధ్యతలను నెరవేర్చుటకు నేను నమ్మకమైన పనిని చేస్తాను (I తిమో 5:8)
Focus : సరియైన పని నియమాలను ఏర్పరచుట యొక్క అవసరతను అర్థం చేసికొనుటకు.

6. నేను నా తల్లిదండ్రులను గౌరవించి విధేయత చూపుతాను, అధికారంలో ఉన్న వ్యక్తులను గౌరవిస్తాను (ఎఫెసి 6:2)
Focus : అధికారము పొందుటలో దేవుని ఉద్దేశ్యము, యొక్క ప్రాముఖ్యతను నమ్మునట్లు.

7. నా శరీరమును అది దేవుని సృష్టి అని గౌరవించి దానిని ఆయన మహిమ కొరకు వాడుతాను (I కొరిం 6:20)
Focus : మనము మన స్వంతం కాదు. మన సృష్టికర్త మహిమ కొరకు మనం జీవించాలి.

8. మంచి చేయుట యందు ఎవరు ఆనందిస్తారో వారిని నా స్నేహితులుగా ఎన్నుకుంటాను (I కొరిం 15:33)
Focus : స్నేహం విషయంలో – ఎన్నుకొనుటలో, మాదిరిగా నుండుటలోని ప్రాముఖ్యతను గురించి విద్యార్థి యొక్క మనసును మెప్పించుటలోను.

9. ప్రవర్తనను నిర్మించుటలో యదార్ధతను చూపుటలో ముందుంటాను (ఫిలిప్పి 2:22)
Focus : యదార్ధతతో కూడిన జీవితాన్ని చూపుట ద్వారా ప్రవర్తన నిర్మాణంలో నాయకుడుగా ఉండుట యొక్క అవసరతను అర్ధం చేసికొనుట.

10. ఇతరులకు రెండవ మైలు సేవను అందించుటలో నేను ముందు ఉంటాను (మత్త 5:41)
Focus : నీ నుండి ఆశించినది. నిన్ను అడిగినది యావత్తు. ఇంకా కొంత చేయుటలోని ప్రాముఖ్యతను అర్ధం చేసికొనుటకు.

ఈ పది సిద్ధాంతాలు మన యౌవన పురుషులు, స్త్రీల జీవితాలలో అన్వయించుకొనినపుడు వారు నైపుణ్యం గల తరముగా, పెద్దలుగా తయారవుతారు. వారు సమాజంలో శక్తివంతమైన నైతికతను ఏర్పరచగలరు. ఇట్టి ఉద్దేశ్యముతోనే మనము యువతను దైవిక నాయకులగునట్లు తర్ఫీదు చేయుచున్నాము.

---

అనువాదము: **హెప్సీ కాంతి కుమారి,** M.A.

January 2019